RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :266 బుధవారం , జనవరి 21, 2026, పేజీలు -20 వెల :5/-

## ప్రపంచ ఆర్థిక సదస్సుకు

# సీఎం రేవంత్

### జ్యూరిక్ చేరుకున్న రేవంత్‌కు ప్రవాసుల ఘనస్వాగతం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ చేరుకుంది. అక్కడి విమానాశ్రయంలో సీఎంకు ప్రవాస తెలంగాణ వాసులు ఘనస్వాగతం పలికారు. జ్యూరిక్ నుంచి రేవంత్ బృందం దావోస్‌కు వెళ్లనుంది. అక్కడ నాలుగురోజుల పాటు సమావేశాల్లో పాల్గొననుంది. వివిధ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ కానున్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' రోడ్ మ్యాప్‌తో పాటు రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలు, ప్రభుత్వ విధానాలను రేవంత్ వారికి వివరించనున్నారు. దావోస్ వేదికగా జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సు-2026లో పాల్గొనేందుకు వెళ్లిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి -మిగతా2లో

## వేధింపుల కేసులు

# మీకు అలవాటు

### మీ హయాంలో నేనూ బాధితుడినే

### కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ బల్మూరి వెంకట్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బిఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ నేతలపై అనేక వేధింపు కేసులు పెట్టిన విషయం మరిచనట్లు ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ కోసం హరీశ్ రావు అవయవాలు దానం చేసినట్లు..బామ్మర్ది పోయి బావను పరామర్శిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో అత్యధికంగా కేసులు పెట్టి తనను ఇబ్బందులకు గురిచేశారని గుర్తుచేశారు. 'గాంధీ భవన్ లోపలికి వచ్చి -మిగతా2లో

# హరీశ్ రావు విచారణ..

-జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ఎదుట ఉద్రిక్తత
-జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు ర్యాలీగా బయలుదేరిన వెళ్లిన ఎమ్మెల్యేలు
-పోలీసులకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణుల నినాదాలు
-పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య స్వల్ప తోపులాట



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సిట్ విచారణ నేపథ్యంలో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ఎదుట సాయంత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హరీశ్ రావుకు నోటీసులు జారీ చేయడం కక్షపూరిత చర్య అని, రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అధికార పార్టీ కావాలనే విచారణ పేరుతో వేధిస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశాంత్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, సంజయ్‌లు తెలంగాణ భవన్ నుంచి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లారు. -మిగతా2లో



2

# అది సిట్ కాదు..

# పిచ్చి విచారణ

హరీశ్ రావు సిట్ విచారణపై కేటీఆర్ ఆగ్రహం
అది సిట్ విచారణ కాదు, పిచ్చి విచారణ అని వ్యాఖ్య
సింగరేణి టెండర్ల స్కాంలో సీఎం బావమరిది సూత్రధారి అని ఆరోపణ

## మేడారం జాతరకు

# ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు




2

### మహిళలకు ఉచిత ప్రయాణం యధాతథం
### 51 కేంద్రాల నుంచి 4వేల బస్సులు
### రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మేడారం జాతరకు రాష్ట్రంలోని 51 కేంద్రాల నుంచి 4వేల బస్సులు నడిపేలా ఏర్పాట్లు చేశామని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ దోషులకు శిక్ష తప్పదు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎంతటి వారున్నా శిక్ష తప్పదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఎవరున్నా విచారణ జరుగుతుందని అన్నారు. ఈ కేసుపై ఆయన స్పందించారు. సిట్ విచారణపై హరీశ్ రావు, కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ మండిపడ్డారు. చేసిన తప్పు కప్పిపుచ్చుకునేందుకు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలోనే ఫోన్ ట్యాపింగ్ కేసు అతిపెద్ద నేరమని వ్యాఖ్యానించారు. -మిగతా2లో



చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికే డ్రామాలు
కెటిఆర్, హరీష్ రావుల తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్

## దుర్గం చెరువును వారు పట్టించుకోవడం లేదు





దుర్గం చెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

దుర్గం చెరువులో పెరిగిన గుర్రపుడెక్క

బాధ్యతను హైడ్రా తీసుకుంటుందన్న రంగనాథ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దుర్గం చెరువును సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని, ఇక నుంచి ఆ బాధ్యతను తాము తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. దుర్గం చెరువు, పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. జీహెచ్ఎంసీ, జలమండలి, నీటిపారుదల, రహేజా అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. సమీప ప్రాంతాల నుంచి మురుగు -మిగతా2లో



## బలవంతంగా ట్రాఫిక్ చలాన్లు వసూలు చేయవద్దు

-వాహనం లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదన్న హైకోర్టు
-వాహనదారుడు చెల్లిస్తేనే చలానా మొత్తం తీసుకోవాలన్న హైకోర్టు
వాహనదారుడికి చెల్లించడం ఇష్టంలేకపోతే నోటీసులు ద
జారీ చేయాలన్న హైకోర్టు

### సినిమా టిక్కెట్ రేట్లు పెంపుదలపై హైకోర్టు ఆగ్రహం 2

### సింగరేణి అవినీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లది

# సమాన వాటా

దానిని ఎటిఎంలా వాడుకున్న రెండు పార్టీలు

నైనీ బ్లాక్ వివాదం మీడియాలో వచ్చిన తరవాతే రద్దు

ఈ వ్యవహారంపై సిబిఐ విచారణ చేయించాలి

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు డిమాండ్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సింగరేణి అవినీతిలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లది సమాన పాత్ర ఉందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సింగరేణిలోని నైని బ్లాక్ వివాదంపై సీబీఐ లేదంటే ఏదైనా సంస్థతో దర్యాప్తు జరపాలన్నారు. ఇది ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య జరిగిన గొడవల వలనే బయటకు వచ్చింది. -మిగతా2లో

## నేడు రాజన్న సిరిసిల్ల జిల్లాలో మంత్రుల పర్యటన

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేడు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ పర్యటించనున్నారు.

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సిరిసిల్ల పట్టణంలో యూఐడీఎఫ్ నిధుల కింద రూ. 18 కోట్ల 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఆరు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. జిల్లా ఇంచార్జి 2లో



## గ్రీన్‌లాండ్ స్వాధీనం విషయంలో ట్రంప్ దూకుడు

యుద్ధ విమానం మోహరించేందుకు సిద్ధమైన అమెరికా
తాజా పరిణ్మామాలతో సర్వత్రా ఆందోళన



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** గ్రీన్‌లాండ్ స్వాధీనం విషయంలో అమెరికా దూకుడుగా వ్యవహరిస్తోంది. తాజాగా ఆ ద్వీపంలోని కీలక సైనిక స్థావరం వద్ద యుద్ధ విమానాన్ని 2

### తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం..

## విద్యార్థులకు ఊరట

### ఇంటర్ పరీక్షలకు 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** గతేడాది నిబంధననే ఈసారీ కొనసాగించనున్న ఇంటర్ బోర్డు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు వార్షిక పరీక్షలు తెలంగాణలో ఇంటర్ వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఇంటర్ 2

## వేధింపుల కేసులు మీకు అలవాటు

**-మొదటిపేజీ తరువాయి:** 'గాంధీ భవన్ లోపలికి వచ్చి అర్ధరాత్రి నన్ను అరెస్ట్ చేశారు. నా కుటుంబ సభ్యులు సహా మా వాచ్‌మెన్ ఫోన్ కూడా ట్యాప్ చేశారు. రేవంత్ రెడ్డిపై డ్రోన్ కేసు పెట్టి 14 రోజులు జైల్లో పెట్టలేదా? గత ప్రభుత్వంలో ఎథికల్ హ్యాకర్‌ను ట్రైనింగ్ కోసం బయటి దేశాలకు పంపారా? లేదా.? నేను ఎక్కడికైనా వచ్చి ప్రమాణం చేస్తా, మీరూ వచ్చి ప్రమాణం చేస్తారా?' అని ఎమ్మెల్సీ వెంకట్ సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేసిన ఆరోపణలకు బల్మూరి కౌంటర్ ఇస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తంలో స్కామ్‌లే అని కేటీఆర్ అంటున్నారని.. ఆధారాలుంటే బయటపెట్టాలని ఛాలెంజ్ చేశారు. కల్వకుంట్ల కుటుంబ గూడుపుటానీలో కవిత భాగస్వామి అని.. అందుకే ఆమెను బయటకు పంపారన్నారు. కేటీఆర్ పదే పదే సృజన్ రెడ్డి అని ఆరోపణలు చేస్తున్నారని.. ఆయన చెప్తున్న సృజన్ రెడ్డి.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అల్లుడేనని బల్మూరి వివరించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి వెంకట్ మాట్లాడుతూ.. చక్రధర్ గౌడ్ వేసిన కేసును సుప్రీంకోర్టు కొట్టేసిందని.. ఫోన్ ట్యాపింగ్ కేసుకు దానికి సంబంధం లేదన్నారు. ఏ విచారణకైనా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. 'లోపల జరుగుతున్న విచారణ మీకు ఎలా తెలుసు? మీకు ఎవరైనా కోవర్టులు ఉన్నారా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు ఎమ్మెల్సీ బల్మూరి.

## హరీశ్ రావు విచారణ..

**-మొదటిపేజీ తరువాయి:** ఓ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశాంత్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, సంజయ్‌లు తెలంగాణ భవన్ నుంచి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లారు. అక్కడ పోలీసులకు వ్యతిరేకంగా, హరీశ్ రావుకు అనుకూలంగా బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తలను చెదరగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు, హరీశ్ రావు విచారణ ముగియనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున అక్కడికి తరలి వస్తున్నారు.

## అది సిట్ కాదు.. పిచ్చి విచారణ: కేటీఆర్

**-మొదటిపేజీ తరువాయి:** సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీశ్ రావును సిట్ విచారించడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇది సిట్ విచారణ కాదని, పిచ్చి విచారణ అని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. న్యాయం కోసం హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకైనా వెళతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక, ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతోందని ఆరోపించారు. సింగరేణి టెండర్ల కుంభకోణంలో అసలు సూత్రధారి ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డేనని సంచలన ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## బలవంతంగా ట్రాఫిక్ చలాన్లు వసూలు చేయవద్దు

**-మొదటిపేజీ తరువాయి:** తెలంగాణ హైకోర్టు వాహనాల పెండింగ్ చలాన్‌లపై కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్‌ల విషయంలో వాహనదారులను బలవంత పెట్టవద్దని ట్రాఫిక్ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ట్రాఫిక్ పోలీసులు బలవంతంగా చలాన్‌లు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై న్యాయవాది విజయ్ గోపాల్ వాదనలు వినిపించారు. పెండింగ్ చలాన్‌ల వసూలు కోసం ట్రాఫిక్ పోలీసులు వాహనదారులను ఇబ్బంది పెడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ట్రాఫిక్ పోలీసులకు ఈ ఆదేశాలు జారీ చేసింది. చలాన్‌లు చెల్లించాలని వాహనాల తాళాలు లాక్కోవడం, వాహనాన్ని ఆపడం వంటి చర్యలకు పాల్పడవద్దని ట్రాఫిక్ పోలీసులకు సూచించింది. వాహనం ఆపినప్పుడు వాహనదారు స్వచ్ఛందంగా చలాన్‌లు చెల్లిస్తే పోలీసులు వసూలు చేయవచ్చని పేర్కొంది. వాహనదారులు చలానా చెల్లించడానికి ఇష్టపడకుంటే చట్ట ప్రకారం వారికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది.

## సినిమా టిక్కెట్ రేట్ల పెంపుదలపై హైకోర్టు ఆగ్రహం

### హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆనంద్‌కు నోటీసులు

**-మొదటిపేజీ తరువాయి:** సినిమా టికెట్ ధరల పెంపు విషయంలో తెలంగాణ హైకోర్టు మరోసారి కీలక ఆదేశాలు జారీ చేసింది. 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమాకు టికెట్ రేట్లు పెంచుకునేందుకు హోం శాఖ జారీ చేసిన మెమోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ వ్యవహారంలో హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సీవీ ఆనంద్‌కు హైకోర్టు సుమోటో కంటెంప్ట్ నోటీసులు జారీ చేసింది. గత ఆదేశాలను ధిక్కరిస్తూ మన శంకరవరప్రసాద్ గారు చిత్రానికి ధరలు పెంచుతూ ఉత్తర్వులు ఇవ్వడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వ్యవహారంపై దాఖలైన పిటిషన్ పై అడ్వకేట్ విజయ్ గోపాల్ వాదనలు వినిపించారు. హోంశాఖ అధికారులు గత ఆదేశాలను ఉల్లంఘిస్తున్నారని వాదించారు. మన శంకర వరప్రసాద్ సినిమా టికెట్ల రేట్లు పెంచిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకురాకుండా దాచిపెట్టారంటూ పిటిషనర్ తరఫున న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ క్రమంలోనే సీవీ ఆనంద్‌కు హైకోర్టు కంటెంప్ట్ నోటీసులు జారీ చేసింది. అలాగే తెలంగాణ సినిమాస్ రెగ్యులేషన్ యాక్ట్-1955 ప్రకారమే ధరల నిర్ణయాలు తీసుకోవాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఏ సినిమాకైనా టికెట్ ధరల పెంపు నిర్ణయం తీసుకునేటప్పుడు 90 రోజుల ముందే ప్రకటించాలని హైకోర్టు ఆదేశించింది. గతంలో ఇచ్చిన ఆదేశాలను పాటించకుండా మళ్లీ ఇలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది.

## తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం.. విద్యార్థులకు ఊరట

**-మొదటిపేజీ తరువాయి:** పరీక్షా కేంద్రానికి 5 నిమిషాల వరకు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను కూడా పరీక్ష రాసేందుకు అనుమతించాలని నిర్ణయించింది. గతేడాది అమలు చేసిన ఈ నిబంధననే ఈసారి కూడా కొనసాగించనున్నట్లు స్పష్టం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షలకు 9 లక్షల మందికి పైగా విద్యార్థులు ఫీజులు చెల్లించారు. కాగా, రేపు, ఎల్లుండి ఇంగ్లిష్ ప్రాక్టికల్స్, 23న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్, 24న ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలు నిర్వహిస్తారు. ఇక, ఫిబ్రవరి 2 నుంచి 21 వరకు ఇతర ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి.

## నేడు రాజన్న సిరిసిల్ల జిల్లాలో మంత్రుల పర్యటన

**-మొదటిపేజీ తరువాయి:** జిల్లా ఇంచార్జి మంత్రి, వ్యవసాయచేనేతజౌళిసహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అలాగే రాష్ట్ర రవాణాబీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం సిరిసిల్లకు చేరుకుని అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. జిల్లాలో అభివృద్ధికి ఈ పనులు మైలురాయిగా నిలవనున్నాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రపంచ ఆర్థిక సదస్సుకు సీఎం రేవంత్

**-మొదటిపేజీ తరువాయి:** అక్కడ నాలుగురోజుల పాటు సమావేశాల్లో పాల్గొననుంది. వివిధ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ కానున్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' రోడ్ మ్యాప్‌తో పాటు రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలు, ప్రభుత్వ విధానాలను రేవంత్ వారికి వివరించనున్నారు. దావోస్ వేదికగా జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సు-2026లో పాల్గొనేందుకు వెళ్లిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం.. స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ నగరానికి చేరుకుంది. ఈ సందర్భంగా సీఎం ప్రతినిధి బృందానికి జ్యూరిక్ విమానాశ్రయంలో ప్రవాస తెలంగాణవాసులు ఘన స్వాగతం పలికారు. దావోస్ సదస్సులో మొదటి రోజు వివిధ రంగాలకు చెందిన కంపెనీల పారిశ్రామికవేత్తలతో జరిగే సమావేశంల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనున్నారు. తెలంగాణ రైజింగ్-2047 రోడ్ మ్యాప్‌ను ఈ ఆర్థిక సదస్సులో పారిశ్రామికవేత్తలకు ఈ సీఎం ప్రతినిధి బృందం వివరించనుంది. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాలు, ప్రభుత్వ విధానాలు, పెట్టుబడులకున్న అనుకూలతలను వారికి వివరించడంపై సీఎం రేవంత్ ప్రతినిధి బృందం ఇప్పటికే దృష్టి సారించింది. గతేడాది డిసెంబర్‌లో ప్రభుత్వం ఆవిష్కరించిన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరిచిన అభివృద్ధి నమూనాకు అనుగుణంగా సుస్థిర పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింది. దావోస్‌లో నాలుగు రోజులపాటు జరిగే ఈ సదస్సుకు సీఎం రేవంత్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితోపాటు వివిధ శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇక రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు ఇప్పటికే దావోస్ చేరుకున్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి బయలుదేరి వెళ్లారు. ఆ రోజు సాయంత్రం ములుగు జిల్లాలోని మేడారానికి చేరుకున్నారు. అనంతరం కేబినెట్ సమావేశం నిర్వహించారు. స్థానికంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. సోమవారం ఉదయం సమ్మక్క, సారలమ్మలను సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కుటుంబసభ్యులు, పలువురు మంత్రులు దర్శించుకుని.. మొక్కులు చెల్లించుకున్నారు. ఆ తర్వాత హెలికాప్టర్‌లో హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుని.. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు ప్రతినిధుల బృందం బయలుదేరి వెళ్లింది.

# మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

**-మొదటిపేజీ తరువాయి:** మేడారం జాతరకు రాష్ట్రంలోని 51 కేంద్రాల నుంచి 4వేల బస్సులు నడిపేలా ఏర్పాట్లు చేశామని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మేడారానికి వెళ్లే మహిళలకు సైతం ఉచిత ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. రవాణా శాఖ నుంచి 10, 441 మంది సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో ఆర్టీసీ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మేడారం జాతరకు ఆర్టీసీ సన్నద్ధతపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఆర్టీసీ ఈడీలు, ఆర్ఎంలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. మేడారం విధుల్లో 7వేల మంది డ్రైవర్లు - 18 మంది కండక్టర్లు, 800 మంది సెక్యూరిటీ సిబ్బంది పనిచేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 28వ తేదీ నుంచి 1వ తేదీ వరకు స్పెషల్ బస్సులు నడుపుతామని చెప్పుకొచ్చారు. మేడారం వెళ్లేటప్పుడు బస్సులు నిండుతాయని... వచ్చేటప్పుడు ఖాళీగా బస్సులు వస్తాయని తెలిపారు. వన్ వేలో బస్సులు ఖాళీగా వెళ్తాయి కాబట్టి... రెగ్యులర్ ఛార్జీల కంటే 50శాతం అదనపు ఛార్జీలు వసూలు చేస్తారని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో 20 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా వేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మేడారంలో 50ఎకరాల్లో వెయ్యి బస్సులు నిలిపేలా తాత్కాలిక బస్ షెల్టర్స్‌ను ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. నిమిషానికి నాలుగు బస్సులు వెళ్లేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. బస్ షెల్టర్ల వద్ద 9 కిలోమీటర్ల మేర 50 క్యూ లైన్స్ ఏర్పాటు చేశామని అన్నారు. బస్టాండ్స్‌లో క్లోజ్డ్ సర్క్యూట్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. వీటిని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ దోషులకు శిక్ష తప్పదు

**-మొదటిపేజీ తరువాయి:** దేశంలోనే ఫోన్ ట్యాపింగ్ కేసు అతిపెద్ద నేరమని వ్యాఖ్యానించారు. టెలిగ్రాఫ్ చట్టానికి తూట్లు పొడుస్తూ తమ ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపించారు. తన ఫోన్, షబ్బీర్ అలీ సహా చాలామంది ఫోన్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో మహేష్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతలపై రాజకీయ వేధింపులకు పాల్పడే ఉద్దేశం సీఎం రేవంత్ రెడ్డికి లేదని ఆయన స్పష్టం చేశారు. ఇంకోసారి ఇలాంటివి జరగకుండా చట్టం తన పని తాను చేసుకుపోతుందని తెలిపారు. అలాగే బీజేపీపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. రాముడి, హిందు దేవుళ్ల పేరుతో బీజేపీ రాజకీయం చేస్తోందని.. ఎక్కడ ఎన్నికలు వచ్చిన అక్కడ హిందు, ముస్లింలకు బీజేపీ గొడవలు పెడుతుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేవలం ఓట్ల కోసమే బీజేపీ నాయకులు జైశ్రీరాం అంటున్నారని విమర్శించారు. తనకు ఓటేసి గెలిపించిన ప్రజల కష్ట సుఖలను గాలికి వదిలేసి కేవలం ఓట్ల కోసమే నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పని చేస్తున్నాడని దుయ్యబట్టారు. నిరుపేద ప్రజలకు ఉపాధిని కల్పించాలనే సదుద్దేశంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడం కరెక్ట్ కాదన్నారు. గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ జనవరి 26 తరువాత ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్రంలోని మోడీ సర్కార్ పని చేస్తోందని నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ గొప్ప పార్టీ అని.. అలాంటి పార్టీలో ఉండటం అదృష్టమని అన్నారు. కార్యకర్తల కృషి వల్లే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్బంధలు ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్తలు కృషి చేశారని కొనియాడారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నామని చెప్పారు. ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని.. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇక, ప్రతి గ్రామంలో సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాలనలో సర్పంచులదే మూడో స్థానమన్నారు.

## దుర్గం చెరువును వారు పట్టించుకోవడం లేదు: హైడ్రా కమిషనర్ రంగనాథ్

?

**-మొదటిపేజీ తరువాయి:** దుర్గం చెరువును సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని, ఇక నుంచి ఆ బాధ్యతను తాము తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. దుర్గం చెరువు, పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. జీహెచ్ఎంసీ, జలమండలి, నీటిపారుదల, రహేజా అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. సమీప ప్రాంతాల నుంచి మురుగు నీరు చేరడం వల్లే దుర్గం చెరువులో గుర్రపుడెక్క భారీగా పెరిగిందని రంగనాథ్ అన్నారు. అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు. దుర్గం చెరువులో గుర్రపుడెక్క పెరగడంతో పర్యాటకం దెబ్బతిన్నది. చెరువులో పర్యాటక బోట్లు కూడా తిరగడం లేదు. బోటింగ్ లేకపోవడంతో సందర్శనకు వచ్చిన పర్యాటకులు నిరాశతో వెళ్లిపోతున్నారు. ఈ నేపథ్యంలో అధికారులతో కలిసి హైడ్రా కమిషనర్ దుర్గం చెరువును సందర్శించారు.

# సింగరేణి అవినీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లది సమాన వాటా

**-మొదటిపేజీ తరువాయి:** నైని బ్లాక్ వ్యవహారంలో పారదర్శకత లేదు. సింగరేణి అవినీతిలో బీఆర్ఎస్ పాత్ర ఉంది. రాష్ట్రమంతా నైని కోల్ బ్లాక్ గురించి మాట్లాడుతున్నారు. సింగరేణిలో ఎప్పుడూ కూడా రాష్ట్ర ప్రభుత్వం వాటా అధికంగా ఉంటుంది. ప్రస్తుతం సింగరేణి లాభాల్లో ఉంది. నైని కోల్ బ్లాక్ అంశంతో సీఎం, డిప్యూటీ సీఎం మధ్య వివాదాలు బయటపడ్డాయి. మంత్రులు బంధువులకు కోల్ బ్లాక్ కేటాయించే ప్రయత్నం చేశారు. కిషన్ రెడ్డికి లేఖ రాసే నైతిక హక్కు బీఆర్ఎస్‌కి లేదు. బీఆర్ఎస్ సుద్ద పూసేమీ కాదు. నైని బ్లాక్‌లో ఎవరికి ఎంత ముట్టిందో చెప్పాలి. సింగరేణిలో కమిషన్ కింద కోట్లు సంపాదిస్తున్నారని రామచంద్రరావు తెలిపారు. కాంగ్రెస్ మంత్రుల మధ్య తగాదాలు అవుతున్నాయి. వారి వారి బంధువులకు కాంట్రాక్టులకు ఇవ్వడానికి పోటీ పడుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్‌లో ఆస్తుల పంచాయతీ నడుస్తోంది. హరీష్ రావుకు ఒకటే చెప్తున్నా.. సుద్దపూస మాటలు మాట్లాడొద్దు. రాష్ట్రాన్ని మొదట భ్రష్టు పట్టించింది బీఆర్ఎస్.. దాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోంది. సింగరేణి ఉద్యోగులకు, ప్రజలకు బీఆర్ఎస్, కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి. స్టేట్ గవర్నమెంట్‌లో సిట్, ఇతర దర్యాప్తు సంస్థలు కూడా ఉన్నాయి. వాటితో కూడా విచారణ జరిపించాలి. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల అవినీతి, ప్రస్తుత రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై కూడా అవినీతి విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం మొత్తం రూ .లక్ష 30 వేల కోట్లు ఖర్చు చేశారు . కాళేశ్వరం ఏటీఎం గా మారిందని మేము కూడా చెప్పాం. ఫోన్ ట్యాపింగ్ కేసు రెండేళ్లుగా విచారణ జరుగుతోంది. ఈ కేసులో చాలా మంది అధికారులను అరెస్ట్ చేసినా.. రాజకీయ నాయకులను మాత్రం అరెస్ట్ చేయలేదు. ఇంకా ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ మాత్రమే చేస్తున్నారు. హరీష్ రావును సిట్ ఎందుకు పిలవలేదు. వారి ప్రభుత్వంలోనే ఫోన్ ట్యాపింగ్ చేశారు. సీబీఐని రాష్ట్రంలోకి రానివ్వమని బీఆర్ఎస్ గతంలో జీవో తెచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా ఆ జీవోను ఇంకా ఎత్తివేయలేదు. ఈడీకి ఎలాంటి అనుమతి అవసరం లేదు.. వాళ్ళు విచారణ చేయొచ్చని రామచంద్రరావు పేర్కొన్నారు. తెలంగాణలో సింగరేణి సంస్థను గత బీఆర్ఎస్ ప్రభుత్వం తన సొంత ఆస్తిలా వాడుకుందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తోందని బీజేపీ నేత రామచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై స్పందిస్తూ, కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు 'షాడో బాక్సింగ్' చేస్తున్నాయని రామచందర్ రావు ఆరోపించారు. రెండేళ్ల నుంచి విచారణ జరుగుతున్నా, కేవలం అధికారులనే అరెస్ట్ చేస్తూ రాజకీయ నాయకులను ఎందుకు కాపాడుతున్నారని ఆయన ప్రశ్నించారు. మునుగోడు ఎన్నికల సమయంలో బీజేపీని ఓడించేందుకే ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని, దీని వెనుక ఉన్న అసలైన సూత్రధారులను బయటకు తీసుకురావాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిపై కేంద్ర సంస్థలు ఎందుకు వేగంగా స్పందించడం లేదన్న ప్రశ్నకు ఆయన సాంకేతిక కారణాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలకు సహకరించకపోవడం వల్లే విచారణలో జాప్యం జరుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లుగా, పశ్చిమ బెంగాల్ తర్వాత తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 'డబుల్ ఇంజన్ సర్కార్' ఉంటేనే అభివృద్ధి సాధ్యమని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. పార్టీలో ఎటువంటి విభేధాలు లేవని, 'టీమ్ బీజేపీ తెలంగాణ'గా తామంతా ఐక్యంగా ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు.

## గ్రీన్‌లాండ్ స్వాధీనం విషయంలో ట్రంప్ దూకుడు

**-మొదటిపేజీ తరువాయి:** ఫ్రాన్స్ బహిరంగ విమర్శలు చేసింది. అమెరికా, కెనడా సంయుక్త రక్షణ సంస్థ అయిన 'నార్త్ అమెరికా ఏరోస్పేస్ డిఫెన్స్ కమాండ్' తాజాగా గ్రీన్‌లాండ్‌కు సంబంధించి తమ సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ చేసింది. త్వరలోనే తమ సైనిక విమానం పిటుఫిక్ స్పేస్ బేస్‌కు చేరుకుంటుందని అందులో వెల్లడించింది. ఈ ప్రాంతంలో రక్షణ కార్యకలాపాలకు సంబంధించిన తమ దీర్ఘకాల ప్రణాళికల్లో భాగంగా ఈ మోహరింపు చేపట్టనున్నట్లు పేర్కొంది. కెనడా, డెన్మార్క్ రాజ్యం సమన్వయంతో ఈ కార్యకలాపాలు జరగనున్నాయని, గ్రీన్‌లాండ్ ప్రభుత్వానికి దీని గురించి ముందుగానే సమాచారం అందించామని నోరాడ్ తెలిపింది. అయితే దీనిపై డెన్మార్క్ నుంచి ఇంతవరకూ ఎలాంటి స్పందన రాలేదు. అమెరికా దుందుడుకు చర్యల నేపథ్యంలో డెన్మార్క్ పెద్ద సంఖ్యలో అదనపు బలగాలను గ్రీన్‌లాండ్‌కు తరలించినట్లు తెలుస్తోంది. బలగాలు, సైనిక పరికరాలను మోసుకెళ్లిన అనేక విమానాలు సోమవారం గ్రీన్‌లాండ్‌కు చేరుకున్నాయని పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ ఎందుకు దృష్టిసారించారనే దానిపై అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. భవిష్యత్తులో రష్యా నుంచి వచ్చే ముప్పు నుంచి కాపాడుకోవడంలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దీనిపై ఫ్రాన్స్ విదేశాంగ శాఖ తమ అధికారిక ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు చేసింది. 'ఏదోఒక రోజు మంటలు చెలరేగితే.. అగ్నిమాపక సిబ్బంది రావాల్సి ఉంటుంది. కాబట్టి ఇప్పుడే ఇంటిని తగలెట్టేయడం మంచిది. ఏదో ఒకరోజు కారుకు ప్రమాదం జరిగితే నష్టం వాటిల్లుతుంది. కాబట్టి ఇప్పుడే కారుకు యాక్సిడెంట్ చేయడం మంచిదని అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరింది. ఇక, గ్రీన్‌లాండ్ సాధించుకునేందుకు అగ్రరాజ్యం చేస్తున్న ప్రయత్నాలపై ఫ్రాన్స్ ఆర్థిక మంత్రి రోలాండ్ లెస్కూర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రయత్నాలు ఈయూ, అమెరికా మధ్య ఉన్న వాణిజ్య, ఆర్థిక సంబంధాలను ప్రమాదంలో పడేస్తాయని హెచ్చరించారు.

# సంగారెడ్డి మున్సిపాలిటీకి మౌలిక వసతులబలోపేతం

**-రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

**-రూ.31.70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి**

సంగారెడ్డి జనవరి 20 తెలంగాణ పత్రిక.....

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా మౌలికసదుపాయాల అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధిని మరింత వేగవంతం చేసే దిశగా రూ.31.70 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హెచచవతీతీచండీ నిధులతో రూ.8 కోట్ల వ్యయంతో రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులకు, సీడీఎంఏ నిధులతో రాజీవ్ పార్క్ సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా అర్బన్ ఇన్?ఫ్రాస్ట్రక్చర్ డెవలప్?మెంట్ పథకం కింద



రూ.18.70 కోట్లతో రోడ్లు, మురుగు కాలువలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్?మెంట్ పనులు చేపట్టనున్నారు. హెచచవతీతీచండీఏ నిధులతో రూ.2 కోట్ల వ్యయంతో రాజంపేటచౌరస్తా నుండి ఫిల్టర్ బెడ్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం, ఫిల్టర్ బెడ్ మరమ్మత్తుల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా మౌలిక సదుపాయాలను విస్తృతంగా అభివృద్ధి చేస్తున్నదని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, పార్కులు, చెత్త నిర్వహణ వంటి సౌకర్యాలు



బలోపేతం అయితే పట్టణాలు మరింత శుభ్రంగా, సురక్షితంగా మారుతాయని అన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీని అభివృద్ధి పరంగా ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని సహకారాలు అందిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్?పర్సన్ శ్రీమతి నిర్మల జయప్రకాశ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అడిషనల్ కలెక్టర్ పాండు, రెవిన్యూ డివిజనల్ అధికారి రాజేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ పంచాయతీల్లో వేతన వెతలు...!

**-జీతాలు లేక డిజిటల్? గ్రామాల నడుమ ఆపరేటర్ల ఆకలి కేకలు.**

జగిత్యాల పట్టణం, జనవరి 20 (తెలంగాణ పత్రిక)

ప్రభుత్వం డిజిటల్ పాలన అంటూ గొప్పలు చెబుతున్నా,అదే డిజిటల్ వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన ఈ--పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల జీవితాలు మాత్రం అంధకారంలోకి నెట్టబడుతున్నాయి. జగిత్యాల జిల్లాలోని 20 మండలాల్లో పనిచేస్తున్న 63 మంది ఈ పంచాయతీ ఆపరేటర్లు నాలుగు నెలలుగా జీతాల కోసం ఎదురు చూస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.( గామ పంచాయతీల్లో జనన-మరణ ధృవపత్రాలు, పన్నుల వసూలు, పంచాయతీ ఆదాయ వివరాలు, ప్రభుత్వ పథకాల డేటా ఎంట్రీ, సర్వేల నిర్వహణ, ఎన్నికల సమయంలో నామినేషన్ల స్వీకరణ నుంచి ఫలితాల నమోదు వరకు, ప్రతి కీలక బాధ్యత వీరి భుజాలపైనే ఉంది. ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు చేరాలంటే ముందుగా ఈ ఆపరేటర్ల కీబోర్డ్ కదలాల్సిందే! ఉదయం, రాత్రి అనే తేడా లేకుండా మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, పంచాయతీ క్లస్టర్ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్నా, జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని దుస్థితి నెలకొంది. ఇదే కాకుండా ఇప్పటికే



ఇస్తున్న జీతంలో నెలకు రూ.3,250 కోత విధించడం మరింత అన్యాయంగా మారింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొత్తం 190 మంది ఆపరేటర్లు విధులు నిర్వహిస్తుండగా, గతేడాది డిసెంబర్ వరకు రూ.22,750గా ఉన్న జీతాన్ని జనవరి నుంచి రూ.19,500కు తగ్గించారు. అది కూడా నెలకు ఒకసారి కాకుండా మూడు, నాలుగు నెలలకు ఒకసారి, ఒక నెల జీతం మాత్రమే చెల్లించడం తీవ్ర ఆగ్రహానికి దారి తీస్తోంది. చాలీచాలని జీతం, అది కూడా సమయానికి రాకపోవడం వల్ల కుటుంబ పోషణ భారమై, అప్పుల పాలవుతూ, మానసిక వేదనతో విధులు నిర్వహించాల్సి వస్తోందని ఆపరేటర్లు వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ సేవలను సమర్థంగా ఎలా అందించగలమని ప్రశ్నిస్తున్నారు. డిజిటల్ పాలన పేరుతో పనిచేయించుకుని, వేతనాల విషయంలో మాత్రం నిర్లక్ష్యం చేయడం తగదని ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తక్షణమే పెండింగ్ జీతాలు చెల్లించాలని, వేతన కోతను రద్దు చేయాలని, నెలనెలా సమయానికి జీతాలు ఇవ్వాలి అంటూ ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# " గ్రంథాలయం ఆధునిక దేవాలయం

**-పుస్తక పఠనంపై విద్యార్థులకు ఆసక్తి పెంపొందించాలి**

**-జిల్లా విద్యాశాఖ అధికారి రాజు**

సదాశివనగర్, జనవరి20(తెలంగాణ పత్రిక):

గ్రంథాలయం ఏర్పాటుతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు అన్నారు.మంగళవారం సదాశివ నగర్ మండలం ఉత్తనూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. గ్రంథాలయం ఏర్పాటుతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుందని, నీతి, నిజాయితీ, నైతిక విలువలు తెలుస్తాయని అన్నారు. విద్యార్థులు స్ఫూర్తిదాయకమైన పుస్తకాలు చదవడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరిగి సొంతంగా నిర్ణయాలు తీసుకోగలుగుతారని తెలియజేశారు. పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థుల్లో పఠాన నైపుణ్యం ,విజ్ఞానం



వస్తుందన్నారు. సమాజంలో మంచి, చెడులను తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ప్రతీ రోజు సాయంత్రం ప్రత్యేకంగా ఒక పీరియడ్‌ను కేటాయించి ఆ సమయంలో పుస్తకాలను చదివేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులకు ఆసక్తి కలిగించేలా రంగు రంగు బొమ్మలతో కూడినవి, నైతిక విలువలను పెంపొందించేవి, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు,నీతి కథల పుస్తకాలను అందుబాటులో ఉంచారని తెలిపారు. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు పుస్తకాలు చదవడాన్ని అలవాటు చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు,

# కేంద్ర బలగాలలో ఉద్యోగం సాధించిన యువతకు అభినందనలు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి ,ప్రతినిధి జనవరి 20 ( తెలంగాణ పత్రిక )

కేంద్ర బలగాలలో ఉద్యోగం సాధించిన యువతకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. కేంద్ర బలగాలలో ఉద్యోగాలు సాధించిన యువకులకు మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పెద్దపెల్లి జిల్లాలో తెలంగాణ స్టేట్ పోలీస్ కానిస్టేబుల్ ఎస్సై పరీక్షల కోసం నిర్వహించిన 3 నెలల ఉచిత శిక్షణ



కోర్సులో పాల్గొన్న దాసం శ్యామ్, బి. ప్రశాంత్ లకు సి.ఐ.ఎస్.ఎఫ్ లో , రావవవేని స్వప్న కు బి.ఎస్.ఎఫ్ కేంద్ర బలగాలలో కానిస్టేబుల్ గా ఉద్యోగులు రావడం జరిగిందని, భవిష్యత్తులో వీరు



మరింత కష్టపడి జీవితంలో ఎన్నో విజయాలు సాధించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన అబ్దుల్ హమీద్

కరీంనగర్ టౌన్,జనవరి20(తెలంగాణ పత్రిక)




నగరంలోని విజయనగర్ కాలనీకి చెందిన అబ్దుల్ హమీద్ నేడు దాదాపు 100 మంది వారి అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరినారు, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యులు అంజన్ కుమార్ , ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ చైర్మన్ మడుపు మోహన్, అబ్దుల్ హమీద్ తో పాటు వారి అనుచరులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు.అబ్దుల్ హమీద్ గారు గత ఏడు సంవత్సరాల నుండి విజయనగర్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ సంయుక్త కార్యదర్శిగా పనిచేయడంతో పాటు కాలనీ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై వివరించడం, యువతను ఉపాధి వైపు నడిపించడం, యువకులలో క్రీడా స్ఫూర్తి నింపడం ఈ విధంగా డివిజన్ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ హమీద్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పట్ల ఆకర్షితుడైన కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం అబ్దుల్ హమీద్ 34వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తూ అంజన్ కుమార్ కి దరఖాస్తు సమర్పించినారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో అహ్మద్ మహమ్మద్, షేక్ మహమూద్, హాఫీజ్ ముజ్జు, ఇర్షద్ యాకూబ్, ఖాజిం, సుమీర్, ముజాహిద్రవూఫ్, తాజ్ ,ఆన్సర్, ఒజామా, అపర్ణ ,సంతోష్ వెంకటేష్ ,రాజు, రాజయ్య తదితరులు ఉన్నారు.

# న్యూ వారియర్స్ స్పోర్ట్స్ క్లబ్‌కు క్రీడా సామగ్రి

ఇల్లంతకుంట జనవరి 20 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం న్యూ వారియర్స్ స్పోర్ట్స్ క్లబ్ క్రికెట్ జట్టుకు టీషర్టు, ట్రాక్ ప్యాంట్లు పంపిణీ చేసిన గ్రామ పురోహితులు, ఉప సర్పంచ్ మూగు నాగరాజు శర్మ తన తండ్రి మూగు దామోదర శర్మ జ్ఞాపకార్థంగా ఈ క్రీడా సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎం. రాజు మాట్లాడుతూ, గ్రామ యువత క్రీడల్లో రాణించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఉప సర్పంచ్ మూగు నాగరాజు శర్మ మాట్లాడుతూ, యువత ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మామిడి సుశీల, చేరాల వంశీ, అంతటి శ్రీకాంత్, నాయకులు కొట్టె వెంకన్న, ఎర్రోజు రవితేజ, దేవయ్య పాల్గొన్నారు. న్యూ వారియర్స్ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు ఒగ్గు మధు, జనార్దన్, నిఖిల్, మహేష్, బాబు, వెంకటేష్, సన్నీ, రాజు, దాసు, మోజెస్, శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు.

# బోయినపల్లి మండలంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు సీఎంఆర్ చెక్కుల పంపిణీ





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 20, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం బోయినపల్లి మండలంలోని 23 గ్రామాలకు చెందిన 62 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు మరియు 22 మందికి సీఎంఆర్ చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా 5 లక్షల 68 వేల 500 రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా, ఐదుగురు రైతులు ఇటీవల మరణించడంతో వారికి రైతు బీమా కింద ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల చొప్పున ప్రొసీడింగులను అందజేశారు.కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్‌కు గుడ్‌బై ఇస్నాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ కు 50 మంది చేరిక



పటాన్చెరు నియోజకవర్గం జనవరి 20 తెలంగాణ పత్రిక

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ వార్డ్ సభ్యులు నారాయణ దాసు, సంపత్ రెడ్డిలతో పాటు నాయకులు మన్నె రాఘవేందర్, కంజర్ల సాయి, వెంకటేష్ నాయక్ మరియు వారి అనుచరులు సుమారు 50 మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పటాన్?చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో ఈ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఆయన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని అన్నారు.
ఇస్నాపూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు పార్టీ విధానాలు, నాయకత్వంపై నమ్మకంతోనే కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ చేరికలతో ఇస్నాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడిందని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## ఢిల్లీ గణతంత్ర దినోత్సవ వేడుకలకు గుమ్మడిదల మహిళకు ఆహ్వానం






పటాన్చెరు నియోజకవర్గం జనవరి 20 తెలంగాణ పత్రిక

దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రత్యక్షంగా వీక్షించాలనేది ప్రతి భారతీయుడి కల. అయితే అందరికీ ఆ అవకాశం దక్కదు. అలాంటి అరుదైన గౌరవం గుమ్మడిదల గ్రామానికి చెందిన మహిళా పారిశ్రామికవేత్తకు దక్కింది. సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని కాయిర్ బోర్డు ఆధ్వర్యంలో అమలవుతున్న మహిళా కాయిర్ యోజన కింద ఉత్తమ మహిళా పారిశ్రామికవేత్తలను ఎంపిక చేసి, వారి జీవిత భాగస్వాములతో కలిసి న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్ వద్ద జరిగే 2026 గణతంత్ర దినోత్సవ వేడుకలను వీక్షించేందుకు ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించినట్లు మహిళా పారిశ్రామికవేత్త చెన్నంశెట్టి మౌనిక – – ఉదయ్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఐదుగురు మహిళా పారిశ్రామికవేత్తలను ఎంపిక చేయగా, అందులో తాము ఒకరుగా ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. ఈ అవకాశం తమకు రావడం ఎంతో ఆనందంగా ఉందని, మహిళా పారిశ్రామికవేత్తల ప్రతిభను కేంద్ర ప్రభుత్వం గుర్తించడం సంతోషకరమని ఆమె తెలిపారు.

## వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**-వికేఎస్పి జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వేడుకలు**

హుజురాబాద్ జనవరి 20 (తెలంగాణ పత్రిక)



వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట వాసవి మాత దేవాలయంలో అభిషేకం , కుంకుమ పూజలు పారాయణం అర్చన, మరియు హోమాది కార్యక్రమాలు నిర్వహించగా ప్రసాదం, సారె చీరె, ఓడిబియ్యం,పూజాద్రవ్యాలు, సమర్పించటం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు గుండా రాజేంద్రప్రసాద్, కోశాధికారి చిదురాల పూర్ణచందర్, ఐపీసి గంప సురేందర్, జిల్లా గో సేవ కోఆర్డినేటర్, రావి కంటి నీలకంఠం, అయితు రమేష్, గుండా కేదారి, జిల్లా ఆఫీసర్ లేంకలపల్లి శరత్ కుమార్, మరియు వాసవి క్లబ్ సభ్యులు ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావడం జరిగింది.

## రంజాన్ మాసం ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణు







**-ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాట్లు**

**-ప్రతి మస్జిద్, ఈద్గాల వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ**

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 20 ( తెలంగాణ పత్రిక )

ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రంజాన్ మాసం ఏర్పాట్ల పై ఆర్డిఓ బి.గంగయ్య, సురేశ్ లతో కలిసి, కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రామీణ ప్రాంతాల్లోనూ మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్లు కోసంఅధికారులకు సూచనలు జారీ చేశామన్నారు. హోటళ్లు 24 గంటలు నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా ఉంటుందని అన్నారు. మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామన్నారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మస్జిద్ దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని ముఖ్యంగా ఈద్గాలు, కబ్రిస్తాన్లో పిచ్చి మొక్కలు తొలగించాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు.గ్రామ పంచాయతీలలో ఉన్న మస్జిద్ జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మస్జిద్ వద్ద నిరంతరం విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పండగ సందర్భంగా షాపింగ్ కోసం మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన భద్రత ఏర్పాట్లు చేస్తామని, ప్రతి మసీదు వద్ద పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మస్జిద్ పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మస్జిద్ సమీపంలో ఎక్కడైనా దేవాలయాలు ఉంటే అక్కడ ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా సామరస్యంగా ఉండేలా పట్టిష్ట భద్రత ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు.అనంతరం తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాలల, కళాశాలలో 2026-2027 ప్రవేశాల పోస్టర్ ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్, తహసిల్దార్ రాజ్ కుమార్, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ సన ఫక్రుద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జూరాల ప్రాజెక్టు హైలెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం పనులను పరిశీలించిన మంత్రివర్యులు ఎమ్మెల్యే

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక





ఈ ప్రాంతంలోని ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజాపాలన లో సాధ్యమవుతుంది జూరాల ప్రాజెక్టు బ్రిడ్జి తో పాటు ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణం భవిష్యత్తులో గద్వాల ప్రాంతం ఆత్మకూరు ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుంది. ఈరోజు గద్వాల నియోజకవర్గంలో గద్వాల మండల పరిధిలోని కొత్తపల్లి నుండి ఆత్మకూరు వైపుగా వెళ్లే జూరాల ప్రాజెక్టు హైలెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం పనులను పరిశీలించడానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి గారికి గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారుశాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. జూరాల ప్రాజెక్ట్ హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులను పరిశీలించి సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ తో మాట్లాడటం త్వరగా పనులను పూర్తిచేసి ప్రజల్లోకి అందుబాటులో తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర మంత్రివర్యులు మాట్లాడుతూ గత సంవత్సరం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు జూరాల ప్రాజెక్టు సందర్శన పరిశీలనకు వచ్చిన సందర్భంలో ప్రాంతం ప్రజలు గద్వాలకు ఆత్మకూరు అనుసంధానంగా జూరాల హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. వెంటనే మంత్రి గారు దీని ఆమోదం చేసి ముఖ్యమంత్రిగా దృష్టికి తీసుకువెళ్లి ప్రాంతాలకు మధ్య అనుసంధానం ఉండడంవల్ల ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే రవాణా వ్యవస్థ దానివల్ల ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతూనే చెప్పిన వెంటనే ఆర్థిక శాఖ మంత్రివర్యులు 121 కోట్లు రూపాయలు మంజూరు చేయడం జరిగింది వెంటనే సీఎం గారు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడం చాలా సంతోషం అని హర్షం వ్యక్తం చేశారు. ఆత్మకూరు నుండి గద్వాలకు వెళ్లాలనుకుంటే పదినిమిషాల్లో గద్వాల్ లో చేరుకుంటారు అదేవిధంగా గద్వాల నుండి హైదరాబాదు వెళ్లే వారికి 35 కిలోమీటర్ వరకు రవాణా సౌకర్యం తగ్గుతుంది అని తెలిపారు. ఈ సందర్భంగా మా ప్రాంత ప్రజలను తరఫున సీఎం గారికి, ఆర్థికశాఖ మంత్రివర్యులు గారికి, నీటి పారుదల శాఖ మంత్రివర్యులు గారికి ప్రత్యేక ధన్యవాదాలు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు సహకరించిన సీఎం గారికి మంత్రివర్యులు గారికి ప్రత్యేక గద్వాల నియోజకవర్గం ప్రజల తరఫున ధన్యవాదాలు.. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, సర్పంచ్ సుజాత నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నం ప్లేటులో చేతులు కడిగిన విషయమై వాగ్వాదం

**-కార్పెంటర్?పై దాడి -- తలకు గాయాలతో యువకుడు మృతి**

**-కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ ఘటన**



పటాన్చెరు నియోజకవర్గం జనవరి 20 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉస్మాన్?నగర్?లో సోమవారం ఉదయం దారుణ ఘటన చోటు చేసుకుంది. హోమ్ ట్రీ అపార్ట్?మెంట్స్?లో నివసిస్తున్న శ్యామ్ పంచాలు (28) అనే యువకుడు దాడికి గురై మృతి చెందాడు. మృతుడు శ్యామ్ పంచాలు, తండ్రి పేరు చంద్రభాన్ పంచాలు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం జాలున్ జిల్లా గోరాంగ్ గ్రామానికి చెందిన ఇతను వృత్తిరీత్యా కార్పెంటర్?గా పనిచేస్తున్నాడు. గత మూడు రోజులుగా ఉస్మాన్?నగర్?లోని హోమ్ ట్రీ అపార్ట్?మెంట్స్?లో మిథ్లేష్ కుమార్ (29), అతుల్ సహానీతో కలిసి నివసిస్తున్నాడు. సోమవారం ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో భోజనం చేస్తున్న సందర్భంలో, అన్నం ప్లేటులో చేతులు కడిగిన విషయమై శ్యామ్ పంచాలు మరియు అతుల్ సహానీ మధ్య వాగ్వాదం జరిగింది. ఈ వాగ్వాదం తీవ్రస్థాయికి చేరుకోవడంతో అతుల్ సహానీ గుర్తు తెలియని వస్తువుతో శ్యామ్ పంచాలపై దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. దాడిలో శ్యామ్ పంచాలుకు తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కొల్లూరు పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. తదుపరి చర్యలు కొనసాగుతున్నాయి.

## ఆమనగల్ 108 అంబులెన్స్ వాహనం తనిఖీ

**ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్ సయ్యద్. ఇ.యం.ఇ.రాజబాబు..**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) జనవరి 20

ఆమనగల్ పట్టణంలోని 108 వాహనాన్ని ప్రోగ్రాం మేనేజర్ తనిఖీ చేశారు. 108 వాహనంలో మందులు మరియు రికార్డులను తనిఖీ చేసి 108 అంబులెన్స్ వాహనం ప్రమాదంలో గాయపడిన వారికి గర్భిణులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. 102 వాహనాన్ని ఆఫీసర్ ప్రదీప్ తనిఖీ చేసి గర్భిణులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో 108,102 వాహనాల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్దే నా లక్ష్యం

**-జంగారెడ్డిపల్లి సర్పంచ్ పసుల మల్లేష్..**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) జనవరి 20.

తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామం నుండి మెదక్ పల్లి, ఖానాపూర్ వరకు రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లను సర్పంచ్ మల్లేష్ ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో తొలగించడం జరిగింది.సర్పంచ్ పసుల మల్లేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నా లక్ష్యంగా కొన్ని సంవత్సరాలుగా రోడ్డుకు అడ్డంగా విస్తరించిన చెట్లను ప్రజలకు ఇబ్బందులు గురికాకుండా ఉండడానికి మరియు టర్నింగ్ల వద్ద వాహనాలకు ప్రమాదాలు జరగకుండా చూడడం నా బాధ్యత కాబట్టి గ్రామ సర్పంచిగా నా బాధ్యత ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలని జెసిబి సహాయంతో చెట్లను తొలగిస్తూ రోడ్డు కు విస్తరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేష్, ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి మంజుల,వార్డు సభ్యులు శేఖర్ గౌడ్, శ్రీశైలం గౌడ్, యాదయ్య ,కేశవులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# అభివృద్ధే బీఆర్ఎస్ నినాదం

- నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్
- కాంగ్రెస్, బీజేపీలకు అభ్యర్థుల కరువు
- నగర సుందరీకరణ గంగుల కమలాకర్, వినోద్ కుమార్ లతోనే సాధ్యమైంది

కరీంనగర్ టౌన్,జనవరి20(తెలంగాణ పత్రిక)

కరీంనగర్ నగర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా బీఆర్ఎస్ పార్టీ పని చేస్తోందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధే నినాదంగా తాము ప్రజల్లోకి వెళ్తున్నామని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ స్పష్టం చేశారు. మంగళవారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్, బీజేపీల వైఫల్యాలను ఎండగట్టారు.మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరక్క కాంగ్రెస్, బీజేపీ నేతలు అయోమయంలో ఉన్నారని హరిశంకర్ ఎద్దేవా చేశారు. గెలిచే సత్తా ఉన్న నేతలు లేకపోవడంతో, బీఆర్ఎస్ కార్యకర్తలకు కండువాలు కప్పి తమ పార్టీలో చేర్చుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. కండువాలు పట్టుకుని డివిజన్ల వెంట తిరుగుతున్నా వారికి ఆదరణ లభించడం లేదని పేర్కొన్నారు. అభివృద్ధిపై మాట మార్చిన సునీల్ రావు.మాజీ మేయర్ సునీల్ రావుపై విమర్శలు గుప్పిస్తూ బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ఇప్పుడు బీజేపీ చేసిందని సునీల్ రావు మాట మార్చడం హాస్యాస్పదం. కండువా మార్చగానే గతం మర్చిపోయారా” అని ప్రశ్నించారు. అలాగే, రెండేళ్లుగా నిధులు తీసుకురాని కాంగ్రెస్ నేతలు ఎన్నికల వేళ కొబ్బరికాయలు కొడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ నగరానికి చేసిన అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. ప్రజలే మా బలం మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ కృషితోనే నగరం సుందరంగా మారిందని, డంప్ యార్డ్ తరలింపు వంటి ప్రధాన సమస్యలపై ప్రతిపక్షాలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల ప్రక్రియలో జరిగిన అవకతవకలను కూడా ఆయన ఎత్తి చూపారు. కరీంనగర్ ప్రజలు విజ్ఞులని, అభివృద్ధికి పట్టం కడుతూ బీఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు దిండిగాల మహేష్, కచ్చు రవి, నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు షౌకత్, యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, బొంకూరి మోహన్, ఆరె రవి గౌడ్, తొంటి రాజేందర్, ఎడబోయిన శ్రీనివాసరెడ్డి, జల్లోజి శ్రీనివాస్, సతినేని శ్రీనివాస్, నాగుల కిరణ్ కుమార్ గౌడ్, పూరెల్ల సరోజ, ఒడ్నాల రాజు, సుంకిశాల సంపత్ రావు తదితర నాయకులు పాల్గొన్నారు.




# మహిళలను మహారాణు లను చేసేందుకు ప్రభుత్వం నిర్విరామ కృషి





- అభివృద్ధి చేపట్టడం నా వంతు ప్రశ్నించడం మీ వంతు..
- వడ్డీ లేని రుణాలు 58 లక్షల రూపాయల చెక్కుల పంపిణీ..
- 20 కోట్ల రూపాయలతో సుల్తానాబాద్ అభివృద్ధి.
- సంక్షేమ పథకాలను అందించడంలో దేశంలోనే ప్రథమం
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 20 ( తెలంగాణ పత్రిక )

సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు, వడ్డీ లేని రుణాల 58,86,470 /- లక్షల రూపాయల విలువ గల చెక్కులు మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ చీరలను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ముందుగా మున్సిపల్ కమిషనర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ పార్టీ అభివృద్ధిని మరిచి పాలన కొనసాగించిందని మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించిన దాఖలాలు లేవని గతంలో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి మహిళల సంక్షేమం కోసం వడ్డీ లేని రుణాలు అందించి వారిని ఉన్నత స్థితికి తీసుకువచ్చేలా కృషి చేశారని అనంతరం వచ్చిన బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మహిళలను సోదరీమణులను మరిచిపోయిందని అన్నారు. మహిళలకు బతుకమ్మ పేరుతో అందించిన చీరలను సోదరీమణులు ఏ ఒక్కరూ ధరించిన దాఖలాలు లేవని వారు ఇచ్చిన చీరలు ఎక్కడ కనిపించే ఓ ప్రజలందరికీ తెలుసునని పేర్కొన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళలకు గర్వంగా తలెత్తుకునేలా ఉండే చీరలను పంపిణీ చేస్తున్నారని సూచించారు. అధికారం చేపట్టిన రెండు సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 10 లక్షల కు పెంచారని, అడిగినవారికి కాదనకుండా రేషన్ కార్డులను అందించారని, రైతులకు రుణమాఫీ తో పాటు సన్న వడ్లకు బోనస్ అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని, దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజలందరికీ సన్నబియ్యాన్ని అందించి అండగా నిలుస్తున్నారని సూచించారు. గత పాలకులు తొమ్మిది సంవత్సరాల కాలంలో సుల్తానాబాద్ పట్టణాన్ని భ్రష్టు పట్టించి ఇక్కడి పాత తాలూకా కార్యాలయాలను సైతం తరలించకపోయినా ప్రభుత్వం బిఆరచవతీచస్ ప్రభుత్వం అన్నారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గం కోట్లాది రూపాయలతో అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని నియోజకవర్గంలో బస్సు డిపోను ఏర్పాటు చేయడంతో పాటు సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని పాత వార్డులలో రోడ్లు హైదరాబాద్ రోడ్లను తలపించేవిగా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.గత ప్రభుత్వం 9 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని తాము అధికారంలోకి రాగానే రేషన్ కార్డులు అందించామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను రెండు సంవత్సరాల కాలంలోనే ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వచ్చామని సూచించారు. దేశంలోనే ఐదు లక్షల ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే అన్నారు. ప్రజలకు సన్న బియ్యం అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మార్చేందుకు కృషి చేస్తున్నామని మహిళా సోదరీమణులు బతుకమ్మ ఆడిన అనంతరం చెరువులో నిమజ్జనం చేసేందుకు వెళ్లే ప్రాంతాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇక్కడినుండి తరలించుకుపోయిన కార్యాలయాలను తిరిగి తీసుకొచ్చామని తెలిపారు. త్వరలో ఆర్ అండ్ బి ని ఎనిమిది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామని అన్నారు. సుల్తానాబాద్ పట్టణాన్ని అత్యంత ఆధునికరం గా సుందరీ కరణ నగరంగా అభివృద్ధి పరచమన్నారు. గతంలో ఐదుసార్లు టిఆరచవతీచస్ పార్టీకి ఓట్లు వేసిన పాపానికి సుల్తానాబాద్ ను భ్రష్టు పట్టించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే సంక్షేమ కార్యక్రమాలలో దూసుకు పోయామని తెలిపారు. మరో మూడు సంవత్సరాలు కాలం ఉందని . మరో ఐదు సంవత్సరాలు కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని ప్రజలందరూ ఆశీర్వదించి రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా అండగా వ్యవహరించాలన్నారు. అభివృద్ధి పరచడం తన వద్దని ప్రశ్నించి అభివృద్ధిని కోరడం ప్రజల వంతని అభివృద్ధి పరిచేందుకే ముందుంటానన్నారు. టిఆరచవతీచస్ పార్టీ కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు వేసి విజయకేతనం ఎగురవేయాలని సూచించారు. అనంతరం వడ్డీ లేని రుణాలు 58 లక్షల 86,470 చెక్కును మహిళా గ్రూప్ సభ్యులకు అందించారు 146 గ్రూపులకు తిరిగి వచ్చిన రుణాన్ని అందించారు 2023 25 వరకు మహిళ శక్తి 528 సంఘా సభ్యులకు అందించారు అనంతరం ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలకు చీరల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, తాసిల్దార్ బషీరోద్దీన్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, పార్టీ శ్రేణులు శ్రీగిరి శ్రీనివాస్, బిరుదు సమత కృష్ణ, వేగోళం అబ్బయ్య గౌడ్, ఊట్ల వరప్రసాద్, అంతటి పుష్పలత, మమ్మద్ నిషాద్ రఫీక్, అమీర్ శెట్టి రాజలింగం ముత్యాల రవీందర్ గరిగే శ్రీనివాస్ కుమార్ కిషోర్ న్యాతరి శ్యాంసుందర్ సిద్ధ తిరుపతి గాదాసు రవీందర్ చింతల రాజు దున్నపోతుల రాజయ్య తొర్రికొండ ప్రభాకర్, లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# “ టాయిలెట్ నిర్మాణానికి భూమి పూజ”

సదాశివనగర్, జనవరి20(తెలంగాణ పత్రిక):

గ్రామ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతి కల్పన కొరకు సదాశివనగర్ మండలం దగ్గి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో టాయిలెట్ నిర్మాణానికి సర్పంచ్ మన్నెమ్మసంజవ్ రెడ్డి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు విష్ణువర్ధన్ రెడ్డితో భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు.అనంతరం సర్పంచ్ నూతన పాలకవర్గాన్ని సన్మానించారు.పాఠశాలలో టీవీ ఏర్పాటు కొరకు 30 వేల రూపాయలు విరాళం అందించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిరుపతి,పంచాయతీ కార్యదర్శి జగన్,వార్డు సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో క్యా లెండర్ ఆవిష్కరణ

నడిగూడెం. జనవరి 20 (తెలంగాణ పత్రిక)



నడిగూడెం మండలం. తెల్లబల్లి గ్రామం లో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి మండల సమన్వయ కమిటీ సభ్యులు గార్ల పాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. తదనంతరం వారు మాట్లాడుతు రాబోయే రోజుల్లో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రావటం కాయం అని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పలు చోట్ల తెలంగాణ పార్టీ విజయం పొందడం చాలా సంతోషం కర విషయం అని అన్నారు.అలాగే కోదాడ లో లాకప్ డెత్ అయినా టువంటి కర్ల రాజేష్ మృతిపట్ల,వారి కుటుంబానికి తగిన న్యాయం జరగాలి అని బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెలఇరవై నాలుగున నిరసన సభ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున పెద్ద సంఖ్యలో తెలంగాణ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండలపార్టీ ఉపాధ్యక్షులు నారాయణ రావు, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బడేటి శ్రీనివాస్,వార్డ్ నెంబర్ నెమ్మాది సురేష్, బాల మల్లు,గంగాధర్, నాగరాజు, రియాజ్, వెంకన్న మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోధన్ చైర్మన్ పదవిని కైవసం చేసుకోవాలి మాజీ ఎమ్మెల్యే లు పిలుపు






తెలంగాణ దినపత్రిక జనవరి 20. బోధన్ మండలం.

బోధన్ నియోజకవర్గంలో మున్సిపాలిటీ పరిధిలోని అప్నా గార్డెన్స్‌లో, పురిపాలక ఎన్నికల సన్నాహ సమావేశం బి ఆర్ ఎస్ పార్టీ మాజీ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే షకీల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల లో బి ఆర్ ఎస్ కౌన్సిలర్ల ను గెలిపించు కోవాలని తద్వారా చైర్మన్ పదవి నీ కైవసం చేసుకోవాలనీ బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ తో పాటు మాజీ ఎమ్మెల్యే లు బిగాల గణేష్ గుప్తా జీవన్ రెడ్డి ప్రశాంత్ రెడీ లు పిలుపు నిచ్చారు సోమవారం బోధన్ పట్టణంలోని ఓ ప్రైవేటు పంక్షన్ హాలు లో నిర్వహించిన బి ఆర్ ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశంలో ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అనేక మోసపూరిత హామీలిచ్చి అధికారం లో కి వచ్చి న అనంతరం హామీ ల అమలు ఉసే మర్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసపూరిత హామీలపై ప్రజలకు వివరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఊరుకొండ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)నవంబర్ 20

ఊరుకొండ మండలం ఊరుకొండ పేట శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు గత రెండు రోజుల నుండి సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికు అర్చకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలాజీ సింగ్,ఆనంద్ కుమార్ ,విజయ్ కుమార్ రెడ్డి, యా నరసింహ, సంజీవ్ కుమార్ యాదవ్, బచ్చు రామకృష్ణ,గూడూరు శ్రీనివాస్ రెడ్డి, గోలీ సురేందర్ రెడ్డి,జీడిపల్లి సర్పంచ్ కెంచ ఆంజనేయులు, శ్రీపురం హరీష్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, ఆలయ అధికారులు పాల్గొన్నారు,

# ప్రకృతి ప్రేరణతో అద్భుత డిజైన్లు

-ఆతిథ్య ఉపన్యాసంలో ఐఐటీ హైదరాబాద్ అధ్యాపకుడు డా. ప్రభాత్ కుమార్



పటాన్చెరు నియోజకవర్గం జనవరి 20 తెలంగాణ పత్రిక

ప్రకృతి, భౌతికశాస్త్రం నుంచి ప్రేరణ పొందిన ఆప్టిమైజేషన్ సూత్రాలు తక్కువ ఖర్చుతో కూడిన, సమర్థవంతమైన నిర్మాణ డిజైన్లకు దారితీస్తాయని ఐఐటీ హైదరాబాద్?లోని మెకానికల్ మరియు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ప్రభాత్ కుమార్ తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన "టోపాలజీ ఆప్టిమైజేషన్: సిద్ధాంతం మరియు ఆచరణ" అంశంపై జరిగిన ఆతిథ్య ఉపన్యాసంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ డిజైన్?కు సంబంధించిన సైద్ధాంతిక పునాదులు, వాటి ఆచరణాత్మక ఉపయోగాలను డా. ప్రభాత్ విశదీకరించారు. ఏరోస్పేస్, ఆటోమోటివ్ ఇంజనీరింగ్ రంగాలలో టోపాలజీ ఆప్టిమైజేషన్ వాస్తవ ప్రపంచ వినియోగాలను వివరించారు. పదార్థ వినియోగం తగ్గించడం, నిర్వహణ ఖర్చులు తగ్గించడం, అలాగే మెరుగైన సౌందర్యంతో కూడిన నిర్మాణాలు రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రఖ్యాత ఇంజనీర్ రాబర్ట్ లె రికోలైస్ వ్యాఖ్యలను ఉటంకిస్తూ, "నిర్మాణ కళ అనేది రంధ్రాలను ఎక్కడ పెట్టాలో తెలుసుకోవడమే" అని డా. ప్రభాత్ పేర్కొన్నారు. ఇది నిర్మాణ పనితీరులో మెటీరియల్ లేఅవుట్ మరియు కనెక్టివిటీ ప్రాముఖ్యతను తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ రామశాస్త్రి వడాల అతిథిని స్వాగతించి సత్కరించారు. ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. ఎండీ అక్తర్ ఖాన్ అతిథిని పరిచయం చేశారు. కార్యక్రమ సమన్వయకర్త, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. నికుల్ జాని వందన సమర్పణ చేశారు.

## ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్, ఆటోమేషన్‌పై శిక్షణ

-గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఐదు రోజుల కార్యక్రమం



పటాన్చెరు నియోజకవర్గం జనవరి 20 తెలంగాణ పత్రిక

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఈఈసీఈ (ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్) విభాగం ఆధ్వర్యంలో జనవరి 19 నుంచి 23 వరకు "ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్, ఆటోమేషన్" అంశంపై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణలో అధ్యాపకులు, విద్యార్థులు వాస్తవ ప్రపంచానికి సంబంధించిన సెన్సార్ ఇంటర్?ఫేసింగ్?ను ఆచరణాత్మకంగా నేర్చుకుంటున్నారు. స్మార్ట్ ఎనర్జీ మానిటరింగ్ సిస్టమ్స్, ఇండస్ట్రియల్ గేట్?వే సొల్యూషన్స్ వంటి ఆధునిక అప్లికేషన్ల అభివృద్ధిలో ఈ నైపుణ్యాలు ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. అలాగే, జాతీయ విద్యా విధానం--2023కు అనుగుణంగా పాఠ్యాంశాల మెరుగుదల, ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, ఆవిష్కరణలపై నైపుణ్య ఆధారిత విద్యను ప్రోత్సహించడంలో ఈ శిక్షణ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని బెంగళూరుకు చెందిన పైటెక్ సంస్థ టెక్నికల్ మేనేజర్ గోపాల్, ఎంబెడెడ్ సాఫ్ట్?వేర్ డెవలపర్ హరీష్ నిర్వహిస్తుండగా, ఈఈసీఈ విభాగానికి చెందిన అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. పైటెక్ డైరెక్టర్ అరుణ్ కుమార్ సింగ్, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవి పర్యవేక్షణలో, డాక్టర్ పి.వి. రామకృష్ణ ఈ శిక్షణా కార్యక్రమాన్ని సమన్వయం చేస్తున్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

-కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 20జనవరి

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.మెదక్ పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు






అందించేందుకు గాను శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. సమర్థవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. దేశభక్తిని చాటేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారికి సూచించారు. అగ్నిమాపక శకటం అందుబాటులో ఉండాలని ఫైర్ డిపార్ట్మెంట్ వారికి, అంబులెన్స్, ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్చవతీచను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్,అదనపు ఎస్ పి మహేందర్,డి ఆర్ ఓ భుజంగ రావు, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు

--జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 20 జనవరి

రాబోయే వేసవిలో జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు జిల్లావ్యాప్తంగా పంప్ సెట్లు, పనిచేస్తున్న బోర్?వెల్?ల పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. మైనర్ రిపేర్ల కోసం చెక్?లిస్ట్ తయారు చేసి గుర్తించిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాలలో అందుబాటులో ఉన్న అగ్రికల్చర్ బోర్లు, ఇతర నీటి






వనరులను సమర్థవంతంగా వినియోగించి వేసవిలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. సంబంధిత శాఖలు సంయుక్తంగా జాయింట్ ఇన్?స్పెక్షన్లు నిర్వహించి సమస్యలు ఉత్పన్నం కాకముందే పరిష్కరించాలని స్పష్టం చేశారు.

-లెస్ ప్లాస్టిక్, లెస్ పేపర్, లెస్ పవర్ ను సమర్థవంతంగా అమలు చేయాలి.

ప్లాస్టిక్ వినియోగం లేకుండా చూడాలని, కార్యాలయాల ఫైల్స్ అన్ని ఈ ఆఫీసు లో ఉండాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వినియోగం తగ్గించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ ఓ భుజంగ రావు, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, జిల్లా అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, మండల పరిషత్ అధికారులు, హౌసింగ్ ఏఈలు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు శ్రీ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థిని

నర్సంపేట/దుగ్గొండి జనవరి 20 తెలంగాణ పత్రిక

నర్సంపేట ఇటీవల నర్సంపేట లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని రామిని స్నేహిత ను శ్రీ ఆదర్శవాణి విద్యా సంస్థల చైర్మన్ నాగనబోయిన రవి పూలగుచ్ఛంతో



అభినందించారు చైర్మన్ రవి మాట్లాడుతూ స్నేహిత గతంలో రెండుసార్లు రాష్ట్రస్థాయిలో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచింది అని తెలియజేశారు, ఈనెల 22 23వ తేదీలలో డోర్నకల్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటుంది అని తెలియజేశారు రాష్ట్ర స్థాయికి ఎంపిక అవడం సంతోషంగా ఉంది అని తెలిపారు స్నేహిత ఈసారి జాతీయస్థాయిలో పాల్గొని మన రాష్ట్రానికి మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేయడం జరిగింది

విద్యార్థిని విద్యార్థులు ఆటలు ఆడడం వలన సర్టిఫికెట్స్ పై చదువులకు ఉద్యోగరీత్యా స్థిరపడడానికి ఉపయోగ పడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహిత తల్లి దండ్రులు రామిని వెంకటేష్ రచన లు పాల్గొని మా కూతురు రాష్ట్రస్థాయిలో ఆడుతున్నందుకు చాలా గౌరవంగా ఉంది అని తెలియజేశారు మా కూతురు జాతీయ స్థాయి అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే తమ లక్ష్యమని సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కవిత బిక్షపతి ప్రిన్సిపాల్ మాడిశెట్టి సుధాకర్ పి ఈ టి దేవేందర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## జనవరి 25నజాతీయ ఓటర్ల దినోత్సవం ను ఘనంగా నిర్వహించాలి

-జిల్లా అధికారులు, సిబ్బంది యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 20 జనవరి

జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.మంగళ వారం కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో



సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జనవరి 25 మెదక్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహణ ఉంటుందన్నారు.. 18 సంవత్సరాల నిండిన ప్రతి యువత తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడం భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు పాత్రను బలపరచడం లక్ష్యంగా ఈ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాల నిండిన యువత అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని, ఎన్నికల సమయంలో నిర్భయంగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత ఓటింగ్?లో చురుకుగా పాల్గొనడం ద్వారా బలమైన ప్రజాస్వామ్య నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులు అందజేయడం, ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో ఓటరు పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ డి ఆర్ ఓ భుజంగ రావు,మెదక్ ఆర్ డి ఓ రమాదేవి,ఎన్నికల అధికారులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల బలోపేతానికి టీచర్లు కృషి చేయాలి

-కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ.

-టీచర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తా.తపస్ రాష్ట్ర అధ్యక్షులు వోద్నాల రాజశేఖర్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 20

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు నిర్విరామ కృషి చేయాల్సి ఉంటుందని కరీంనగర్ స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు ఎల్. రమణ అన్నారు. జగిత్యాల జిల్లా ఉపాధ్యాయ భవనంలో జిల్లా విద్యాధికారి కె రాము, తపస్ రాష్ట్ర అధ్యక్షులు వొద్నాల రాజశేఖర్, ఉపాధ్యాయులు తదితరులు నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఓ రామ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యులు విద్యార్థుల భవితను తీర్చిదిద్దడంలో ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలోనూ,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలోనూ తపస్ సభ్యుల కృషి ప్రశంసనీయమన్నారు. తపస్ రాష్ట్ర అధ్యక్షులు వొద్నాల రాజశేఖర్ మాట్లాడుతూ పిఆర్సి, డిఏల వంటి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని అన్నారు. టీచర్ల ఎదుర్కొంటున్నా సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటం చేస్తానని పేర్కొన్నారు. తపస్ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకోసం శ్రమిస్తుందని రాజశేఖర్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన జిల్లా బాధ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిన పల్లి ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తపస్ ముందుంటుందన్నారు. తపస్ రాష్ట్ర బాధ్యులు అయిల్నేని నరేందర్ రావు, గడ్డం మహిపాల్ రెడ్డి, భోనగిరి దేవయ్య, వీరమల్ల వెంకటరమణరావు తదితరులు ప్రసంగించారు. రాష్ట్ర



కార్యవర్గ సభ్యులుగా ఎంపికైన ఎలిగేటి.రాజేంద్రప్రసాద్, మల్హర్ రావు, మహేశ్వర శర్మ తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు,తపస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మార్కండేయ జయంతోత్సవాలకు టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డికి ఆహ్వానం

-ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి వెంకన్న (లడ్డు)

సదాశివపేట,జనవరి 20, (తెలంగాణ పత్రిక)



శ్రీ ఈశ్వర మార్కండేయ జయంతి ఉత్సవాల సందర్భంగా టీజీఐఐసీ చైర్?పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గుజ్జరి వెంకన్న (లడ్డు) మాట్లాడుతూ, బుధవారం నిర్వహించనున్న మార్కండేయ జయంతోత్సవాలకు నిర్మల జగ్గారెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా మార్కండేయ జయంతోత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. పట్టణంలోని పద్మశాలి మహిళలందరూ కలశాల ఊరేగింపులో భాగస్వాములు కావాలని కోరారు. అలాగే భక్తులందరికీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, సంగారెడ్డి నియోజక ఇంఛార్జి చేర్యాల ఆంజనేయులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, నాగరాజు గౌడ్, రాయిపాడ్ రమేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ , తుకారాం, బిట్ల ప్రేమ్ కుమార్, నాగేష్?తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారోత్సవం

-రాయికోడ్ మండలం. రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం. గౌరవ అధ్యక్షులు. సింగీతం మడుపతి శంకరయ్య స్వామి.

తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్ : జనవరి20:-




గత తెలంగాణ బి ఆర్ ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కోకపేట, హైద్రాబాద్ లో వీరశైవ లింగాయత్ సమాజానికి కేటాయించిన ఒక ఎకరా భూమిలో, రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం, తెలంగాణ రాష్ట్రం నూతన రాష్ట్ర మరియు జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం, డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మరియు లింగాయత్ సామాజిక వర్గం నుంచి గెలిచిన సర్పంచులకు మరియు ఇతరులకు సన్మాన కార్యక్రమం కలదు. కావున రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం, సంగారెడ్డి జిల్లా కార్యవర్గానికి వినమ్ర పూర్వకంగా అభ్యర్థిస్తు ఆదేశిస్తున్నది అని రాయికోడ్ మండలం వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం గౌరవ అధ్యక్షులు. సింగీతం మడుపతి శంకరయ్య స్వామి తెలిపారు. జిల్లా, నియోజక వర్గం, పట్టణ, మండల మరియు గ్రామ కమిటీల వారిగా బృహతరమైన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. సంగారెడ్డి జిల్లా, హెడ్ క్వార్టర్స్ నుండి ఎంత మంది సర్పంచ్/ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులుగా గెలిచిన వారు తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు. 25-01-2026 తేదిన ఆదివారం జరగబోయే మనకు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో కార్యక్రమం జరుగుతుంది కాబట్టి, ఎక్కువ స్థాయిలో వచ్చి మన ఐక్యతను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తేనే మన భవన నిర్మాణం తొందరగా పూర్తి అవుతుందని అన్నారు. సంఘాలు, సమాజాలకు అతీతంగా అందరూ అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరుతున్నాం అని తెలిపారు.

# రఘుపతి పేట్ ను మండల కేంద్రంగా ప్రకటించాలి

-సిపిఐ నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) జనవరి 20




కల్వకుర్తి మండల పరిధిలోని రఘుపతి పేట్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తూ కల్వకుర్తి నియోజక వర్గాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు డిమాండ్ చేశారు, మంగళవారం ఉదయం కల్వకుర్తి సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం చేయడానికి అన్ని సౌకర్యాలు కల్గిన రఘుపతి పేట్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని గతంలో రిలే నిరాహార దీక్షలు, పాలమూరు చౌరస్తాలో రాస్తారోకో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి తహసీల్దార్, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్, అప్పటి ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ జిల్లా మంత్రులు, ఇన్చార్జి మంత్రులు రాష్ట్ర ముఖ్య మంత్రి వరకు కూడా ఈ విషయాన్ని తీసుకెళ్తే ఎవరూ పట్టించు కోలేదు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నన్ను ఎమ్మెల్యే గా గెలిపిస్తే రఘుపతి పేట్ గ్రామాన్ని మండల కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కానీ ఎమ్మెల్యే గెలిచిన తర్వాత మండల కేంద్రం చేయలేదు. ఈ ప్రాంత వాసి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి రఘుపతి పేట్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించి కల్వకుర్తి నియోజక వర్గాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని అన్నారు. లేని పక్షం లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశం లో సిపిఐ నాయకులు డాక్టర్ శ్రీనివాస్,ధార దాసు,రాజు, తదితరులు ఉన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి వినతి

-బూజునూరు గ్రామ సర్పంచ్?కు రైతుల వినతి పత్రం.

హుజురాబాద్ జనవరి 20 (తెలంగాణ పత్రిక)



వంతడుపుల రోడ్ బ్రిడ్జి నుంచి కాలువ గట్టు దారి వరకు ఇరు వైపుల ఏర్పడిన గుంతలను పూడ్చి, రైతులకు కలుగుతున్న ఇబ్బందులను తొలగించాలని బూజునూరు గ్రామ సర్పంచ్ చర్లపల్లి శ్రీనివాస్?ను రైతులు కోరారు.రైతుల తరపున సరిగొమ్ముల మనోహర్, జ్యోతి మనోహర్, సోమిడి చేరాలు, సరిగొమ్ముల హరి ప్రసాద్, సరిగొమ్ముల శ్రీనివాస్, సరిగొమ్ముల కిషన్, లక్ష్మణ్, కల్లెపల్లి నవీన్, ఇల్లందుల సదానందం, అంజి, దామోదర్, సరిగొమ్ముల లత, రజిత, రాములు కలిసి సర్పంచ్?కు వినతి పత్రం అందజేశారు.ఈ మార్గంలో గుంతల కారణంగా వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. వెంటనే మరమ్మత్తులు చేపట్టి రాకపోకలు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.సర్పంచ్ చర్లపల్లి శ్రీనివాస్ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు.

# 26 బంగారు పతకాలని సాధించిన జయ స్కూల్ విద్యార్థులు

కోదాడ : జనవరి 20 (తెలంగాణ పత్రిక)



సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 28వ ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ లో జయ ఐఐటి ఒలంపియాడ్ స్కూల్ 26 మంది విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచి 26 బంగారు పతకాలను సాధించారు. ఈ ఒలంపియాడ్ లో సత్తా చాటిన విద్యార్థిని విద్యార్థులు 4,వ తరగతి నుండి టీ. ఆరాధ్య, బి. చేతన, ఎం. చరిత, 5,వ తరగతి నుండి ఎస్. అద్విక, బి. రిత్విక, ఏ. హవిష, 6,వ తరగతి నుండి ఏ. అద్వైత్ కృష్ణ, ఏ. చరణ్ సాయి రెడ్డి, రుత్విక్ సాయి, 7,వ తరగతి సిహెచ్. నందిని, జి. హిమజ, కె. యశ్వంత్, ఎస్.కె. సుఫీయాన్, కే. మణిదీప్ రెడ్డి, ఎస్.కె. జాహిద్, 8,వ తరగతి నుండి ఏ. గగన రెడ్డి, పి. విక్షిత, ఏ. ప్రణవ్, 9,వ తరగతి నుండి ఏం. తూర్పిక, ఈ. లాస్య శ్రీ రెడ్డి, వై. దేవిసిరి, కె.భాను మిత్ర, నౌహియాపిర్థోన్ ఖాన్, 10,వ తరగతి నుండి ఎస్.కె. హీరో తన్వీర్, ఎస్. సాకేత్, ఎస్కే. అబ్దుల్ ముసావీర్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను మరియు విద్యార్థుల ప్రతిభకు కృషికి సహకరించిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మరియు డైరెక్టర్లు జెల్లా. పద్మ, బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించి మాట్లాడుతూ. తమ యొక్క అత్యుత్తమ ప్రోగ్రాం ద్వారా ఇటువంటి విజయాలను భవిష్యత్తులో కూడా సాధిస్తామన్నారు. తమపై విశ్వసాన్ని ఉంచి అన్ని విధాల సహకరిస్తున్న తల్లిదండ్రులను మరియు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పరిమళించిన మానవత్వం

-లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వినికిడి యంత్రాలు అందజేత

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 20 ( తెలంగాణ పత్రిక )



వినికిడి లోపంతో బాధపడుతున్న నీరుపేద మహిళలకు వినికిడి పరికరాలు అందించేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ మేమున్నామని ముందుకొచ్చింది. గత కొంతకాలంగా వినికిడి సమస్యలతో బాధపడుతున్న పూసాల గ్రామానికి చెందిన ఇద్దరు నిరుపేద మహిళలు పిట్టల శారద, వద్దంటి శారద లకు జిల్లా చీఫ్ కో.ఆర్డినేటర్ లయన్ వలస నీలయ్య తన సొంత ఖర్చు సుమారు 12 వేల రూపాయలతో రెండు వినికిడి యంత్రాలను క్లబ్ సభ్యులతో కలసి వారికి అందజేశారు. అనంతరం వినికిడి యంత్ర గ్రహీతలు లయన్స్ క్లబ్బుకు, వలస నీలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, 320 జి జి.ఈ.టి మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా కో.ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, పిట్టల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కూన శ్రీనివాస్ గౌడ్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 20:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్‌లో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ లబ్ధిదారులకు నాలుగు లక్షల రూపాయల సీ ఎం ఆర్ ఎఎ చెక్కులను పంపిణీ చేశారు. ఇటీవల అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందిన చాపల లక్ష్మి, గడ్డి భారతమ్మ, డి.దేవి, రఫియా బేగం, బిరిదర్ సునీత, ఆవుల తిరుమలేష్ గతంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. అర్హులైన వారికి తన నివాసం వద్ద సీఎంఆరచవతీతీచఫ్ చెక్కులను కూన శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో ప్రజాపాలన ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడంతో పాటు, సీఎం ఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చులను భరించడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొబ్బా రంగారావు, చాంద్ పాషా, కృష్ణ యాదవ్, నర్సింగరావు, గుబ్బల రమణ, గుమస్తా మధుసూదన్, జహంగీర్, బలరాం, ప్రభాకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, సంతోష్ గుప్తా, చోటు, బురాన్, నాగలక్ష్మి, శోభ, ధరణి, లబ్ధిదారులు, నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 27 లోపు ఆలస్య రుసుము తో పదవ తరగతి పరీక్ష ఫీజులు చెల్లించాలి

-జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 20 ( తెలంగాణ పత్రిక )

జనవరి 27 లోపు ఆలస్య రుసుము తో పదవ తరగతి పరీక్ష ఫీజులు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మార్చి 2026 లో జరిగే పదవ తరగతి, ఓపెన్ పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్, ఫెయిల్ అయిన అభ్యర్థుల కోసం పరీక్షా ఫీజ్ ఆలస్య రుసుము 1000 రూపాయలతో కలిపి చెల్లించేందుకు జనవరి 27 వరకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు .మార్చి 2026లో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు నమోదు చేసుకున్న అభ్యర్థులు మాత్రమే అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కావడానికి అర్హులని, అందువల్ల పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కావాలనుకునే ఫెయిల్ అయిన అభ్యర్థులు రెగ్యులర్ స్ట్రీమ్ అభ్యర్థులు చివరి అవకాశాన్ని ఉపయోగించుకొని నిబంధనలు ప్రకారం అవసరమైన రసమును చెల్లించి మార్చిలో జరిగే పరీక్షకు హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# జనవరి 23న జాబ్ మేళా నిర్వహణ

-జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్

పెద్దపల్లి , ప్రతినిధి జనవరి 20 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు జనవరి 23 శుక్రవారం రోజున రూమ్ నెంబర్ 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో మొత్తం 67 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, సేల్స్ ఎగ్జిక్యూటివ్ 60, ఫీల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ 4, హెచచవతీతీచర్ 2, ఆఫీస్ బాయ్ 1 పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.సేల్సచవతీతీచగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు ఇంటర్మీడియట్, డిగ్రీ ,డిప్లమా, ఫీల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఉద్యోగాలకు అగ్రికల్చర్ బీఎస్సీ, హెచచవతీతీచర్ ఉద్యోగాలకు ఎంబీఏ ,ఆఫీస్ బాయ్ పోస్ట్ లకు పదవ తరగతి, విద్య అర్హతలు కలిగిన వారు అర్హులు

ఆసక్తి ఉన్నవారు జనవరి 23న ఉదయం 11 గంటల కు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో =శీశీఎ చీశీ.233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9908674056, 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు

హుజురాబాద్ జనవరి 20 (తెలంగాణ పత్రిక)




వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా ఇల్లంతకుంట వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సిరిసిడు శివాలయం లో ప్రత్యేకపూజలు అభిషేకం పారాయణం అర్చన, కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ అధ్యక్షులు కండెం వేణు, సెక్రెటరీ చిదురాల వెంకటేశ్వర్లు, కోశాధికారి గుండా అన్వేష్, వాసవి వనిత క్లబ్ సెక్రెటరీ గుండా రజిని, కోశాధికారి గోలి శకుంతల, జెడ్ సీ అయితు రమేష్ ,ఆర్ ఎస్ గుండా కేదారి ,వంగల ప్రవీణ్ కుమార్ వాసవి క్లబ్ సభ్యులు ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# గోదావరిఖని జనరల్ ఆసుపత్రి పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి
-ఓపి సమయంలో వైద్యులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి
-రోగులతో ఆసుపత్రి సిబ్బంది మెరుగ్గా ప్రవర్తించాలి



పెద్దపల్లి,ప్రతినిధి జనవరి 20 ( తెలంగాణ పత్రిక )

ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించేలా మన పనితీరు ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గోదావరిఖని జనరల్ ఆసుపత్రి పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో డ్యూటీ టైం లో డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని ఫీడ్ బ్యాక్ అందుతుందని, ప్రతి డిపార్ట్మెంట్ పరిధిలో వైద్యులు, సిబ్బంది విధులకు సకాలంలో హాజరు కావడంతో పాటు డ్యూటీ టైం లో తప్పనిసరిగా డాక్టర్లు ఓపి సమయంలో పూర్తి స్థాయిలో రోగులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సేవలు ఏ విభాగంలో తగ్గుతున్నాయో గమనించి రెగ్యులర్ గా రివ్యూ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు బాగా చూస్తారు అనే నమ్మకం సాధించాలని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది, వైద్యుల సెలవులను క్రమ పద్ధతులు వినియోగించుకోవాలని, అందరికి ఒకేసారి సెలవు మంజూరు చేయవద్దన్నారు.మన ఆసుపత్రిలో నర్సింగ్ , పారా మెడికల్, సెక్యూరిటీ సిబ్బంది రోగులు, రోగి సహాయకులతో వ్యవహరించే తీరు మర్యాదపూర్వకంగా ఉండాలని అన్నారు. మన సిబ్బంది ప్రవర్తన తీరు రెగ్యులర్ గా ఫాలో అప్ చేసుకోవాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తో సమన్వయం చేసుకుంటూ ఆశా కార్యకర్తల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి సేవలు పెరిగేలా చూడాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో మందులో కొరత ఉండటానికి వీలు లేదని, వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వం నుంచి వచ్చే మందుల స్టాక్ కాకుండా ఇంకా ఏవైనా మందులు అవసరం ఉంటే ప్రతిపాదనలు అందిస్తే కలెక్టరేట్ నుంచి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.గోదావరిఖని జనరల్ ఆసుపత్రి వద్ద వైద్య పరీక్షలు అక్కడే నిర్వహించేందుకు అవసరమైన పరికరాలు సమకూర్చుకోవాలన్నారు. జిజిహెచ్ సిబ్బంది హాజరు బయోమెట్రిక్ విధానంలో నమోదు చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ గోదావరిఖని ఆసుపత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్,ఆరచవతీతీచంఒ కృప బాయ్,డాక్టర్ రాజు,డాక్టర్ అరుణ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం ఆలయ ఫౌండేషన్ సేవలు

-ఎదల ప్రాణాలను కాపాడుతున్న పరికిపండ్ల నరహరి ఐఏఎస్

హుజురాబాద్ జనవరి 20 (తెలంగాణ పత్రిక)



సమాజంలో సేవ అనే పదానికి నిజమైన అర్థాన్ని చూపిస్తూ, అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న సంస్థలలో ఆలయ ఫౌండేషన్ ముందంజలో నిలుస్తోంది. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ప్రాణాధారంగా మారుతూ, మానవత్వాన్ని నిలబెడుతోంది.కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, వల్భాపూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు దొమ్మటి అంకూస్ గౌడ్ అనారోగ్య కారణంగా హాస్పిటల్?లో చికిత్స పొందుతూ, అత్యవసరంగా ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ అవసరమైన పరిస్థితి ఏర్పడింది. ఆ సమయంలో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలో ఉండగా, ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ను సంప్రదించారు.వెంటనే స్పందించిన గుణసాగర్, ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు, సమాజ సేవకు ప్రతిరూపమైన పరికిపండ్ల నరహరి ఐఏఎస్ సహకారంతో అంకూస్ గౌడ్?కు అవసరమైన ఆక్సిజన్ కాన్సెంట్రేటర్?ను అందించారు. ఈ సాయం వల్ల బాధితుడు సమయానికి చికిత్స పొందగలిగి, కుటుంబంలో ఆశా దీపం వెలిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్, నేత దొమ్మటి రాజమల్లు గౌడ్ పాల్గొని, మానవత్వాన్ని చాటేలా సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రభుత్వ హోదాలో ఉన్నా, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ఎల్లప్పుడూ పేదలు, బలహీన వర్గాల కోసం ఆలోచిస్తూ, సేవా కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తున్నారు. ఆయన మార్గదర్శకత్వంలో ఆలయ ఫౌండేషన్ చేపడుతున్న సేవలు అనేక కుటుంబాలకు జీవనాధారంగా మారుతున్నాయి.ఈ ఘటన మరోసారి రుజువు చేసింది.సేవకు హోదా అడ్డంకి కాదు, మనసే ప్రధానమైనది అని.పేదల ప్రాణాలను కాపాడే ఈ తరహా సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయి.ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి, అనేక మంది అవసరార్థులకు ఆలయ ఫౌండేషన్ ఆశాకిరణంగా నిలవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# అధికార పార్టీ అరాచకాలపై గళమెత్తండి 24న కోదాడలో భారీ నిరసన ప్రదర్శన

-నడిగూడెం మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి పిలుపు

నడిగూడెం జనవరి 20 (తెలంగాణ పత్రిక)

నియోజకవర్గవ్యాప్తంగా బి ఆర్ ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న భౌతిక దాడులు, అక్రమ కేసులు మరియు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 24-01-2026 (శనివారం) నాడు కోదాడ పట్టణ కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు బిఆరచవతీతీచస్ మండల అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి ప్రకటించారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్?లో ఆయన పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు ప్రధానంగా ప్రభుత్వం ముందు ఉంచిన డిమాండ్లు:

-పోలీసుల వేధింపులు ఆగాలి: దళిత యువకుడు కర్ల రాజేష్ను పోలీస్ స్టేషన్లో చిత్రహింసలకు గురిచేసి, అతని మృతికి కారణమైన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి.

-అక్రమ కేసులు రద్దు చేయాలి: బి ఆర్ ఎస్ కార్యకర్తలపై అధికార పార్టీ వారు దాడులు చేస్తూ, తిరిగి వారిపైనే అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం. ఈ వేధింపులను తక్షణమే ఆపాలి.

-డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ: కోదాడలో లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే పట్టాలు ఇచ్చి, డబుల్ బెడ్రూం ఇళ్లను స్వాధీనం చేయాలి.

చెరువు నిర్వాసితులకు న్యాయం: కోదాడ పెద్ద చెరువు ఆక్రమణల పేరుతో నోటీసులు ఇచ్చి పేదలను ఇబ్బంది పెట్టడం సరికాదు. వారికి ప్రత్యామ్నాయంగా స్థలాలు కేటాయించి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగే ఈ నిరసన కార్యక్రమానికి నడిగూడెం మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,



ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సోదరులు మరియు యువత అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి శ్రీనివాసరెడ్డి, బోనగిరి ఉపేందర్, బొల్లం శ్రీనివాస్, కాసాని సతీష్, పోలంపల్లి వెంకన్న, ఎస్.కె. జానీ పాషా, కురాకుల కృష్ణమూర్తి, బదుగుల వెంకటేష్, బడేటి శ్రీనివాస్, పోటు ప్రసాద్, కాసాని సతీష్, జలీల్ , గుండు శీను మేకల వీరబాబు, కాసాని ఉపేందర్, ఏకో నారాయణ, ఎస్.కె. బుడ్ సాహెబ్, పోలిబోయిన నాగరాజు, గునుగుంట్ల నరేష్ దున్న రవి నక్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.....

# రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ









-కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.2.54 కోట్ల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ

సంగారెడ్డిజనవరి 20 తెలంగాణ పత్రిక న్యూస్......

మహిళా సాధికారత, పిల్లలకు నైపుణ్యాలతో కూడిన ప్రమాణవంతమైన విద్య, పేదల ఆరోగ్య భద్రతకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మంగళవారం సంగారెడ్డిలోని పి.ఎస్.ఆర్ గార్డెన్?లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని సంగారెడ్డి శాసనసభ నియోజకవర్గ పరిధిలోని కంది, కొండాపూర్, సదాశివపేట, సంగారెడ్డి మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకం కింద చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం రూ.2.54 కోట్ల విలువైన చెక్కులను 254 మంది లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు సామాజిక, ఆర్థిక, విద్యా, వైద్య భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యతని అన్నారు. ఆ దిశగా పేదల ఆరోగ్య భద్రత, వైద్య రక్షణకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతోందన్నారు. మహిళల ఉన్నతికి మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, పిల్లలకు నైపుణ్యాలు, ప్రమాణాలతో కూడిన విద్య అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడంలో భాగంగా వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా బాల భరోసా కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. వయోవృద్ధుల సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక బాధ్యత తీసుకుని ప్రణామ కార్యక్రమం ద్వారా వృద్ధుల డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేసిందని మంత్రి వివరించారు. ప్రజల ఆరోగ్య భద్రత ప్రభుత్వానిదేనని, ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్య చికిత్సలు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఒకప్పుడు క్యాన్సర్ చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలోనే క్యాన్సర్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో కంటి సంబంధిత కాట్రాక్ట్ శస్త్రచికిత్సలు సహా అన్ని ఆధునిక వైద్య సేవలను సంగారెడ్డి ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి వెల్లడించారు. టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, అడగకుండానే ప్రజలకు ఏం కావాలో తెలుసుకుని అందించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాల అండగా నిలుస్తోందన్నారు. ఇంటి స్థలం ఉన్నా లేకపోయినా ఎమ్మార్వోకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాభివృద్ధికి పాటుపడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, ఆర్డిఓ రాజేందర్, డాక్టర్ మౌనిక, తహసిల్దార్లు, లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి





-మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 20 ( తెలంగాణ పత్రిక )

పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద చురుగ్గా ఉండే భద్రత సిబ్బంది నియమించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కేమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలన్నారు.ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ వినియోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో 3 మున్సిపాలిటీలు, 1 మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతుల వివరాలు టి- పోల్ లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అవసరమైన మేర పోలింగ్ బ్యాలెట్ బాక్సులు, అవసరమైన పోలింగ్ సిబ్బంది సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు, ఇతర సిబ్బంది సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలి కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్, బయట సీసీ కెమెరా ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.4 పట్టణాలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గుర్తించామని అన్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లో గుర్తింపు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, మనోహర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ వాళ్లు దోచుకొని దాచుకున్నారు - మేం కూడా దోచుకుంటున్నాం అని ఒప్పుకున్న కాంగ్రెస్ నాయకులు

-బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట జనవరి 20 తెలంగాణ పత్రిక



భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ పది సంవత్సరాలు బి ఆర్ ఎస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న దేనికోసమైతే మూడు కోట్ల మంది ప్రజలు పోరాటం చేసే బంగారు తెలంగాణ చూడాలని అనుకున్నారో పూర్తిగా ఈ రెండు పార్టీలు కూడా అవినీతిపరమైన పాలన వాళ్ళు చేశారు వీళ్ళు చేస్తున్నారు, ఎమ్మెల్యే మాధవ రెడ్డి మీ ఎన్నికల ముందు గ్రామ గ్రామన తిరుగుతూ మీరు మీ నాయకులు చెప్పిన 6 గ్యారంటీలు 420 హామీలు ఏమైనాయి. ప్రజలను ఇంకెన్ని రోజులు మభ్యపెడుతూ పబ్బం గడుపుతారు, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ,గతంలో అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ, నర్సంపేట ప్రజలకు ఏం చెప్పాలి అనుకుంటున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఏమో ప్రస్తుతం ఉన్న అధికార పార్టీ వాళ్ళు మొరం దందాకి పాల్పడుతున్నారు , నిలువునా దోచుకుంటున్నారు, మా దగ్గర ఆధారాలు ఉన్నాయి అని ఆరోపణలు చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏమో వచ్చిన విమర్శ నిజమా కాదా అనేదాని గురించి చెప్పకుండా, మీరు చేసినప్పుడు ఏమైంది ?మీ పక్కనున్న వాళ్ళు చేసినప్పుడు ఏమైంది? వాళ్ల పేర్లు మా దగ్గర లేవా అన్ని ఆధారాలు మా దగ్గరే ఉన్నాయని ధైర్యంగా మీడియా ముందు ప్రస్తావించారు. అంటే ఇక్కడ క్లియర్ గా అర్థం అవుతుంది ఒకప్పుడు బి ఆర్ ఎస్ పార్టీ నర్సంపేట ప్రజలకు అన్యాయం చేసి దోచుకున్నారని ,ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మేం కూడా దోచుకుంటున్నామని చెప్పకనే చెప్తున్నారు. ఆధారాలు ఉన్నప్పుడు ఎందుకు లీగల్ గా ప్రొసీడ్ అవ్వడం లేదు, రెండు పార్టీలు నువ్వు నేను తినేది బయటికి చెప్పకు నేను తింటా నా గురించి బయటికి చెప్పకు. అంటే ఇలాంటి దోరనితోనేనా నర్సంపేట ప్రజలకు అన్యాయం చేసేది. ఇలాంటి రాజకీయ నాయకుల నర్సంపేట ప్రజలకు కావాల్సింది. వీళ్ళు ఇన్ని మాట్లాడుతున్నారు అసలు ఇప్పుడు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి, ప్రతి ఒక్కరి దగ్గర స్మార్ట్ ఫోన్లు ఉన్నాయి ఒక్కసారి నెట్ లో సర్చ్ చేసి చూడండి సెంట్రల్ గవర్నమెంట్ ఏ మేరకు నిధులు ఇస్తుందని, ఇచ్చేదేమో కేంద్ర బిజెపి ప్రభుత్వం, తీసుకొచ్చుకున్నామని చెప్పేదేమో బిఆర్ ఎస్ వాళ్ళు ,ఇవన్నీ అభివృద్ధి పనులు మేమే చేస్తున్నామని కాంగ్రెస్ వాళ్లు చెప్పుకుంటున్నారు, పోయి పెట్టేది మేము కట్టెలు పెట్టేది మేము గిన్నె పెట్టేది మేము పరమాన్నం వండేది మేము వడ్డించి మేమే చేసినామంటే ఎట్లా అన్నట్టు. వీళ్ళ అధికార దాహం ఎప్పటికీ తీరదు, నర్సంపేట ప్రజలని పట్టి పీడిస్తూ వాళ్ల కడుపు నింపుకోవడం వాళ్లకి అలవాటు, ప్రజల గురించి ఆలోచిస్తూ ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పోరాడుతున్న బిజెపి పార్టీ నాయకులను ఇప్పటికైనా గుర్తించి బిజెపి పార్టీకి మద్దతిస్తూ వచ్చే మున్సిపల్ ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించి వాళ్లకు తగిన బుద్ధి చెప్పాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బిజెపి సీనియర్ నాయకులు గడ్డం ఆంజనేయులు, కట్ల రామచందర్ రెడ్డి, కూనమల్ల పృథ్వీరాజ్, జూలూరి మనీష్ గౌడ్, ఆబోతు రాజు యాదవ్, బాల్నే జగన్,పంజాల శ్రీరామ్, కుంభం కోమల్ రెడ్డి, శీలం సత్యనారాయణ, గంగిడి మహేందర్ రెడ్డి, కొంపల్లి రాజు పొదిల్ల రామచందర్, మల్యాల వినయ్ కుమార్, పోనుగోటి రవీంద్ర చారి,నూనె రంజిత్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, రూరల్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము, పట్టణ ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, ఠాకూర్ విజయ్ సింగ్,కాసుల నాగేంద్రబాబు, కార్యదర్శులు చేను నరేష్, ముత్యాల శ్రీనివాస్, మాస్ శివ, అశోక్, ఎస్టి మోర్చా నాయకులు బానోత్ రాజేందర్, బొంతరబోయిన రమేష్, యువమోర్చా నాయకులు తప్పెట్ల సతీష్, మరియు జిల్లా నాయకులు పట్టణ నాయకులు యువమోర్చా నాయకులు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# 2025 సంవత్సరం యాసంగి సన్న వడ్ల బోనస్ 500 ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

-ఏఐకేఎఫ్ అఖిలభారత కిసాన్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య డిమాండ్

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 20 తెలంగాణ పత్రిక



ఎం సిపిఐ యు పార్టీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా వ్యవసాయ అధికారికి మెమోరాండం సమర్పించనైనది. ఈ సందర్భంగా అఖిలభారత కిసాన్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2025 సంవత్సరం యాసంగి సన్న వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ ఇవ్వకపోవడం ప్రభుత్వ హామీ ఉల్లంఘించిందని రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు ప్రభుత్వం డబ్బులు ఇవ్వకపోవడం మూలంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. సన్నలు పండించిన రైతులు పెట్టుబడి అదనంగా పెట్టి పంట పండిస్తే పెట్టుబడి ఎక్కువ దిగుబడి తక్కువతో పంట పండినప్పటికీ ప్రభుత్వం బోనస్ ఆశ చూపి రైతులు పండించిన పంటలను గవర్నమెంట్ కు అమ్ముకున్నారని . ప్రభుత్వం రైతుల కష్టాలతో కంట్రోల్ బియ్యం పేద కుటుంబాలకు సన్న బియ్యం ప్రభుత్వంపంపిణీ చేసి రైతులకు మాత్రం మొండిసేయ్ సూపించిందని విమర్శించారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం యాసింగి బోనస్ ఈ సంవత్సరం బోనస్ వెంటనే రైతుల అకౌంట్లో వెయ్యాలని అట్లాగే గత సంవత్సరం 2025 లో భారీ వర్షాలతో పంటలు మునిగి ఉషికమేటలతో రాష్ట్రంలో లక్షలాది ఎకరాలు ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు పదివేల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఏ ఒక్క రైతు అకౌంట్లో డబ్బులు జమ చేయలేదని డబ్బులు వెంటనే రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేసినారు ప్రభుత్వానికి రైతుల పై నిజమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే రైతులకు పరిహారం అందజేయాలన్నారు, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం రైతులకు యూరియా పంపిణీలో యాప్ బుకింగ్ విధానము రద్దు చేయాలని రైతులకు పట్లేజరు షాపుల చుట్టూ తిప్పుకుంటూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నాయి కేంద్ర ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి పలకాలని రైతులకు ఎటువంటి ఆంక్షలు లేకుండా యూరియా ఎరువులు అందుబాటులో ఉంచి సప్లై చేయాలని అన్నారు యూరియా కొరత కేంద్ర ప్రభుత్వం సబ్సిడీల నుండి తప్పించుకునేందుకే కుట్ర చేస్తుందని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు లేకుండా ఫర్టిలైజర్ షాపుల ద్వారా ఎరువులు అందించాలని ఒకవేళ ఎరువులు దళారులు ఫర్టిలైజర్ షాపులు మోసాలవు పాలు పడితే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వారిపై చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్టు వదిలేస్తూ రైతులకు ఇబ్బందులు గురి చేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు రైతుల పక్షాన పని చేయాల్సింది పోయి పట్లేజరు షాపులకు లోపాయి కరిగా పనిచేస్తున్నారని విమర్శించినారు. కేంద్ర ప్రభుత్వం నూతన విత్తన చట్టం ద్వారా రైతులను నిలువు దోపిడీ చేసుకునే విధంగా దళారి కార్పొరేటర్ సంస్థలైన సీన్ జంట బేర్ మోహన్ షాంతో అద్వాంటే కావేరి విత్తన గుత్తాధిపత్యం చెలాయిస్తున్న కంపెనీలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం నూతన చట్టాన్ని తీసుకొచ్చిందని ఆ చట్టంలో రైతులకు ఎక్కడ కూడా గ్యారెంటీ లేదని నాణ్యమైన విత్తనాలు మేల్ ఫిమేల్ ఉత్పత్తిలో తేడాలు వస్తే కోర్టు ద్వారా చర్యలు తీసుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతనుండి తప్పుకుంనయని కార్పొరేటు సంస్థలకు గాయాదాక్షణలమీద రైతులను దోచుకునే విధంగా చట్టాలు ఉన్నాయని నూతన చట్టం రద్దు చేయాలని గతంలో సాధించుకున్న విత్తన చట్టం రైతు రక్షణ చట్టాలు అమలు చేయాలని రైతులను మోసం చేస్తున్న విత్తన కంపెనీలను యజమానులకు క్రిమినల్ చట్టాలు అమలు చేసి వారికి పర్యారం కింద కంపెనీల ఆస్తులు జప్తి చేయాలని డిమాండ్ చేసినారు .పాల్గొన్న రైతు సంఘం నాయకులు అఖిలభారత కిసాన్ ఫెడరేషన్ రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య , రాస రాజన్న ,కామ రవి , ముక్కాల మల్లయ్య పాల్గొన్నారు

# మల్లారెడ్డిపేట సర్పంచ్ ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక





గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 20

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామ సర్పంచ్ చీకటి మహేష్ యాదవ్ ఉప సర్పంచ్ మెతుకు బాబు మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని విశ్వసించి ముఖ్యంగా నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి స్థానికులు కావడం స్థానిక సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉండటం వలన వారి ఆధ్వర్యంలోనే అభివృద్ధి జరుగుతుందని ఉద్దేశంతో ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రానున్న రోజులలో గ్రామాల అభివృద్ధికి భారీ ఎత్తున నిధులు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు గ్రామంలోని చారిత్రాత్మక శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తాను పార్టీ లోకి వచ్చిన ప్రతి ఒక్కరినీ గుండెల్లో పెట్టి చూసుకుంటాం అని అన్నారు ఈ కార్యక్రమంలో పర్శ హన్మాండ్లు కొమిరిశెట్టి తిరుపతి తోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉద్యోగం పొందిన సౌజన్యకు సన్మానం

-సన్మానించిన చక్రు తండా గ్రామ సర్పంచ్ సుజాత శంకర్ నాయక్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

గూడూరు మండల కేంద్రం పరిధిలోని చకృతండా గ్రామం లోని ఉపాధ్యాయుడు, టి ఎస్ పి ఆర్ టి యు. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు భూక్యా శారదా -రాంజీ నాయక్ దంపతుల ముద్దుల తనయ కుమారి సౌజన్య గ్రూప్ 3 (సీనియర్ ఆడిటర్ రీజినల్ ఆఫీస్ - హన్మకొండ) ఉద్యోగం సాధించి, ఉద్యోగ బాధ్యతలను చేపట్టిన శుభ సందర్భంగా, చక్రు తండా గ్రామ సర్పంచ్ సుజాత శంకర్, ఉప సర్పంచ్ రాజు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు లక్కం సంజీవ, వార్డు మెంబర్ నునావత్ ఈరు, బీట్ ఆఫీసర్ అజ్మీరా బాలు, ఉపాధ్యాయుడు అజ్మీరా వీరన్న, లకావత్ భద్రు, తదితరులు పాల్గొని శాలువా తో ఘనంగా సత్కరించి అభినందించి, మారుమూల గిరిజన తండాలో జన్మించిన సౌజన్య, పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించి, గూడూరు మండల కేంద్రంలో చక్రుతండ గ్రామపంచాయతీకి ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చినందుకుగాను తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ గా తక్కలపల్లి రవీందర్రావు నియామకం

నర్సంపేట జనవరి 20 తెలంగాణ పత్రిక



బిఆర్ ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ గా తక్కలపల్లి రవీందర్ రావు..బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు...మాజీ ఎంపీపీ, బిఆర్ ఎస్ పార్టీ నేత తక్కల్లపల్లి రవీందర్ రావు ని నియోజకవర్గ కోఆర్డినేటర్ గా. బిఆరచవతీతీచస్ రాష్ట్ర సీనియర్ నేత, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నియమించడం జరిగింది.

# 29వ వార్డులో స్థానిక మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం

హుజురాబాద్ జనవరి 20 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట మున్సిపాలిటీకి చెందిన 29వ వార్డులో స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల యొక్క సన్నాహక సమావేశాన్ని 29 వ వార్డు బిజెపి అధ్యక్షులు గట్టు రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో వార్డుకు విచ్చేసిన వార్డు బిజెపి ఎన్నికల ఇంచార్జ్ బత్తిని నరేష్ గౌడ్ ముఖ్య నాయకులు కార్యకర్తల సమక్షంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బచ్చు శివకుమార్, వంగల రమేష్ ,అయిత రమణయ్య, తేలుకుంట్ల సత్యం, బొజ్జ వేణు,అయిత రాఘవేంద్ర, అయిత సాయి, తేలుకుంట్ల ఆంజనేయులు, నాగపురి రాజేందర్, నాగవెల్లి ప్రేమ్, బత్తిని మహేష్ గౌడ్, అయిత మధు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్

నడిగూడెం జనవరి 20 (తెలంగాణ పత్రిక)



మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ నిర్వాహకులను కోరారు.మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని నర్సరీలో మొక్కల పెంపకంకు సంబంధించిన పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు పెంపకంలో జాగ్రత్తలు పాటించి, అనుకున్న లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీవో రవి నాయక్,ఈసీ శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజ్,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,దున్నా లింగయ్య,దున్నా మనిషా ప్రదీప్,పోలేబోయిన విజయ నాగరాజు,గుండు మహీంద్ర ప్రసాద్,కాసాని గోపినాధ్,షేక్ నాజియా రియాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,పల్లపు శ్రీను,గుండు చిన్న శ్రీను,యలక సంజీవ రెడ్డి,మౌలాన,తరుణ్ రెడ్డి, టిఏ అంజిరెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి కూలీలు లక్ష్మి, అలివేలమ్మ,శ్రీలేఖ,నాగలక్ష్మి, నాగమ్మ పాల్గొన్నారు..

## మైనార్టీ గురుకుల బాలుర పాఠశాల అడ్మిషన్ కరపత్రాలు ఆవిష్కరించిన పోచారం కాసుల.

కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 20.



నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని కోటగిరి మండల కేంద్రంలో తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల అడ్మిషన్ కరపత్రాలను బాన్స్ వాడ ఎమ్మెల్యే కార్యాలయం నందు రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ కలసి పాఠశాల విద్యార్థులు అడ్మిషన్ పొందుటకు కరపత్రాలను పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పొతంగల్ మాజీ సర్పంచ్ వర్ని శంకర్ హంగార్గ మాజీ సర్పంచ్ ఏజాజ్ ఖాన్ పోతంగల్ ఉప సర్పంచ్ గుడ్ సాబ్ కోటగిరి మైనార్టీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ ముబీన్ మైనార్టీ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ ఖాలీక్ వార్డెన్ అయాజ్ కళాశాల సిబ్బంది పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన సుడా చైర్మన్

**- కళ్లున్న కబోదిలు బి ఆర్ ఎస్, బీజేపీ నాయకులు**

కరీంనగర్ టౌన్,జనవరి20(తెలంగాణ పత్రిక)



పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు.రేకుర్తి 20 వ డివిజన్ లో 10 లక్షలతో యుజిడి పైపు లైన్, రోడ్డు ఫార్మేషన్ పనులు ప్రారంభించారు. శాషామహల 37 డివిజన్ లో 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నా బి ఆర్ ఎస్, బీజేపీ నాయకులకు కనిపిస్తలేదని కళ్ళున్న కబోదిల్లా మాట్లాడుతున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే విధంగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఎండి తాజ్,లయక్ ఖాద్రి,అబ్దుల్ రహమాన్,నిహాల్ అహ్మద్ అస్తపురం రమేష్,అస్తపురం తిరుమల,వెన్నంరజితా రెడ్డి,పర్వతం మల్లేశం,జక్కుల మల్లేశం,గంగిపెల్లి సంపత్,ఆవూరి లత,కనక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ బొగ్గుల అరుణ కుమారి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**-బొగ్గుల భాస్కర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి పరామర్శించిన మాజీ ఎంపీ నామ**

తెలంగాణ పత్రిక జనవరి 20 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



బీఆర్ఎస్,పార్టీ మధిర మండల ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి మాతృమూర్తి, జాలిముడి గ్రామ మాజీ సర్పంచ్ బొగ్గుల అరుణ కుమారి మృతి పట్ల బీఆరచవతీతీచస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. ఆమె గ్రామ సర్పంచ్ గా ప్రజలతో ఆత్మీయంగా మమేకం అవటం తో పాటు గ్రామ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఆమె కుమారుడు, బీఆరచవతీతీచస్ పార్టీ మధిర మండల ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకోని పరామర్శించారు. ఆమె ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పార్టీ బలోపేతానికి సమిష్టి కృషి అవసరం: ఎంపీ రఘునందన్ రావు



పటాన్చెరు నియోజకవర్గం జనవరి 20 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు. ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని ఐనోల్ గ్రామంలో నిర్వహించిన జాతరలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో బీజేపీ నాయకులు శివారెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీజేపీ పార్టీ కార్యాలయాన్ని ఎంపీ రఘునందన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో పలువురు యువకులు బీజేపీ పార్టీలో చేరారు. తదుపరి నిర్వహించిన సమావేశంలో ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీజేపీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట మున్సిపాలిటీ అభివృద్ధికి మరో కీలక అధ్యాయం

**-ఒక్కరోజులోనే విద్య--క్రీడలు--మౌలిక వసతులు--మహిళా సంక్షేమానికి పెద్దపీట**
**-అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ విస్తృత పర్యటన**

అశ్వారావుపేట ఆర్ సి, జనవరి 20, తెలంగాణ పత్రిక.





ప్రజల సంక్షేమమే, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం అశ్వారావుపేట నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. విద్య, క్రీడలు, గిరిజన సంక్షేమం, మౌలిక వసతుల విస్తరణ, మహిళా అభ్యున్నతి వంటి విభాగాల్లో ఒకే రోజులో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి ప్రజల మన్ననలు పొందారు. ఈ పర్యటన ప్రజలతో మమేకమై పాలన చేయాలన్న ఎమ్మెల్యే ఆలోచనకు ప్రతిరూపంగా నిలిచింది. అభివృద్ధి అంటే ప్రకటనలు కాదూ నేల మీద కనిపించే పనులేనని మరోసారి నిరూపించారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి నింపిన సీఎం కప్ ప్రారంభోత్సవం గండుగులపల్లి జెడ్పీ హైస్కూల్లో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఉన్నప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులు ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. క్రీడలు ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని చెప్పారు. పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను అభినందిస్తూ విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

**గిరిజన విద్యకు భరోసా -- రూ.2.40 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

అంకంపాలెం గిరిజన ఆశ్రమ పాఠశాల వద్ద రూ.2 కోట్ల 40 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ పనులలో రూ.1 కోటి 60 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణం, రూ.80 లక్షలతో ఉపాధ్యాయుల కోసం స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణం ఉన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె అది నారాయణ మాట్లాడుతూ, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని స్పష్టం చేశారు. మౌలిక వసతుల లేమి వల్ల ఏ గిరిజన బిడ్డ కూడా చదువుకు దూరం కాకూడదన్నదే తమ సంకల్పమని అన్నారు. ఆశ్రమ పాఠశాలలు అన్ని సదుపాయాలతో ఆదర్శంగా నిలవాలన్న దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

**అశ్వారావుపేట మున్సిపాలిటీలో అభివృద్ధి హోరు -- రోడ్లకు శ్రీకారం**

తదుపరి అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని పేటమాలపల్లి, పేరాయిగూడెం, దొంతికుంట ప్రాంతాల్లో ఎమ్మెల్యే జారె అది నారాయణ పర్యటించారు. మధ్యాహ్నం దొంతికుంటలో రూ.84 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. గ్రామాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడితేనే ఆర్థిక అభివృద్ధి వేగవంతమవుతుందని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డు అభివృద్ధి చెందేలా సమానంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.

**మహిళల సంక్షేమానికి పెద్దపీట -- చీరల పంపిణీ**

రోడ్ల ప్రారంభోత్సవంతో పాటు మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళల గౌరవం, ఆర్థిక భద్రత, సామాజిక స్థితిగతులు మెరుగుపడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మహిళలు స్వావలంబనతో ముందుకు సాగితేనే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళలు ఈ కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రజలతో నేరుగా మమేకమైన ఎమ్మెల్యే**

పర్యటనంతా ప్రజలతో నేరుగా మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే , అక్కడికక్కడే అధికారులకు సూచనలు ఇచ్చారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎక్కడా రాజీ పడవద్దని, ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా అధ్యక్షులు, యూత్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, బి సి, ఎస్ సి, ఎస్ టి సెల్ నాయకులు, సేవాదళ్ ప్రతినిధులు, సోషల్ మీడియా కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిసిఆర్ డైరీ, పోస్టర్‌ను ఆవిష్కరించిన అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి

కామారెడ్డి, జనవరి 20 ( తెలంగాణ పత్రిక టౌన్ ప్రతినిధి )




ప్రజల హక్కుల రక్షణ కోసం, సామాజిక సేవలో ముందుంటున్న కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ స్వచ్ఛంద సంస్థ రూపొందించిన నూతన సంవత్సర డైరీ మరియు పోస్టర్?ను కామారెడ్డి అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంస్థ నార్త్ జోన్ ఇంచార్జి కరీమొద్దీన్ మాట్లాడుతూ.. సమాజంలో సామాన్యులకు చట్టాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా సీసీర్ పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యంగా సమాచార హక్కు చట్టం పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వారు తమ హక్కులను ఎలా వినియోగించుకోవాలో వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. కేవలం హక్కుల కోసమే కాకుండా, వివిధ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా బాధితులకు అండగా నిలుస్తున్నామని అడిషనల్ ఎస్పీకి వివరించారు.ఈ కార్యక్రమంలో సీసీర్ జిల్లా ఇంచార్జి శ్రావణ్, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ భాస్కర్, సభ్యులు శమీర్, రామకృష్ణ, రెహమాన్, రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ సంస్థ సభ్యులను అభినందిస్తూ, సామాజిక బాధ్యతతో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

## సంగారెడ్డి ఆర్టీసీ ఆర్‌యం కార్యాలయం ముందు ధర్నా

సంగారెడ్డి జనవరి 20 తెలంగాణ పత్రిక..



సంగారెడ్డి ఆర్టీసీ సమస్యల పరిష్కారం కొరకు ఆర్టిసి విశ్రాంత ఉద్యోగులు మంగళవారం ఆర్టిసి ఆర్‌యం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఆర్టిసి విశ్రాంత వధువులకు ఇవ్వవలసిన జీతభత్యాలు మరియు విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ పనులను సమకూర్చడంలో ఆర్టీసీ సిబ్బంది వెనుకడుగు వేయడంతో ఉద్యోగులు సమ్మెకు దిగడం జరిగినది ఇలాంటి అప్పుడు ఉద్యోగులు దిగిపోయే సమయం వచ్చిందని డిపోలకు తెలవదా గవర్నమెంట్ తెలవదా తెలుసుకొని ఉద్యోగస్తులను రిటర్మెంట్ నుంచి తీసివేయాలి ఏదీ తెలియకుండా తీసివేసేయ్ ఉద్యోగులకు ఇచ్చే జీతభత్యాలు ఇవ్వకుండా పోతే ఎలా బ్రతకాలి అనే ఆలోచనలో పడ్డారు. ముసలితనం వచ్చిన ఉద్యోగస్తులు 60 ఏళ్లు వచ్చినప్పటికీ ఏ పని చేస్తారు వచ్చే పెన్షన్ గాని వచ్చే జీతభత్యాలు గానీ వారికి ఇస్తే వారి బతుకు వారు పోతారు. కానీ అలాంటి విషయాలు జరగకుండా ఏదో జరుగుతుంది డిపోలో అని విశ్రాంత ఉద్యోగులు ఆర్టీసీ ఆరచవతీతీచం విజయభాస్కర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మురళీధర్, రీజినల్ అధ్యక్షుడు పీరయ్య రీజినల్ చైర్మన్ పిఎస్ నారాయణ,, డిపో అధ్యక్షుడు జానీమియా, డిపో కార్యదర్శి నాగేశ్వర్ పాల్గొన్నారు, డిపో కార్యదర్శి విశ్రేంద్ర ఉద్యోగుల పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని వారు కోరారు. ఇందులో అధ్యక్షుడు వీరయ్య మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు ఇవ్వవలసిన వితభత్యాలు కానీ ఏమి ఉన్నవారికి ఇవ్వాల్సిందిగా కోరారు. ఇన్ని సంవత్సరాలు అంటే ఒక ఒక ఉద్యోగస్తుడు 40 నుండి 35 సంవత్సరాలు పనిచేసిన వారికి ఇవ్వవలసిన పద్యాలు ఇవ్వకపోతే ధర్నా చేసే అవకాశం ఉందని తెలిపారు. ఇలాంటి అప్పుడు పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు.

# బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో మాట్లాడినటువంటి మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి ఎద్దేవా చేశారు**

నల్లబెల్లి జనవరి 20 తెలంగాణ పత్రిక



నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి విమర్శించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ,నల్గొండ రంగారెడ్డి జిల్లాలకు పరిమితమైన నయిం నేర సామ్రాజ్యాన్ని నల్లబెల్లి మండలానికి పరిచయం చేసిన నీచ సంస్కృతి మీది. మున్సిపాలిటీలు కార్పొరేషన్ లకు పరిమితమైన భూ కబ్జాలను నల్లబెల్లి గ్రామం వరకు తీసుకొచ్చిన ఘనత మీది .అధికారులను భయభ్రాంతులకు గురిచేసి సర్వే నెంబర్లు మార్చి ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న చరిత్ర మీది .కాంగ్రెస్ పార్టీ చేసే పోరాటం ప్రభుత్వ ఆస్తులను కాపాడి నల్లబెల్లి గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా వినియోగించాలని చేస్తుంది నల్లబెల్లి గ్రామ భూ బకాసురుల చేతిలో మోసపోయిన సామాన్యుడికి అండగా ఉండే విధంగా కాంగ్రెస్ పార్టీ పోరాడుతుంటే సామాన్యులను ముంచిన దొంగల్ని కాపాడే ప్రయత్నం పెద్ది సుదర్శన్ రెడ్డి నాయకత్వంలోని బిఆర్ ఎస్ పార్టీ పనిచేయడం సిగ్గుచేటు .ఇప్పటికైనా పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ ఆస్తులను కాపాడటానికి మద్దతుగా ఉంటారా ?లేక భూకబ్జాదారులకు వత్తాసు పలుకుతారా ?అనే విషయాన్ని నల్లబెల్లి గ్రామ ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మీ మీద ఉంది ఇప్పటికైనా మీరు స్పందించి భూకబ్జాదారుల చెర నుంచి ప్రభుత్వ ఆస్తులను విముక్తి కల్పించే పోరాటానికి అండగా ఉండి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి అమాయక ప్రజలకు ఎస్సారెస్పీ భూములను అమ్మిన దొంగలకు శిక్ష పడేవిధంగా చొరవ తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన మిమ్మల్ని డిమాండ్ చేస్తున్నాం పోరాట నాయకుడిని అని పదేపదే చెప్పుకునే మీరు మీ యొక్క పోరాట పటిమని ప్రదర్శించి నల్లబెల్లిలోని భూ కబ్జాదారుల చేతిలో ఉన్న ప్రభుత్వ ఆస్తులను విముక్తి చేయు పోరాటానికి ముందుకు వచ్చి మీ పోరాట నైపుణ్యాన్ని మరోసారి నిరూపించుకోవాలని గుర్తు చేస్తున్నాం ఈ పత్రిక సమావేశంలో మాలోతు ప్రతాప్ సింగ్ ,మాలోతు చరణ్ సింగ్ ,దుంపల ఇంద్రారెడ్డి ,పెంతల కొమురా రెడ్డి నల్లబెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్ వార్డు సభ్యులు మాసంపెల్లి అఖిల్ .మామిడి వేణు గ్రామ నాయకులు బత్తిని మల్లయ్య ,త్యాగరాజు,కోల లింగయ్య, వైనాల సారయ్య,కొండి అశోక్,కన్నెబొయిన సురేష్,కోడూరి సిద్దు,పొడిటి పవన్, బ్రహ్మ తేజ, బాబు రావు,రాజు,శ్రీనివాస్, పాల్గొన్నారు

## సాలంపాడు నూతన గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన

-ప్రభుత్వ సలహాదారుడు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేశారు

తెలంగాణ పత్రిక బోధన్ మండలం జనవరి 20.





నిజాంబాద్ జిల్లా సాలూరు మండలంలోని శాలంపాడు గ్రామపంచాయతీ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేయించుకున్నారు. సాలంపాడు గ్రామ సర్పంచ్ శీలం నర్మదా సంతోష్ రెడ్డి ఈ యొక్క భవన ప్రారంభోత్సవం ఎమ్మెల్యే గారితో చేయించడం చాలా ఆనందంగా ఉందని మరియు ఎమ్మెల్యేను సర్పంచ్ గారు గజమాలవేసి సత్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బీన్ ఉందన్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగేశ్వరరావు చుట్టుపక్కల గ్రామాల సర్పంచులు ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొని శీలం నర్మదా సంతోష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వార్డ్ మెంబర్లు కూడా శాలువాతో సన్మానం చేయడం జరిగింది తన గ్రామంలో ఉన్న సీసీ రోడ్డు సమస్యను ఎమ్మెల్యేకు తెలియజేయగా ఆ యొక్క సిసి రోడ్డుకు పనికి 6. లక్షల రూపాయలు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది అలాగే కరెంటు షాట్ తగిలి చనిపోయిన పెంటకుర్ద్ గ్రామానికి చెందిన యువకుడు చనిపోవడం జరిగింది ఆయన సతీమణికి ఆరు లక్షల చెక్కు ఇవ్వడం జరిగింది ఎమ్మెల్యే గారు అలాగే అనంతరం. ఎంఆరచవతీతీచ శశిభూషణ్ గారి చేతుల మీదుగా10. కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే గారు పంచడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది

## మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన...

-బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కల్లపల్లి రవీందర్రావు

నర్సంపేట జనవరి 20 తెలంగాణ పత్రిక



బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు , మాజీ శాసనసభ్యులు, నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్ రెడ్డి సహకారంతో నన్ను నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్గా నియమించినందుకు వారికి నా ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అలాగే నర్సంపేట నియోజకవర్గ బిఆరచవతీతీచస్ పార్టీ కుటుంబ సభ్యులకు, నాయకులకు కార్యకర్తలకు, నా యొక్క హృదయపూర్వక కృతజ్ఞతలు..తక్కల్లపల్లి రవీందర్ రావు బిఆర్ ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్,

# సిట్ విచారణకు హాజరయ్యే ముందు హరీష్ రావు తో కలిసి మీడియా సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ ప్రతినిధి జనవరి 20(తెలంగాణ పత్రిక)



సిట్ విచారణకు హాజరయ్యే ముందు తెలంగాణ భవన్ లో మాజి మంత్రివర్యులు శాసనసభపక్ష ఉప నేత (డిప్యూటీ ఫ్లోర్ లీడర్) తన్నీరు హరీష్ రావు మీడియాతో మాట్లాడటం జరిగింది పాల్గొన్న మాజి మంత్రి వర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎమ్మెల్యే లు మాణిక్ రావు కౌశిక్ రెడ్డి ఇతర నేతలు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ

-బిడ్డా నువ్వు ఎన్ని నోటీసులు పంపినా, ఎన్ని విచారణలకు పిలిచినా నిన్ను విడిచి పెట్టేది లేదు రేవంత్ రెడ్డి

-ఎన్నికల ముందు అటెన్షన్ డైవర్షన్ కోసం చిల్లర రాజకీయాలు చేస్తున్నావు

-మాకు న్యాయ వ్యవస్థ మీద నమ్మకం ఉంది. మేం తప్పు చేయలేదు

-రాత్రి 9 గంటలకు నోటీసు ఇచ్చినా నేను సిద్దిపేట నుంచి వచ్చి హాజరవుతున్నా

-ధైర్యంగా వెళ్తున్నాం అడిగిన వాటికి బాజాప్తా సమాధానం చెబుతాం

-ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆల్రెడీ సుప్రీం కోర్టు చెంపచెల్లు మనేలా సమాధానం చెప్పింది

-నువ్వు ఎన్ని జిమ్మిక్కులు చేసినా నిన్ను వదిలి పెట్టం. నీ కుంభకోణాలు బయట పెడుతూనే ఉంటం.

-కేసీఆర్ నాయకత్వంలో రాటు దేలిన కార్యకర్తలం. ఉద్యమకారులం

-ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కేసులు పెట్టినా వదిలి పెట్టం. ప్రజల కోసం, రాష్ట్రం కోసం మా పోరాటం జరుపుతూనే ఉంటాం

-ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసే దాకా వెంటపడుతూనే ఉంటం

-మున్సిపల్ ఎన్నికల వేళ డ్రామాలు. రెండేళ్లలో నువ్వు ఈ కేసులో చేసింది ఏముంది

-ఇంకా ఎన్ని రోజులు ఈ సీరియల్ నడుపుతావు

-ఇప్పటికే కాళేశ్వరం పేరుతో శ్వేతపత్రాలు అన్నవు, విచారణ అన్నవు, కమిషన్ అన్నవు

-చిల్లర రాజకీయాలు బంద్ పెట్టు

-ప్రజలకు కావాల్సింది రైతు బందు, పింఛన్, ఉద్యోగాలు, ఫీజు రీయింబర్స్ మెంట్, తులం బంగారం

-ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయి, నామీద కేసులు పెడితే, అటెన్షన్ డైవర్ట్ చేస్తే తప్పించుకోలేవు

-ఇంకా గట్టిగా నిలదీస్తం. మున్సిపల్ ఎన్నికల ఎజెండా నీ ఆరు గ్యారెంటీలు, నీ 420 హామీలు, రెండు లక్షల ఉద్యోగాలు

-మున్సిపల్ ఎన్నికల్లో నైతికంగా దెబ్బ తీసే ప్రయత్నాలు సక్సెస్ కావు. నీ కేసులకు బిఆర్ ఎస్ బయపడదు

-వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో నీకు ప్రజలకు దిమ్మదిరిగే విధంగా జవాబు చెబుతారు చూస్కో రేవంత్ రెడ్డి అని అన్నారు

## రంజాన్ మాసంలో ముస్లింల ప్రార్థనల కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి:



నిర్మల్ మండల్ తెలంగాణ పత్రిక జానెవరి 20

మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రంజాన్ మాసంలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులు, ముస్లిం మత పెద్దలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రంజాన్ నెలలో మసీదుల దగ్గర నిరంతరం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. మసీదుల దగ్గర ప్రార్థనా సమయాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. మసీదుల పరిసర ప్రాంతాల్లో అవసరమైన చోట రోడ్లకు మరమ్మత్తులు చేయాలని, పార్కింగ్ సమస్యలు ఏర్పడకుండా చూడాలన్నారు. మసీదులలో ఎప్పుడూ త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రార్థనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలకు ఏవైనా సమస్యలు ఎదురైతే అధికారులు త్వరితగతిన స్పందించి, వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. మసీదుల పరిసర ప్రాంతాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వాటి వివరాలు తెలిపేందుకు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేస్తామని, దీని ద్వారా సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. రంజాన్ పండుగనాడు అన్ని ఈద్గాలలో ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈద్గాలలో త్రాగునీరు, షామియానాలు, ఇతర ఏర్పాట్లను చేయాలన్నారు. పిచ్చి మొక్కలు, పొదలు తొలగించి, ఈద్గా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అన్ని మతాల పండుగలను సహోదర భావంతో జరుపుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ , మైనారిటీ అధికారి మోహన్ సింగ్, ఆర్డీవో రత్నకళ్యాణి, ముస్లిం మత పెద్దలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయ క్యాలెండర్ ఆవిష్కరణ

-ఆవిష్కరించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-





మహబూబాబాద్ జిల్లా, టి డబ్ల్యు టి యు. జిల్లా అధ్యక్షుడు గుగులోతు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో, మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ చేతుల మీదుగా, గిరిజన సంక్షేమ శాఖఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. తదానంతరంఉపాధ్యాయులసమస్యలపైమెమోరాండం ఎమ్మెల్యేకు అందజేశారు. అందుకు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటి డైరెక్టర్ దేసిరామ్ నాయక్ చేతుల మీదుగా కూడా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు జె.శంకర్,జి.హరినాయక్, బి.సదర్,పి.సమ్మయ్య, డి. స్వామి.రాష్ట్ర బాధ్యులు జె. కిషన్, బి.పూల్ సింగ్, పి. రమేష్, బి. వెంకన్న. గూడూరు మండల బాధ్యులు జి.క్రిష్ణ,ఎ.కిషన్,జి.క్రిష్ణమూర్తి,తదితరులుపాల్గొన్నారు

## జహీరాబాద్ మండల తహశీల్దార్ పీ దశరథ్ మున్సిపల్ కమిషనర్ పదవికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ

జహీరాబాద్ ప్రతినిధి జనవరి 20(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ మండల తహశీల్దార్ కు అదనపు బాధ్యతలు మున్సిపల్ కమిషనర్ గా నిర్వహిస్తున్నందుకు జహీరాబాద్ బీసీ జేఏసీ కమిటీ తరపున కృతజ్ఞతలు ధన్యవాదాలు పీ దశరత్ను మున్సిపల్ కమిషనర్ పదవికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 19 నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు కమిషనర్ కే. సత్య ప్రణవ్ శిక్షణా కార్యక్రమానికి హాజరవుతున్నందున తహసీల్దార్ కు కమిషనర్ బాధ్యతలు అప్పగించారు. ఇదిలా ఉండగా గ్రూప్-1 నుంచి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టడంతోనే ఎన్నికలొచ్చాయి. ఎన్నికల నిర్వహణపై అవగాహన లేని కారణంగా కలెక్టర్ ఆదేశాలతో కొంతకాలంగా తహసీల్దార్ ఎన్నికల విధులను పర్యవేక్షిస్తున్న సదరు తహసీల్దార్ ప్రస్తుతం పూర్తి బాధ్యతలు చేపట్టారు. బీసీ జేఏసీ జహీరాబాద్ తాలూకా కమిటీ అధ్యక్షులు కొండాపురం నరసింహులు బీసీ జెఏసి చైర్మన్ పెద్ద గొల్ల నారాయణ ఉపాధ్యక్షులు విశ్వనాథ్ యాదవ్ మోహమ్మద్ ఇమ్రాన్ వడ్డె శేఖర్ శంకర్ సాగర్ మాదినం శివప్రసాద్ తరపున శుభాకాంక్షలు తెలిపారు

## చికిత్స పొందుతున్న దోమ్మటి అంకూస్ కు ఆక్సిజన్ కన్జర్వేటర్ అందజేత

-ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గుణ సాగర్ నేత..





వీణవంక ప్రతినిధి, జనవరి 20 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు దొమ్మటి అంకూస్ గౌడ్ 82 అనారోగ్యం కారణంగా హాస్పిటల్ చికిత్స పొందుతూ ఆక్సిజన్ కన్జర్వేటర్ అవసరం ఉండగా ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ను సంప్రదించగా ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అన్న సహకారం తో అతనికి ఆక్సిజన్ కన్జర్వేటర్ ను అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత, దొమ్మటి రాజమల్లు గౌడ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురం పంచాయతీలో ఏళ్ల నాటి బోరు సమస్యకు పరిష్కారం

-ప్రజాసేవలో ముందడుగు వేస్తున్న సర్పంచ్ మడకం కుమారి--ఆంధ్రయ్య

అశ్వారావుపేట ఆర్ సి , జనవరి 20, తెలంగాణ పత్రిక.



అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామ పంచాయతీ పరిధిలో గత అనేక సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న హ్యాండ్?పంపు సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ మడకం కుమారి--ఆంధ్రయ్య గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం కాటం రామకృష్ణ వీధిలో మొరాయించిన బోరు పంపును ఆమె స్వయంగా పర్యవేక్షించి మరమ్మతులు చేయించారు. దీంతో స్థానికులకు తాగునీటి ఇబ్బందులు తొలగినట్లు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. తనది--మనది అనే తేడా లేకుండా పంచాయతీ సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తూ, గ్రామంలోని ప్రతి సమస్యపై స్పందిస్తున్న సర్పంచ్ తీరు ప్రజల మన్ననలను పొందుతోంది. ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని ఈ సందర్భంగా సర్పంచ్ మడకం కుమారి--ఆంధ్రయ్య భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేశ్వరీ, పంచాయతీ సిబ్బంది, నాయకులు పరిటాల సందీప్ కుమార్, సవరం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది

-బ్రేక్ ఫెయిల్ కావడంతో టవేరా కారు అదుపు తప్పి కల్వర్ట్ వద్ద బోల్తా పడింది.

జనవరి 20 ( తెలంగాణ పత్రిక).



ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న 14 మందికి గాయాలు కాగా, అందులో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి, మిగిలిన వారిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు హైదరాబాద్ కు చెందినవారు వేములవాడ దర్శనం అనంతరం కొండగట్టు దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

## గంజివాగు హైలెవల్ బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 20, తెలంగాణ పత్రిక

బోయినపల్లి మండలం స్థంభంపల్లి గ్రామంలోని గంజివాగు హైలెవల్ బ్రిడ్జి పనులను చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**పనుల పట్ల సంతృప్తి**

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పనులను పరిశీలించి, పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

## సీఎంఆర్ లక్ష్యం గడువులోగా పూర్తి చేయాలి

-రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 20, తెలంగాణ పత్రిక



సీఎంఆర్ లక్ష్యం గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు.ఖరీఫ్ సీజన్ 2024--25కు సంబంధించి సీఎంఆర్ డెలివరీకి చివరి తేదీ 16-02-2026, రబీ సీజన్ 2024--25కు సంబంధించిన డెలివరీకి చివరి తేదీ 28-02-2026గా నిర్ణయించినట్లు తెలిపారు.సీఎంఆర్ లక్ష్యంపై జిల్లాలోని రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలోని రైస్ మిల్లర్లందరూ వారికి కేటాయించిన ధాన్యాన్ని సీఎంఆర్ అందజేయాలని ఆదేశించారు.అనంతరం జిల్లాలోని మిల్లుల వారిగా ఇచ్చిన లక్ష్యం వారు పూర్తి చేసిన ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. ఇప్పటివరకు సీఎంఆర్ ఇవ్వడంలో వెనుకబడిన మిల్లులను గుర్తించి వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని, ఆయా మిల్లులను తనిఖీ చేయాలని అధికారులు ఆదేశించారు. రైస్ మిల్లర్లు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని రైస్ మిల్ యజమానులందరూ సమన్వయంతో ప్రభుత్వం అందించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని వివరించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్, డీఎం రజిత, రైస్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## మొద్దులమాడ ల్లో ఉత్సాహంగా సీఎం కప్.

-వాలీబాల్ కిట్లను పంపిణీ చేసిన సర్పంచ్.

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 20, తెలంగాణ పత్రిక.



అశ్వరావుపేట నియోజకవర్గం, ముద్దులమడ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సీఎం కప్ క్రీడా పోటీలను సర్పంచ్ పందు రెడ్డి మంగళవారం ప్రారంభించారు, తదుపరి ఆయన క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతంలోని యువతలో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయటానికి ప్రభుత్వం ఈ పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. యువత ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, యువత, క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత క్యాన్సర్ కంటి పరీక్ష శిబిరాలు

-గుమ్మడి ఫౌండేషన్ శౌరిస్ రాజ్ అనాధ ఆశ్రమం వారి ఆధ్వర్యంలో..

కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 20.





కోటగిరి మండలం లోని క్లాస్ పూర్ గుమ్మడి సుచిత్ర శ్రీధర్ దంపతులకు చెందిన మిస్ రాజ్ ఆశ్రమంలో బసవతారక ఆస్పత్రి బోధన్ లైన్స్ క్లబ్ ఆఫ్ ఇంట్రెస్ట్ నేషనల్ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో డాక్టర్ల చేత ఉచితంగా స్త్రీలకు పురుషులకు పరీక్షలను నిర్వహించారు ఈ సందర్భంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ వారు మాట్లాడుతూ..... స్త్రీలకు పురుషులకు బాడీ అవయవాలను పరీక్షలు నిర్వహించి క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షలు నిర్వహించినప్పుడు క్యాన్సర్ లోపం కనిపించిన వారికి ఆస్పటల్ కు రిఫర్ చేస్తామన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఐస్మాన్ కార్డు ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేయబడుతుందన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా హెచ్ పి వి వ్యాక్సినేషన్ బోనఫైడ్ ఆధార్ కార్డ్ ద్వారా హాస్పటల్ నందు ఉచితంగా పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు.. లైన్స్ కంటి ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ కంటి పరీక్షలు నిర్వహించి కంటి లోపాన్ని గుర్తించి మోతిబిందు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల రుద్రూర్ విద్యార్థిని విద్యార్థులు జాతీయ సేవా పథకం కళాశాల అసోసియేషన్ డీన్ డాక్టర్ వెంకట్ రెడ్డి శివకుమార్ ఎనచవతీతీచసచవతీతీచస్ ఇంచార్జ్ డాక్టర్ సాయి ప్రసాద్ ఈ ఆశ్రమంలోని వైద్య శిబిరం నిర్వహించే సమయంలో ఉచితంగా సేవలను కంటి ఆసుపత్రి వారికి బసవత్వారకం ఆసుపత్రి సిబ్బందికి అందుబాటులో ఉంటూ సేవలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుచిత్ర శ్రీధర్ ఎక్లాస్ పూర్ సర్పంచ్ సంజీవ్ పటేల్ ఎక్లాస్పూర్ క్యాంప్ సర్పంచ్ సీతాకుమారి శ్రీహరి రంగదాసు చౌదరి ఉప సర్పంచ్ కర్రెవార్ శ్రీకాంత్ వివిధ గ్రామాల సర్పంచ్ లు నిరడి మధు తదితరులు పాల్గొన్నారు.

# సెకండ్ ఏ ఎన్ ఎం లను రెగ్యులర్ చేయాలి

-ఎంపిహెచం ఫలితాలను విడుదల చేయాలి.

-తెలంగాణ సెకండ్ ఏ ఎన్ ఎంల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మధురిమ మంత్రి అడ్లూరి కి వినతి.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 20



గత 18 ఏళ్లుగా వైద్య, ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పనిచేస్తున్న సెకండ్ ఏ ఎన్ ఎం ల ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలనీ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఉద్యోగులు వినతిపత్రం సమర్పించారు.చాలి చాలని జీతాలతో వైద్య,ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న మా జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేశారు.జగిత్యాలలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి లక్ష్మణ్ కుమార్ కు తెలంగాణ సెకండ్ ఏ ఎన్ ఎంల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు గాండ్ల మధురిమతో పలువురు కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా మధురిమ మాట్లాడుతూ తెలంగాణ మెడికల్, హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ పరిధిలో గత 13 నెలల క్రితం **ఎంపిహెచం** మహిళా ఉద్యోగాల కోసం నిర్వహించిన పరీక్ష ఫలితాలను ప్రభుత్వం విడుదల చేసి ఉద్యోగాలను భర్తీచేసి 6 వేల మంది కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ లో పని చేస్తున్న సెకండ్ ఏఎనచవతీతీచం లను ఆదుకోవాలన్నారు. ఉద్యోగాల్లో మరణించిన సెకండ్ **ఎంపిహెచం**ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మంత్రిని కోరారు. ప్రజలకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న సెకండ్ ఏ ఎన్ ఎం ల సమస్యలు పరిష్కరించాలని, అది కాంగ్రెస్ ప్రభుత్వశీ ద్వారానే అవుతుందనే నమ్మకం ఉందని చెబుతూ ప్రభుత్వం మాపై శ్రద్ధ వహించి కోర్కెలు తీర్చాలని మధురిమ కోరారు.మంత్రి లక్ష్మణ్ కుమార్ ను కలిసినవారిలో మధురిమతో పాటు రజిత భాయి, శారద, రజిత, సౌజన్య, యమున, సరోజ, శిరీష, శైలజ, జయప్రద, జ్యోతి, ఉజ్వల, శ్రవంతి, మహేశ్వరి, మధులత, ఎలిజబెత,మేరీ, సుమలత, చిలుకమ్మ తదితరులున్నారు.

# 235 కోట్లతో ఆసుపత్రి భవనానికి భూమి పూజ చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్

-పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 20






జగిత్యాల జిల్లాలో అందుబాటులోకి రానున్న అన్ని రకాల ఆధునిక వైద్య సేవలు. మెడికల్ కళాశాల, క్రిటికల్ కేర్ యూనిట్, మెడిసిన్ స్టోర్, 450 పడకల ఆస్పత్రి ఏర్పాటుతో మెడికల్ హబ్ గా మారనుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.235 కోట్లతో నిర్మించనున్న 450 పడకల ఆస్పత్రి భవనాలకు మరియు క్రిటికల్ కేర్ భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి మంగళవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో మాతా,శిశు ఆరోగ్య కేంద్రం, మెడికల్ కళాశాల దగ్గర 235 కోట్లతో 450 పడకల ఆస్పత్రిని నిర్మించుకోబోతున్నామని అన్నారు. అలాగే 23.5 కోట్లతో నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్, 3 కోట్లతో ఏర్పాటు చేసిన సెంట్రల్ మెడిసిన్ స్టోర్లను ప్రారంభించుకున్నట్లు తెలిపారు. జగిత్యాల జిల్లా ప్రజలతో పాటు చుట్టు పక్క జిల్లాలకు చెందిన ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి రానుందని అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారికి క్రిటికల్ కేర్ ఏర్పాటుతో అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు.క్రిటికల్ కేర్, నూతన ఆస్పత్రి జిల్లాలోని 20 మండలాలు, ఐదు మున్సిపాలిటీల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో జిల్లా కేంద్రంలో విద్య, వైద్యానికి అత్యధిక నిధులు మంజూరయ్యాయని తెలిపారు. క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభంతో డయాలసిస్, అత్యవసర ప్రసూతి శస్త్ర చికిత్సలు, మూడు ఆపరే షన్ థియేటర్లు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. జగిత్యాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, జగిత్యాల ను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.రానున్న బడ్జెట్ సమావేశాల్లో జగిత్యాల జిల్లాకు ప్రత్యేక మెడికల్ బిల్లు పెట్టే విధంగా కృషి చేస్తానని తెలిపారు.జిల్లా వైద్యశాలకు కావాల్సిన పరికరాలు,బడ్జెట్ పరంగా అన్నివిధాలా జిల్లా మంత్రి గా కృషి చేస్తానని తెలిపారు. అన్నిరకాల వసతులు డాక్టర్లకు కావాల్సిన సౌకర్యాలు, ఫ్యాకల్టీ పరంగా, పరికరాల పరంగా, అన్నిరకాల సదుపాయాల గురించి రేపు రానున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. జిల్లాలోని ప్రయివేట్ హాస్పిటల్స్ కు ధీటుగా మన జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లో అన్నిరకాల వసతులు,పరికరాలు, అనుభవజ్ఞులైన డాక్టర్స్ అందుబాటులో ఉన్నారు. ప్రాణాలను కాపాడే గొప్ప అవకాశం వైద్యుల కి మాత్రమే ఉన్నదని జిల్లా ప్రాంత ప్రజలకు గొప్ప వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. జిల్లాలోని పేద ప్రజలకు ఆర్థికంగా వెనుకబడిన వారికి జగిత్యాల ప్రాంతంలో క్రిటికల్ కేర్ హాస్పిటల్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆక్సిజన్ వెంటిలేటర్ ఇతర సదుపాయాలు ఉన్నాయని తెలిపారు.జిల్లా అభివృద్ధికి వందల కోట్ల నిధుల మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రికి, మంత్రులకు జగిత్యాల జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ నాలుగు వైపుల రహదారి తో రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా 450పడకల ఆసుపత్రి జగిత్యాల లో నిర్మాణం, క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభోత్సవం చేయటం జరిగిందని అన్నారు. తద్వారా రోడ్డు ప్రమాద,అత్యవసర ప్రసూతి బాధితులకు చాలా ఉపయోగం అని తెలిపారు. ఎనచవతీతీచంసి గైడ్ లైన్ ప్రకారం మెడికల్ కాలేజీ కి150 పడకల ఆసుపత్రి ఉండాలని అన్నారు. 150పడకల ఆసుపత్రి ఉండడం తో 450 పడకల ఆసుపత్రి జగిత్యాల కు వచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి మంత్రులు కృషితో నూతన ఆసుపత్రి నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగిందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ చొరవతో 40 కోట్ల నిధులు మంజూరు తో మెడికల్ కాలేజీ పనులు త్వరిత గతిన జరుగుతున్నాయని తెలిపారు. మెడికల్ కళాశాల కు అవసరమైన వైద్యులు నర్సింగ్ స్టాఫ్ కు ప్రభుత్వం ద్వారా గతంలోనే అనుమతులు పొందడం జరిగిందని తెలిపారు. గుండె నరాలు ప్లాస్టిక్ సర్జరీ ఇలా సూపర్ స్పెషాలిటీ వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నారని అన్నారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ తీసుకుని జగిత్యాలకు అంబులెన్స్,ఎంఆరచవతీతీచ స్కాన్,వైద్య విద్యార్థులకు గ్రామాల్లో వైద్య సేవలు గాను 3 బస్సు లు అవసరం ఉంటుంది అని మార్చురి వ్యాన్ కూడా అవసరం ఉందని వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రం లోనే అత్యధికంగా 16 పల్లె దవాఖాన లు జగిత్యాలకు మంజూరు అయ్యాయని తెలిపారు. 5 వేల ఇండ్లు కు ఒక బస్తీ దవాఖాన అవసరం ఉందని మంజూరు చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమం లో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మెడికల్ ప్రిన్సిపాల్ సునీల్ కుమార్, డి.ఎం.ఎచ్.వో సుజాత, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, వైద్య విద్యార్థులు, ఆశ వర్కర్లు, మరియు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ప్రభుత్వ వసతి గృహం లో ఉండే విద్యార్థులు జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాల

సంగారెడ్డి జనవరి 20 తెలంగాణ పత్రిక న్యూస్..

"న్యూ ల్యాండ్ "ఫౌండేషన్ కంపెనీ సెక్రటరీ మేడం శారద గారు ఆకాంక్షించారు "న్యూ ల్యాండ్ "ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి లోని ప్రభుత్వ బాలుర వసతి గృహం ఆనంద నిలయం విద్యార్థులకు బ్లాంకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవి ప్రతాప్ సింగ్ జనరల్ మేనేజర్ పేద విద్యార్థులకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు శ్రీ ఎ.అఖిలేష్ రెడ్డి గారు, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి బి శంకర్ గారు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రఘునాథ్ గారు, నవీన్ గారు, డిప్యూటీ



జనరల్ మేనేజర్ సూర్య భగవాన్ గారు సి ఎస్ ఆర్ డిప్యూటీ



మేనేజర్ యాదగిరి గారు, మరియు తదితర బృందం పాల్గొనడం జరిగింది.

# అనుమతులకు విరుద్ధంగా ఏర్పాటైన గేటు గోడలపై తొలగించడంలో అధికారుల నిర్లక్ష్యం?



-గడువు ముగిసి రోజులు దాటినా తొలగని గేట్లు,గోడలు

-నెలల కాలం దాటినా పరిష్కారం కానీ సమస్య

నార్సింగి జనవరి 20 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని శంకాపూర్ గ్రామంలో లోని సర్వే నం 278 పీ,279 పీ లో శ్రీకర హౌసింగ్ ప్రాజెక్ట్ లిమిటెడ్ వారి వెంచర్ లో అనుమతులకు విరుద్ధంగా గోడలు గేటు ఏర్పాటు చేసి స్థానిక రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని సమస్య పరిష్కరించాలని రైతులు ప్రజా వాణి లో కలెక్టర్ కు డీపీఓ కు వినతి పత్రాలు సమర్పించారు.సమస్య పరిష్కారం కోసం డీపీఓ యాదయ్య ఆదేశాల మేరకు ఈ నెల 7 న గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక వెంచర్ గేటు పై నోటీసులు అంటించారు.ఆ నోటీసులో వెంచర్ కు ఎల్.ఆర్.ఆర్.ఓ.సీ. నం 14/2014 /ఈ పీ/డీ టీ సీ పీ ఓ /మెదక్ డేట్ 13/02/2024 ప్రకారం అనేక్జర్ లోని క్రమ సంఖ్య 8 లో ఓపెన్ వెంచర్ గా అనుమతులు ఉన్నాయని అనుమతులకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన గేటు గోడలు రెండు రోజులలో తొలగించించాలని లేకపోతే పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టంగా పేర్కొన్నారు.నోటీసు



పై స్పందించిన వెంచర్ నిర్వాహకులు ఆ నోటీసుకు జవాబుగా తాము గోడలు తమ ఆస్తికి రక్షణగా ఏర్పాటు చేసుకున్నామని రైతుకు రాకపోకల కోసం ఇబ్బందులు కలగకుండా గేటు తాళం చెవులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో అప్పజెప్పామని ఇచ్చిన నోటీసుకు సంబంధం లేకుండా ఈ నెల 9 న జవాబు ఇచ్చారు.నోటీసులో పేర్కొన్న విషయానికి సంబంధం లేకుండా ఇచ్చిన జవాబుకు అధికారిక నోటీసు ప్రకారం గోడలు గేటు తొలగించాలని పేర్కొన్నా ఆ విషయమై అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై సర్వత్రా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.సాధారణ ప్రజలు చిన్న తప్పిదం చేసినా చట్ట పరమైన చర్యలు తీసుకోవడంలో అధికారులు చూపే తొందర శ్రద్ధ నియమాలకు,పొందిన అనుమతులకు





విరుద్ధంగా గోడలు గేటు ఏర్పాటు చేసిన వెంచర్ వెంచర్ నిర్వాహకుల పై అధికారులకు ఎందుకంత మమకారమో అర్థం అవ్వడం లేదని చర్చించు కుంటున్నారు.అధికారులు రెండు రోజుల గడువును పేర్కొంటూ నోటీసులు పంపి 13 రోజులు గడిచినా నోటీసుకు సంబంధం లేకుండా వెంచర్ నిర్వాహకులు పంపిన జవాబు అంది 11 రోజులు దాటినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై స్థానిక విలేఖరులు డీ.ఎల్.పీ.ఓ యాదయ్య ను వివరణ కోరారు.ఈ వారంలో తానే స్వయంగా వెంచర్ ను సందర్శించి తగిన చర్యలు తీసుకుంటానని అన్నారు.రైతులకు దారి సమస్య ఏర్పడి వెంచర్ గేటు,గోడలు దాదాపు మూడు నెలల కాలం దాటినా పరిష్కారం కానీ సమస్య ఇప్పుడు డీ.ఎల్.పీ.ఓ యాదయ్య పరిష్కారం చేస్తారా అన్నది వేచి చూడాల్సిన విషయం.

# కామారెడ్డిలో అంగరంగ వైభవంగా ఇందిరా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క

కామారెడ్డి, జనవరి 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణ నడిబొడ్డున రైల్వే స్టేషన్ సమీపంలోని ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన దివంగత ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ పేదల పెన్నిధి ఇందిరమ్మ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు తన ప్రసంగంలో ఇందిరా గాంధీతో కామారెడ్డికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కామారెడ్డి అంటేనే కాంగ్రెస్ కోట అని, ఇక్కడ ఇందిరా గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం గర్వకారణమని పేర్కొన్నారు. గరీబీ హటావో దేశ్ కో బచావో నినాదంతో ఆమె దేశంలోని నిరుపేదల బతుకుల్లో వెలుగులు నింపారు, బ్యాంకుల జాతీయాకరణ వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న ధీశాలి ఆమె అని కొనియాడారు. కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, రాబోయే రోజుల్లో ఇందిరమ్మ రాజ్యంలోని సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ చేరుస్తామని హామీ ఇచ్చారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇంచార్జ్ మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా



సాధికారతకు ఆద్యురాలు ఇందిరా గాంధీ ఆడబిడ్డల ఆత్మగౌరవం దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ మహిళల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఇందిరమ్మ రాజ్య స్థాపన నేడు తెలంగాణలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం 'ఇందిరమ్మ రాజ్యం' దిశగా అడుగులు వేస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు నీడ కల్పిస్తున్నామని చెప్పారు. ధైర్యానికి మారుపేరు ఉక్కు మహిళగా ఆమె తీసుకున్న నిర్ణయాలు నేటికీ దేశానికి దిక్సూచి అని, ఆమె చూపిన బాటలోనే తాము నడుస్తున్నామని తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ సిద్ధాంతమే ఇందిరమ్మ మార్గం దేశ సమగ్రత కోసం



ప్రాణాలర్పించిన గొప్ప నాయకురాలు ఇందిరా గాంధీ అని, ఆమె త్యాగం వెలకట్టలేనిదని అన్నారు. కామారెడ్డి గడ్డపై ఇందిరమ్మ విగ్రహం సాక్షిగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఆనాడు ఇందిరమ్మ ప్రవేశపెట్టిన 20 సూత్రాల పథకమే నేడు అనేక సంక్షేమ పథకాలకు పునాది అని గుర్తు చేశారు. ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ ఎవరు మాట్లాడుతూ ఇందిరా గాంధీ గారు ఒక వ్యక్తి కాదు, ఒక గొప్ప శక్తి. ఆమె దూరదృష్టి వల్లే నేడు దేశం ఆహార భద్రతలో స్వయం సమృద్ధి సాధించింది. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి గ్రామంలో ఆమె పథకాల గుర్తులు ఉన్నాయి. ఆమె ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేస్తాముఅనిపేర్కొన్నారు.

# మహిళా సంఘాలకు రూ. 1.99 కోట్ల రుణాల పంపిణీ - చేసిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

-మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రగతి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



తెలంగాణ దినపత్రిక బోధన్, జనవరి 20.

తెలంగాణ ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా ఆర్థిక అభివృద్ధి సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి తెలిపారు.. సోమవారం పట్టణంలోని లయన్స్ క్లబ్ భవన్ కాన్ఫరెన్స్ హాల్'లో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.1కోటీ 99 లక్షల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను కోటీశ్వరులను చేయాలనే మహోన్నత ఆశయంతో ప్రభుత్వం విస్తృత



కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పట్టణ ప్రాంత మహిళా సంఘాలకు తమ ప్రభుత్వం మొదటిసారిగా వడ్డీ లేని రుణాలను కేటాయించినట్లు వెల్లడించారు. మహిళలకు కేవలం రుణాలు మాత్రమే కాకుండా.. సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులు, స్కూల్ యూనిఫాంల స్టిచింగ్ వంటి వాటిని మంజూరు చేస్తూ వారిని పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరుతోనే మంజూరు చేయడమే కాకుండా ఇళ్ల నిర్మాణానికి అవసరమైన రుణాలను కూడా అందజేస్తున్నట్లు వివరించారు. ఆర్థిక క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు: కలెక్టర్ కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళల గౌరవాన్ని పెంపొందించేలా అనేక పథకాలను



ప్రవేశపెట్టిందన్నారు. మహిళలు తీసుకున్న రుణాలను ఇతర అవసరాలకు మళ్లించకుండా, లాభదాయకమైన వ్యాపారాల్లో పెట్టుబడిగా పెట్టి ఆర్థిక పరిపుష్టి సాధించాలని సూచించారు. అమెజాన్ వంటి అంతర్జాతీయ సంస్థలు కూడా చిన్న ప్రారంభంతోనే గొప్ప విజయాలు సాధించాయని, అదే స్ఫూర్తితో మహిళలు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని కోరారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ, తీసుకున్న రుణాలను అంతే ఉత్సాహంతో తిరిగి చెల్లించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డీఆర్డీఏ సాయాగౌడ్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ మరియు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడాకారిణి కి అభినందనలు



(తెలంగాణ పత్రిక) కరీంనగర్ జనవరి 20

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎలచవతీతీచండి కాలనీ లో పదవ తరగతి చదువుతున్న బాలిక లంక నిర్విఘ్న ఈనెల 16 నుండి 18 వరకు ఖమ్మంలో జరిగిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో మంచి ప్రతిభను కనబరిచి సిల్వర్ మెడల్ సాధించినందుకు గాను పాఠశాల సిబ్బంది,పీడి బన్సీలాల్, ప్రధానోపాధ్యాయురాలు షమీం నాజ్,పాఠశాల ఉపాధ్యాయ బృందం పరాంకుశం శ్రీనివాస్, ముంతాజ్ ఫాతిమా,మురళీకృష్ణ, అరుణా దేవి,సునీత దేవి,సంపత్ లు అభినందించారు.ఇలాగే మరిన్ని పథకాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా విద్యార్థినిని పలువురు అభినందించారు.

# ప్రభుత్వ సలహాదారును కలిసిన కవ్వంపల్లి

కరీంనగర్ టౌన్,జనవరి20(తెలంగాణ పత్రిక)



టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం హైదరాబాద్ లో ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. కవ్వంపల్లి వెంట కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మ శ్రీరామ్ తదితరులు ఉన్నారు.

# చిరాగ్ పల్లి గ్రామ వ్యక్తి అదృశ్యం

తెలంగాణ పత్రిక జహీరాబాద్ (ప్రతినిధి) జనవరి 20,



చిరాగ్ పల్లి గ్రామానికి చెందిన బౌగి సురేశ్ తండ్రి రామచందర్, వయసు: 42 సం,లు, తేదీ. 20.01.2026 నాడు ఉదయం 08:00 గంటల సమయంలో, జహీరాబాద్ ధాబా లో పనికి పోతున్నానని చెప్పి ఇంట్లో నుండి పోయి తిరిగి ఇంటికి రాలేదని, అతని భార్య బౌగి సునీత ఫిర్యాదు ఇవ్వగా, చిరాగ్ పల్లి పోలిస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించదడమైనది అని రాజేందర్ రెడ్డి, యస్, ఐ. చిరాగ్ పల్లి గారు తెల్పినారు. ఇట్టి వ్యక్తి చమన చాయా రంగు కలిగి యుండి, ఫాంటు షర్టు ధరిస్తాడు.

ఇట్లు
చిరాగ్పల్లి పోలీస్:
సంప్రదించవలసిన నెంబర్లు
పోలిస్ స్టేషన్- 8712661849
SIP-8712656766

# గంభీరావుపేటలో మాదిగల ఐక్యవేదిక ఆత్మీయ సమ్మేళనం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 20

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో మంగళవారం రోజున మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా గెలిచిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్ లకు మాదిగల ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని మొత్తం 33 మందిని సన్మానించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మాదిగల ఐక్యవేదిక కన్వీనర్ దేవరాజు వ్యవహరించారు ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు టీపీసీసీ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సాగౌడ్ ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి అంబేద్కర్ సంఘాల జిల్లా ఉపాధ్యక్షుడు ఇరిగి బాను ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి శనిగారపు నరేష్ వర్మ ఐక్యవేదిక మండల కో కన్వీనర్ మిద్దె సత్యనారాయణ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఇరిగి సందీప్ బండమీది దేవయ్య జోగు జగన్ గుండెల్లి కళ్యాణ్ తోపాటు మాదిగల కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అందరి సహకారంతో మున్సిపల్ అభివృద్ధి

**– మున్సిపల్ కమిషనర్ మల్లేశం**



చండూర్ తెలంగాణ పత్రిక జనవరి 20

చండూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసిన మున్సిపల్ కమిషనర్ మల్లేశం. కమీషనర్ మాట్లాడిన ముఖ్యాంశాలు.. తను విధులు స్వీకరించినప్పడి నుంచి ఇప్పటివరకు పట్టణంలో జరిగిన ,జరుగుతున్న అభివృధి కార్యక్రమాలపై వివరించారు. తాను ఉన్నంతవరకు చండూరు అభివృద్ధికి తన వంతు సహకారము ఉంటుందని, చండూరు పట్టణ రూపురేఖలు మార్చడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని అందుకుగాను మీడియా మిత్రుల సహకారం కూడా ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని మీడియా మిత్రులు , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత పాట మరియుపాటల సిడి ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



తెలంగాణ పత్రిక జనవరి 20 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

జాతీయ రోడ్డు భద్రతా నెల-2026 సందర్భంగా రహదారి భద్రత పాట మరియు పాటల CDని గౌరవనీయ ఉప ముఖ్యమంత్రి శ్రీ. మల్లు భట్టి విక్రమార్క తో కలిసి DT జే జగదీష్ ఈ రోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో RTA సభ్యుడు శ్రీ.జి.వెంకన్న, ఎంవీఐలు: ఎ.వరప్రసాద్, ఎల్.రాజ శేఖర్.AMVIలు: R స్వర్ణ లత, రవి చంద్ర, దినేష్, సుమలత, స్పార్టకస్, గాయకుడు M. గోవిందు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా రేణుక ఎల్లమ్మ బోనాలు!

సదాశివనగర్, జనవరి20(తెలంగాణ పత్రిక):



సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామ పంచాయతీలో గల రేణుక ఎల్లమ్మ బోనాలను మంగళవారం ఘనంగా గౌడ సంఘ సభ్యులు నిర్వహించారు.గ్రామస్థులందరూ కలిసి అమ్మవారికి బోనాల పండగను వైభవంగా నిర్వహించారు.అమ్మవారికి ప్రత్యేకపూజలతో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.డోలు వాయిద్యాలు,జల్దీ బోనంతో మహిళలు గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన సర్పంచ్ మైదం జోగేశ్వర్

దేవరుప్పుల, జనవరి 20 (తెలంగాణ పత్రిక):



దేవరుప్పుల మండలం చిన్నమాడుర్ గ్రామంలో సర్పంచ్ మైదం జోగేశ్వర్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి గ్రామస్థాయి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజలకు అందాల్సిన సేవలు సక్రమంగా అమలయ్యేలా అధికారులతో చర్చించారు. ఆరోగ్యం, రెవెన్యూ, శాంతిభద్రతలు, విద్యుత్ సరఫరా, వ్యవసాయం, విద్య, అంగన్వాడి సేవల విషయంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజలకు సంబంధించిన పనులు ఆలస్యం కాకుండా సకాలంలో పూర్తి చేయాలని సర్పంచ్ మైదం జోగేశ్వర్ సూచించారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా అన్ని శాఖలు కలిసి పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

## సమస్యలన్నిటిని దశల వారీగా పూర్తి చేస్తా సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్

నర్సంపేట/నెక్కొండ జనవరి 20 తెలంగాణ పత్రిక



నెక్కొండ మేజర్ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో మొదటి గ్రామసభ సందర్భంగా గ్రామంలోని వివిధ సమస్యలపై మన గ్రామస్తులు మా యొక్క దృష్టికి తీసుకువచ్చిన సమస్య లో భాగంగా మన ఊరిలోన కుక్కల బెడద ప్రమాద స్థాయిలో ఉన్నందున మేము మా యొక్క పాలకవర్గం ఆధ్వర్యంలో కుక్కల బెడద నుండి మన గ్రామాన్ని మన గ్రామ ప్రజలకి ఎలాంటి హాని జరగకుండా కుక్కలని పట్టించడం రేపటి నుంచి మొదలవడం జరుగుతుంది వీటిని వాటి పునరావాస కేంద్రాలలో వదిలేలా తగు చర్యలు తీసుకుంటున్నాము అలాగే కోతుల బెడద కూడా ఉన్నందున ఎవరైనా దాతలని సంప్రదించి వాటిని కూడా దశలవారీగా నిరోధించడానికి ముందుకు సాగడం జరుగుతుంది . మన గ్రామ అభివృద్ధికై పలు సమస్యలు ఉన్నందున వాటిని దశలవారీగా పూర్తి చేస్తానని తెలియజేస్తున్నాను. కావున మన గ్రామస్తులు ఇందుకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరుకుంటున్నాము మన గ్రామ సభలో మన నెక్కొండ ఎస్సై పాల్గొని మన నెక్కొండ ప్రజల శాంతిభద్రతలకై ఎల్లప్పుడు కృషి చేస్తానని తెలియజేశారు మన గ్రామ అభివృద్ధికై తమతో మేము కలిసి పని చేస్తామని తెలియజేశారు ఇట్టి గ్రామసభలో వివిధ శాఖల అధికారులు పాల్గొనగా ఆయా శాఖలో ఉన్నటువంటి సమస్యలను వాటి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగినది ఇట్టి గ్రామ సభలో మన ఊరి సమస్యలను మాదృష్ట కి తీసుకువచ్చిన ప్రజలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నెక్కొండ ఎస్సై మహేందర్ ఉప సర్పంచ్ సింగం శ్రావణి నెక్కొండ గ్రామపంచాయతీ ఈవో సదానందం వార్డు సభ్యులు హై స్కూల్ హెచవతీతీచం శ్రీదేవి ఆశ వర్కర్లు అలాగే అంగన్వాడి టీచర్లు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగినది. మీ నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్

## సమ్మక్క సారలమ్మ జాతర్లకు ఇబ్బంది లేకుండా చర్యలు







**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 20( తెలంగాణ పత్రిక )

సుల్తానాబాద్ మండలంలోని నీరుకుల్ల శ్రీ రంగనాయక స్వామి ఆలయ ప్రదేశం వద్ద మానేరు తీరంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు వసతి, మంచినీరు, స్నానపు ఘట్టాలు, దేవతల గద్దెల క్యూ లైన్లు స్థానిక ఎమ్మెల్యే ఏర్పాట్లను పరిశీలించారు అనంతరం జాతర ప్రదేశం వరకు 1 కోటి రూపాయలతో నిర్మించిన బిటి రోడ్డును స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ.నీరుకుల్లా తో పాటు నియోజకవర్గంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని ఏడు చోట్ల రూ.ఒక కోటి చొప్పున తారు రోడ్లు నిర్మించామని తెలిపారు. నీరుకుల్లా సమ్మక్క జాతరకు దాదాపు నాలుగు లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇందుకోసం అని ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. కోమండ్లపల్లె మీదుగా సుల్తానాబాద్ రాజీవ్ రహదారి వరకు కూడా రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుల్తానాబాద్ మార్కెట్ దేవాదాయ శాఖ ఈవో శంకర్, జాతర కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పలు గ్రామాల సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి

**-ఎస్పీ రోహిత్ రాజు**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 20






పాల్వంచ కేఎలచవతీతీచర్ ఇంజనీరింగ్ కళాశాలలో పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరివ్యూ-ఎలివూ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి,ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమమే ఎర్రివ్ ఎలివ్ 2026 అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఎరివ్యూ ఎల్ యు కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు పాల్వంచలోని కేఎలచవతీతీచర్ ఇంజినీరింగ్ కళాశాలలోని విద్యార్థులకు అవగాహన కల్పించారు.పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా కొన్ని వీడియోలు, ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు భద్రతా నియమాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు.రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లీదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు. అనంతరం సైబర్ నేరాలపై ఎస్పీ అవగాహన కల్పించారు.అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని తెలిపారు.చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు మారిన పడుతున్నారని తెలిపారు.ఓటీపి,హనీ ట్రాప్,ఆన్లైన్ ట్రేడింగ్,సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు. గంజాయి సేవిస్తూ పట్టుబడితే జైలుకే ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తున్నట్లుగానీ, సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. చాలామంది యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి సేవిస్తూ పోలీసులు పట్టుబడితే కేసు నమోదు చేయడమే కాకుండా జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,జిల్లా రవాణాధికారి భూషితా రెడ్డి,మోటారు వాహనాల అధికారి వెంకట రమణ,కళాశాల చైర్మన్ నాగమణి,డైరెక్టర్ సిద్దార్థ రెడ్డి,పాల్వంచ సీఐ సతీష్,ఎస్సై సుమన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడపడుచుల కళల్లో వెలుగులు నింపడమే ప్రధాని మోడీ లక్ష్యం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 20



ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా శ్రీరామ హెచ్ పి గ్యాస్ వారిచే గ్యాస్ ను పంపిణీ కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ నాయకులతో కలిసి చేపట్టారు అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆడపడుచుల కళ్ళలో వెలుగులు నింపడానికి వారి యొక్క ఆరోగ్యాన్ని కాపాడడానికి ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా దేశంలో 25 లక్షల ఉచిత గ్యాస్ పంపిణీకి శ్రీకారం చుట్టారు అందులో భాగంగా గంభీరావుపేట మండలంలో 270 మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు అర్హత అయినట్లు పేర్కొన్నారు. జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మాట్లాడుతూ నేడు గోరంటాల సముద్ర లింగాపూర్ గ్రామాలలో అర్హులైన 23 మహిళలు (నిండు గ్యాస్ బుడ్డి స్టవ్ రెగ్యులేటర్ పైప్) ఉచితంగా పొందుతారని ప్రధానమంత్రి ఉజ్వల యోజన గ్యాస్ సాంక్షన్ పొందినవారు సంవత్సరానికి 12 గ్యాస్ సిలిండర్లను వినియోగించుకోవడంతో పాటు 300 రూపాయలు సబ్సిడీని అందిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీకి గంభీరావుపేట మండల శాఖ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఉచిత గ్యాస్ పొందిన మహిళలు మాట్లాడుతూ ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ దేవదాస్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ గోరంటాల ఉపసర్పంచ్ అంజాగౌడ్ డాక్టర్ సత్యనారాయణ, మోహన్ సత్యనారాయణ రవీందర్ దేవేందర్ యాదవ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# పోతంగల్ లో రైతు అవగాహన సదస్సు

**– డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో....**

**పోతంగల్ తెలంగాణ పత్రిక జనవరి 20.**

పోతంగల్ మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధులుగా రెడ్డీస్ ఫౌండేషన్ వీరస్వామి ఏరియా మేనేజర్ అరుణ్ కమ్యూనిటీ ఫెసిలిటెటర్ పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ.... ఆరుతడి విధానంలో వరి



సాగుపై నేరుగా వరి విత్తడం ద్వారా కలిగే ప్రయోజనాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. భూసార పరీక్షలు చేయించుకోవడం, నేరుగా వరి విత్తడం మరియు ఆరుతడి విధానం అమలు చేయడం ద్వారా రైతులు పెట్టుబడి ఖర్చును తగ్గించి, మెరుగైన దిగుబడులు సాధించవచ్చని వివరించారు. పొలాల్లో తక్కువ నీటిని వినియోగించడం ద్వారా చీడపీడల నియంత్రణ, ఎక్కువ పిలకల ఏర్పాటుతో అధిక దిగుబడి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ విధానం ద్వారా పర్యావరణాన్ని, భూగర్భ జలాలను సంరక్షించవచ్చని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని నిషిత డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్?కు వీరస్వామి అరుణ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 23న ఇన్నోవేషన్ పంచాయత్ కార్యక్రమం నిర్వహణ

**–జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 20 ( తెలంగాణ పత్రిక )**

జనవరి 23న ఇన్నోవేషన్ పంచాయత్ కార్యక్రమాన్ని కరీంనగర్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలు, అంకురాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టిజిఐసి), 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమాన్ని కరీంనగర్ ప్రాంతానికి విస్తరిస్తోందని అన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, ఆవిష్కర్తలు, వ్యవస్థాపకుల కోసం జనవరి 23, 2026 న ఉదయం 10 గంటలకు కరీంనగర్ ఐటీ టవర్ లో జరగనుందని తెలిపారు. పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల, మంచిర్యాల, భూపాలపల్లి, సిద్దిపేట, కరీంనగర్ జిల్లాల నుండి ఆవిష్కర్తలను, వ్యవస్థాపకులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమం ఆవిష్కర్తలకు, వారికి అవసరమైన తోడ్పాటుకు మధ్య ఉన్న భౌగోళిక దూరాన్ని తగ్గించడానికి రూపొందించిన ఒక ప్రత్యేకమైన వేదిక. తమ ఆలోచన, ఆవిష్కరణ లేదా పారిశ్రామిక ప్రయాణం గురించి సందేహాలు ఉన్న ఏ వ్యక్తికైనా, రాష్ట్రంలోని వ్యవస్థాపక నిపుణుల నుండి వ్యక్తిగత, మార్గదర్శకత్వం మరియు సలహాలు పొందేందుకు ఇది ఒక గొప్ప అవకాశమని అన్నారు.రాష్ట్ర రాజధాని వెలుపల ఉన్న వ్యవస్థాపకులు, ఆవిష్కర్తలకు వనరులు సమానంగా అందుబాటులో ఉండేలా, తక్షణ మరియు స్పష్టమైన సహాయాన్ని అందించడానికి ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దాము. జనవరి 23న జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు, నిపుణులతో నేరుగా చర్చించవచ్చు. వ్యాపారం లేదా సాంకేతిక సవాళ్లను అక్కడికక్కడే పరిష్కరించడానికి మార్గదర్శకత్వం, ఆలోచన ధ్రువీకరణ , నమూనా అభివృద్ధి వ్యాపారాన్ని విస్తరించే ప్రక్రియపై సలహాలు, మరియు ప్రభుత్వ కార్యక్రమాలు, ఇంక్యుబేషన్ సహాయాన్ని నేరుగా పొందడానికి కనెక్షన్?లను సులభతరం చేసే



అవకాశం ఉంటుందన్నారు.అంకురాలకు మద్దతుగా, సమ్మిళిత వాతావరణాన్ని నిర్మించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ఈ కార్యక్రమం బలపరుస్తుంది. కాబట్టి, కరీంనగర్ చుట్టుపక్కల జిల్లాల నుండి వచ్చిన ఆవిష్కర్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులు ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు

# ఉపాధి హామీ పథకం లో గాంధీ పేరు తొలగింపుపై నిరసన ర్యాలీ

**తెలంగాణ పత్రిక,దమ్మపేట(జనవరి 20)**

ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించిన కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పై మంగళవారం దమ్మపేట మండల కేంద్రంలో గల వై.ఎస్.ఆర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వై.ఎస్.ఆర్ విగ్రహంకు పుష్పాంజలి ఘటించారు. తదనంతరం దమ్మపేట ప్రధాన రహదారి పై ర్యాలీ చేసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరులో మహాత్మా గాంధీ పేరు ను తొలగించకుండా కొనసాగించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ నిరసన ర్యాలీకి ముఖ్య అతిధులు గా అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ మాట్లాడుతూకాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చింది. దీని ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలకు సంవత్సరానికి 100 రోజుల ఉపాధి హామీ అమలైంది. కానీ కేంద్ర బి.జే.పి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం లో గాంధీ పేరు తొలగించి గ్రామీణ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపే విధంగా మార్పులు చేసిందని దుయ్యబట్టారు. వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దుచేసి, ఎం.జీ.ఎన్.ఆర్.జీ.ఏ చట్టాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించి, ప్రజల హక్కును తిరిగి కల్పించడంతో పాటు పంచాయతీల పాలన అధికారం కూడా పునరుద్ధరించాలని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవీ ప్రసన్న, జిల్లా యూత్ అధ్యక్షులు చీకటి కార్తీక్, జిల్లా సేవాదళ్ కార్యదర్శి, ఎ.ఎం.సి చైర్మన్ వాసం రాణి శ్రీను, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్, దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, సీనియర్ నాయకులు కక్కిరాల రమేష్, అత్తులూరి వెంకటరామారావు, పానుగంటి సుబ్బారావు, దాసరోజు రామబ్రహ్మం, రావు గంగాధరరావు, పందేటి పెద్ద వెంకటేశు, కృష్ణ, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, కే.వి సత్యనారాయణ, జూపల్లి ఉపేంద్రబాబు, ఎర్రగొర్ల రాదయ్య, పర్వతనేని ప్రసాద్, బొల్లికొండ నాగేశ్వరరావు, శ్రీరాముల ప్రసాద్, గట్ల సర్వేశ్వరరావు, పగడాల కృష్ణారావు, ఉపసర్పంచ్



ఆంగోతు శ్రీనివాసరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాకా రమేష్, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చాట్ల శ్రీనివాసరావు, చామర్తి గోపి శాస్త్రి, చవ్వా పోలయ్య, సాయిల నర్సి, సేవాదళ్ సభ్యులు గట్ల సర్వేశ్వరావు, అయ్యప్ప, ఉల్వల రాంబాబు, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, ధర్మసోతు నరేష్, దేవయ్య, చిన్నశెట్టి గోపి, ముత్తు, బద్దె రాంబాబు, గట్ల నాగరాజు, దాసరోజు రామారావు, పిట్టల శ్రీనివాసరావు, వనమాల శ్రీనివాసరావు వసంత, పొదిలి జ్యోతి, వేముల శ్రీను, షేక్ బాషా, చిలకా శ్రీనివాసరావు, తాళ్ళ శంకర్, అన్నవరపు నాగేంద్రరావు, చిలుకబత్తుల లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**దేవరుప్పుల, జనవరి 20 (తెలంగాణ పత్రిక):**

దేవరుప్పుల మండలం పెద్దమడూర్ గ్రామానికి చెందిన సౌడ కృష్ణ ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోగా తనతో చదువుకున్న పదో తరగతి మిత్రులు అండగా నిలిచారు. చిన్నమడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సౌడ కృష్ణతో కలిసి పదో తరగతి చదువుకున్న 1998-99 బ్యాచ్ విద్యార్థులు మంగళవారం పెద్ద మడూర్ గ్రామానికి వెళ్లి కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా కృష్ణ కుటుంబానికి భవిష్యత్తులో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కృష్ణ మిత్రులు గొడిశాల రమేశ్ బాబు, మహమ్మద్ షబ్బీర్, గుంజె రవి కుమార్, పోచంపల్లి కృష్ణమూర్తి, మొలుగూరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు

**భిక్కనూరు, జనవరి 20 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**



భిక్కనూరు మండలం లోని సిద్ధరామేశ్వర నగర్ గ్రామంలో బి,ఆర్,ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్యాణ్ కార్ ప్రభాకర్ గారి తల్లి కళ్యాణ్ కార్ శకుంతల భాయ్ మరణించిన విషయం తెలుసుకొని,వారి ఇంటికి వెళ్లి వారి తల్లి చిత్ర పటానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు, అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధర్యం కల్పిస్తూ బాధ విషయంలో ప్రతి ఒక్కరు అండగా ఉండాలని తెలిపారు, ఈ క్రమంలో బి,ఆర్,ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ జనగామ శ్రీనివాస్, సంకూరి నరసింహులు, రాజంపేట యాదగిరి, బోనాల శ్రీనివాస్, బోయిని సిద్ధరాములు,గజ్వేల్లి భూమలింగం, కొంతం శ్రీనివాస్, నర్సింగ్ పేట స్వామి, పార్శి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాల వితరణ

**సర్కిల్ ఇన్ స్పెక్టర్ జాటోత్ వసంత్ కుమార్ ఆధ్వర్యంలో**



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– జనవరి 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):**

– మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, తీగలవేణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు, మచ్చర్ల గ్రామంలోని తావుర్యా తండకు చెందిన, సర్కిల్ ఇన్స్పెక్టర్ జాటోత్ వసంత్ కుమార్, పదవ తరగతి ప్రత్యేక తరగతులకు ఉపయోగపడే నోటు పుస్తకాలను ఐదు వేల రూపాయలు వెచ్చించి, 23 మంది విద్యార్థినీ, విద్యార్థుల కు ఒక్కొక్కరికి ఏడు నోటు పుస్తకాల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీనేజ్ లో అడుగు పెడుతున్న మీరందరూ చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా, ప్రతి రోజు ఉపాధ్యాయులు మీకు బోధించే విషయాలను ఒక క్రమ పద్ధతిలో చదువుటకు ప్రణాళిక చేసుకొని, అందరూ తగిన ప్రణాళికలు రచించుకొని, మీకున్న ఈ కొద్దీ రోజుల సమయంలో మంచి మార్కులతో ఉత్తీర్ణతను సాధించి, గత సంవత్సరం మాదిరిగానే, ఈ సంవత్సరం కూడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తీగల వేణి, జిల్లాలో నే మొదటి స్థానంలో నిలువాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థికి చదువుతో పాటుగా సంస్కారం తప్పనిసరిగా ఉండాలని అన్నారు. అప్పుడు మాత్రమే జీవితంలో మనం అనుకున్న లక్ష్యాలను సాధించగలమని విద్యార్థులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో తీగలవేణి గ్రామ సర్పంచ్ ధారావత్ రాజు నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఏ. ఫారుక్ ఉపాధ్యాయులు ఏ. ధర్మ నాయక్, జె. పురుషోత్తం గౌడ్, పి. సాంబయ్య, ఎ. నాగరత్న, ఎండి. రఫీ, బి. మహేందర్, ఏ. రవి, ఆర్. రాంప్రసాద్, జి. రాణి, పీడీ సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

## చండూరు మున్సిపల్ ఎన్నికలసమావేశం



**చండూర్ తెలంగాణ పత్రిక జనవరి 20**

చండూర్ మున్సిపల్ ఎన్నికల సమయం స్థానిక భారత్ చంద్ర గార్డెన్ లో జరిగిన సమావేశంలో మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా మున్సిపల్ ఎన్నికలగారు ఇంచార్జీ కర్నాటి ధనంజయ గారు ఎన్నికల కన్వీనర్ బొబ్బిల మురళి మనోహర్ రెడ్డి గారు కో- కన్వీనర్లు తడకమల్ల శ్రీధర్, వరికుప్పల యాదగిరి గారు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులలో పోటీ చేసి అత్యధిక స్థానాలతో బిజెపిని గెలిపించి మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో. రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి కోమటి వీరేశం జిల్లా కౌన్సిల్ సభ్యులు బూతురాజ్ శ్రీహరి, జిల్లా నాయకులు మంచుకొండ రామ్మూర్తి, సోమ నరసింహ, అన్నపర్తి యాదగిరి, బోడ ఆంజనేయులు, పేర్ల గణేష్ సముద్రాల వెంకటేశ్వర, రావిరాల శ్రీను, బిజిలి యాదయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి భూతరాజు స్వామి, సీనియర్ నాయకులు బొబ్బిలి శివ,చన్నగాని శేఖర్, చెరుపల్లి కృష్ణ, దొటి కిరణ, పున్నార్ అరుణోదయ ,గన్నవరం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ ఎన్నికపై నోటీసులు జారీ

**– కోర్టును ఆశ్రయించిన వేల్పుల సురేష్**

**ఆత్మకూర్, జనవరి 20 (తెలంగాణ పత్రిక):**



ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ బిఆర్?ఎస్? బలపరిచిన అభ్యర్థి వేల్పుల సురేష్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్? బలపరిచిన అభ్యర్థి ఎలుకటి రవితో పాటు ఆత్మకూరు ఎంపీడీవో శ్రీనివాస్?రెడ్డి, ఎన్నికల అధికారి దేవేందర్?రెడ్డిలకు నోటీసులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. మంగళవారం ఆత్మకూరులో సురేష్ ఓ ప్రకటనలో తెలుపుతూ సర్పంచ్ ఎన్నికల్లో తాను మూడు ఓట్ల మెజారిటీతో గెలిచినట్లు ఎన్నికల అధికారులు ముందుగా ప్రకటించారని చెప్పారు. అయితే, అనంతరం అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల ఒత్తిడితో కాంగ్రెస్? బలపరిచిన అభ్యర్థికి చెందిన చెల్లని ఓట్లను తిరిగి లెక్కించి, ఏకపక్షంగా ఆయనను గెలిచినట్లు ప్రకటించారని ఆరోపించారు. ఎన్నికల అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించి మొదట చేసిన ప్రకటనను మార్చారని సురేష్ విమర్శించారు. ఈ అన్యాయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించానని, తనకు న్యాయం జరిగే వరకు న్యాయపోరాటం కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## అరైవ్..అలైవ్ కార్యక్రమానికి హెల్మెట్ల అందజేత

కామారెడ్డి, జనవరి 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ రోజు పోలీసు శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్..అలైవ్ కార్యక్రమానికి కావలసిన హెల్మెట్లను ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతి సహకారంతో కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర మరియు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరహరి,ట్రాఫిక్ ఎసచవతీతీచ మహేష్ కి అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలలో భాగంగా రక్తదానం చేసిన రక్తదాతలకు ఇప్పటివరకు 2500 ల హెల్మెట్లను దాతల సహకారంతో అందజేయడం జరిగిందని,రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి హెల్మెట్ ను ధరించండి మీ విలువైన ప్రాణాలను కాపాడుకోండి అనే నినాదంతో అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతుందని రక్తదానంతో పాటుగా విలువైన ప్రాణాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు రానున్న రోజుల్లో తల సేమియా బాధిత చిన్నారుల కోసం మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించడమే కాకుండా మరిన్ని హెల్మెట్లను రాష్ట్రవ్యాప్తంగా అందజేస్తామని తెలియజేశారు. రక్తదాన శిబిరాల నిర్వహించడమే కాకుండా హెల్మెట్లను అందజేస్తున్న కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ అహ్మద్,ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, కామారెడ్డి రక్తదాతల గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్,గంప ప్రసాద్,పర్ష వెంకటరమణలు పాల్గొన్నారు.ద

## ప్రైవేట్ వైద్య కళాశాలలో కన్వీనర్ కోటా ఫీజులు పెంచాలనే ఆలోచనను మానుకోవాలి లింగంగౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 20:(తెలంగాణ పత్రిక):-



ప్రవేట్ వైద్య కళాశాలలో కన్వీనర్ కోటా ఫీజులు పెంచితే ఊరుకునేది లేదని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ హెచ్చరించారు. కన్వీనర్ కోటా ఫీజు 'బీ యాజమాన్య కోట కేటగిరీకి ఒకే ఫీజు ఉండాలనీ ప్రవేట్ మెడికల్ కాలేజీలు కోరడం వారి ధన దాహనానికి నిదర్శనమన్నారు. కాలేజీలలో ఏలాంటి మౌలిక సదుపాయాలు లేకున్న అరకొర వసతులతో కోట్ల రూపాయలు సంపాదిస్తున్న ప్రవేట్ మెడికల్ కాలేజీలు కన్వీనర్ కోటా సీట్లను తొలగించడం ద్వారా వైద్య విద్యను డబ్బులున్న వారికి, సంపన్నులకే పరిమితం చేయాలని ప్రైవేట్ మెడికల్ కాలేజీలు కుట్రలు పన్నుతున్నాయని అన్నారు. కన్వీనర్ కోటా సీట్లు గ్రామీణ, పేద , మధ్య తరగతి, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు అనుకూలంగా ఉండేదని,లాభాపేక్ష లక్ష్యంగా ప్రైవేట్ మెడికల్ కాలేజీల అసోసియేషన్ చేస్తున్న ఆలోచనలు దుర్మార్గమైనవని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## అన్నపురెడ్డిపల్లి మండల విద్యా వనరుల కేంద్రం ప్రారంభోత్సవం

-21న ఘనంగా నిర్వహణ -- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, డీఈఓ బి. నాగలక్ష్మి.

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 20, తెలంగాణ పత్రిక.




అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబడిన మండల విద్యా వనరుల కేంద్రం,మండల ఎడ్యుకేషనల్ రిసోర్స్ సెంటర్, ప్రారంభోత్సవాన్ని బుధవారం (21--01--2026) ఉదయం 9.00 గంటలకు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖాధికారిణి బి. నాగలక్ష్మి హాజరుకానున్నారు. వీరితో పాటు మండల స్థాయి అధికారులు కూడా కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన విద్యా వనరుల కేంద్రం ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాలు, విద్యా అభివృద్ధికి అవసరమైన వనరులు, అకడమిక్ మార్గదర్శకత అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మండలంలో విద్యా ప్రమాణాల పెంపు దిశగా ఈ కేంద్రం కీలక పాత్ర పోషించనుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారి, విద్యాశాఖ సిబ్బంది పెద్ద ఎత్తున హాజరై ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు ఆహ్వానించారు.

## అవగాహన, రోడ్డు భద్రత నిబంధనల పాటించుటతోనే రోడ్డు ప్రమాదాలకు చెక్

- కరీంనగర్ సీపీ గౌష్ ఆలం
- జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా 'అరైవ్ - అలైవ్' అవగాహనా సదస్సు

కరీంనగర్ టౌన్,జనవరి20(తెలంగాణ పత్రిక)





రోడ్డు ప్రమాదాల నివారణ కేవలం పోలీసుల చర్యలతోనే సాధ్యం కాదని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి, వాటిని బాధ్యతాయుతంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు. ?జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక పద్మనాయక కల్యాణ మండపంలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన 'అరైవ్ - అలైవ్' అవగాహనా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీపీ ప్రసంగిస్తూ కీలక అంశాలను వెల్లడించారు.?ప్రాణనష్టానికి మానవ తప్పిదాలే కారణం,గత ఏడాది కమిషనరేట్ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల వల్ల 200 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని సీపీ అన్నారు. ఇందులో ఎక్కువ శాతం ప్రమాదాలు సీట్ బెల్టు ధరించకపోవడం, హెల్మెట్ లేకపోవడం, అతివేగం మద్యం సేవించి వాహనం నడపడం వంటి మానవ తప్పిదాల వల్లే జరిగాయని తెలిపారు.?85 శాతం బాధితులు పురుషులే ప్రమాదాల్లో మరణించిన వారిలో 85 శాతం మంది పురుషులు ఉండటం గమనార్హమని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ?బ్లాక్ స్పాట్లపై ప్రత్యేక నిఘా కరీంనగర్ నుండి హైదరాబాద్, వరంగల్, జగిత్యాల, సిరిసిల్ల చొప్పదండి వెళ్లే ప్రధాన రహదారుల్లో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న 'బ్లాక్ స్పాట్లను' గుర్తించామని సీపీ తెలిపారు. అక్కడ ప్రత్యేక నిఘాతో పాటు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.?డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవరచుకోవాలి: రాష్ట్ర డీజీపీ ప్రారంభించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని పరిసరాలను గమనిస్తూ వాహనం నడిపే 'డిఫెన్సివ్ డ్రైవింగ్' పద్ధతిని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని సూచించారు.?ఈ సందర్భంగా సీపీ తన విద్యార్థి దశలో ఎదుర్కొన్న అనుభవాలను ఉదాహరణగా చెబుతూ రోడ్డు భద్రత ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.?అంతేకాకుండా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరితో రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, డిటివో శ్రీకాంత్ చక్రవర్తి, ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరి స్వామి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వీరా స్వామి, డాక్టర్ సాయిదీప్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ నీలం సంపత్, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, వివిధ కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాలే అభివృద్ధికి పట్టుకొమ్మలు

-అభివృద్ధికి సర్పంచులు ఎప్పుడు నాంది
-టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

కామారెడ్డి , జనవరి 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రభుత్వం నడవాలంటే సర్పంచులే పునాది రాయి అని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని సిరిసిల్ల రోడ్డులోని కింగ్స్ ఫంక్షన్ హాల్లో మంగళవారం నియోజకవర్గంలో గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి మరెక్కడా లేదు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూరెండేళ్లలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ఈ దేశంలో ఎక్కడా జరగలేదన్నారు. ప్రతివర్గానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు , రేషన్ కార్డులు ఇస్తున్నామని, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నామని తెలిపారు. విద్య, వైద్యంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తోందన్నారు. కాంగ్రెస్ పేదల పక్షపాతి పార్టీ అని పేర్కొన్నారు. రాజకీయ జీవితంలో సర్పంచ్ పదవి పునాది రాయి అని, సర్పంచ్ పదవిలో రాణిస్తే భవిష్యత్తులో మంచి నాయకులవుతారని, పదవులు అవే వస్తాయన్నారు.

## దోమకొండ సర్పంచులు సన్మానించిన మంత్రి సీతక్క

కామారెడ్డి ,జనవరి 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఐరన్ నరసయ్య ను మంగళవారం కామారెడ్డి లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధి కోసం కృషి చేయాలని నేను షబ్బీర్ అలీ ఎంపీ సురేష్ షట్కర్ అందరం నీ వెంట ఉండి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించే విధంగా చూస్తామని సర్పంచికి భరోసా ఇచ్చారు. అభివృద్ధి దేంగా ముందుకు సాగాలని ముందు ముందు నీకు మంచి భవిష్యత్తు ఉందని మంత్రి సూచించారు.

## గూడూరులో వాహనాల వేలం

-ప్రభుత్వానికి నాలుగు లక్షల రెండు వేల ఆదాయం
-మహబూబాబాద్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి వి. కిరణ్ ఆధ్వర్యంలో





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, మంగళవారం రోజు తేదీ:- 20.01.2026 న ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ గూడూరులో మహబూబాబాద్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి, బి. కిరణ్ ఆధ్వర్యంలో, వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వాహనాల బహిరంగ వేలంలో ప్రభుత్వాని కి అమ్మకం ద్వారా రూపాయలు 3,41,300/-, దీనికిగాను జిఎస్టి. రూపంలో రూపాయలు 61,434/- మొత్తంగా, రూపాయలు 4,02,734/- ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. ఈ బహిరంగ వేలం కార్యక్రమంలో గూడూరు, చెన్నారావుపేట, ఇనుగుర్తి, నర్సంపేట, వర్ధన్నపేట, మహబూబాబాద్ కి చెందిన, సుమారు 80 మంది వ్యక్తులు పాల్గొని బహిరంగ వేలం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, బి. కిరణ్, గూడూరు సిఐ ఎన్. బిక్షపతి, ఎస్సై ఎస్. రాజేశ్వరి, స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాలను నివారించండి.

- ఎస్సై హనుమా నాయక్.

చిలుకూరు జనవరి 20:( తెలంగాణ పత్రిక )



పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా విలేకర్లతో సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్సై హనుమా నాయక్ మాట్లాడుతూ గతంలో రోడ్డు మీద ప్రమాదాలు జరిగితే గాయపడినటువంటి వ్యక్తిని హాస్పిటల్ కి చేర్పించటానికి ప్రజలు భయపడే వారు కానీ పోలీసులు మరియు ప్రజల మద్య స్నేహాభావ సంభందాలు కొనసాగే విధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని హాస్పిటల్ లో చేర్పించిన వ్యక్తికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రోత్సాహకంగా బహుమతి పోలీస్ శాఖ నుండి ఇవ్వడం జరుగుతుందని అన్నారు ప్రతి ఒక్కరూ కూడా రోడ్డు భద్రత నియమ నిబందనలు పాటించాలని అన్నారు మైనర్లకు వాహనాలు ఇవ్వ వద్దని, వాహనాలు మద్యం మత్తులో, అతివేగంగా, వాహనాలు నడిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రతి వాహనానికి సరైన ఆధారాలు కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమములో పోలీస్ సిబ్బంది ,పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన బిఆర్ఎస్ నాయకులు



నర్సంపేట/ దుగ్గొండి జనవరి 20 తెలంగాణ పత్రిక

పెద్దిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన బిఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ని విమర్శించే స్థాయి నీది కాదు, బాధ్యత కలిగిన ప్రతిపక్ష నేతగా నర్సంపేట మున్సిపాలిటీలో జరుగుతున్నటువంటి దోపిడిని మట్టి దందను ప్రభుత్వ భూముల అక్రమాలకు సంబంధించిన విషయాన్ని ప్రజల పక్షాన పత్రిక ముఖంగా ప్రభుత్వాన్ని ఆధారాలతో కూడిన వివరాలతో ప్రశ్నించడం జరిగింది. దానికి ప్రజలకు సమాధానం చెప్పవలసిన దొంతి మాధవరెడ్డి. ప్రస్తుత ఎమ్మెల్యే గత రెండు సంవత్సరాలుగా ప్రతిపక్ష నాయకుని ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా తప్పించుకు తిరుగుతున్నారని మండిపడ్డారు.. అక్రమాలపై ప్రశ్నిస్తే నీ కింది నాయకులతో స్థాయిలేని వారితోటి నీచంగా అసభ్యంగా సిగ్గుపడే విధంగా మహిళల ముందు గౌరవంగా మాట్లాడించడం ఇదేనా మీరు నర్సంపేట ప్రజలకు నేర్పుతున్న సంస్కృతి భాష విధానం అని ఎద్దేవ చేశారు.... ఎలక్షన్లలో గొడవలను అల్లర్లను సృష్టించడానికి రెచ్చగొట్టే విధంగా మాట్లాడి ఎన్నికలను తప్పుదోవ పట్టించాలని చూస్తే ఊరుకోమని ఖబర్దార్ అని హెచ్చరించారు.... ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటి ఆకుల శ్రీనివాస్. నర్సంపేట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి, దుగ్గొండి మండల అధ్యక్షులు సికిని రాజేశ్వరరావు , మాజీ ఎంపీపీ కాట్ల భద్రయ్య, మాజీ వైస్ ఎంపీపీ పల్నాటి జయపాల్ రెడ్డి ,మండల పార్టీ నాయకులు కంచరకంట్ల శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఆర్యవైశ్య జిల్లా మాజీ అధ్యక్షుడు చందా రాజు

-ండు పర్యాలు జమ్మికుంట మున్సిపల్ వార్డు కౌన్సిలర్

-ఇంచార్జి వొడితల ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస మరింత బలపడుతుంది.

-కాంగ్రెస్ అంటే పేదల పార్టీ,ఇలాంటి పార్టీలో చేరడం అదృష్టంగా భావిస్తున్న

హుజురాబాద్ జనవరి 20 (తెలంగాణ పత్రిక)





మున్సిపల్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ పెరుగుతుంది. ఓ వైపు అభివృద్ధికి తాము పెద్దపీట వేస్తున్నామని,హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో జమ్మికుంట పట్టణ 30 వార్డు నుండి వంద మంది వరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.ఈ చేరికతో జమ్మికుంటలో కాంగ్రెస్ మరింత బలపడుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని,ఇంచార్జిగా ప్రణవ్ ప్రజల్లో మమేకమవుతూ పార్టీని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారని ఈ సందర్భంగా వారి నాయకత్వంలో పని చేసేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని చందా రాజు అన్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.

# ప్రజల తరపున ప్రశ్నించే వారి పై కాంగ్రెస్ కుట్రలు

-ఎన్ని కేసులు పెట్టిన రేవంత్ రెడ్డి అవినీతిపై హరీష్ రావు ఎప్పుడు ప్రశ్నిస్తూనే ఉంటారు.

-హరీష్ రావు వెంట యావత్ తెలంగాణ సమాజం ఉంది.

-కేటీఆర్ సేన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 20 ( తెలంగాణ పత్రిక )



ప్రజల కోసం జైలుకెళ్లిన వ్యక్తి హరీష్ రావు అని తెలిపారు. మేం కేసీఆర్ సైనికులం.. ఇలాంటి బెదిరింపులకు భయపడమని స్పష్టం చేశారు. హరీష్ రావు వెంట యావత్.తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని ప్రభుత్వాన్నిహెచ్చరించారు. పిట్ట బెదిరింపులకు కేసీఆర్ సైనికులు బీఆర్ ఎస్ పార్టీ నాయకులు భయపడరని కేటీఆర్ సేన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు.పెద్దపల్లి జిల్లా లోని ఓదెల మండలకేంద్రంలోని బీఆరచవతీతీచస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజు జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్రంగా మండిపడ్డారు.హరీష్ రావును లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న రాజకీయ ప్రతీకార చర్యలకు ఘాటైన హెచ్చరిక చేశారు. కాంగ్రెస్ ఉడత ఊపులు, తాటాకు చప్పుళ్లకు హరీష్ రావు భయపడతారని అనుకుంటే అది మీ అజ్ఞానం, భ్రమ మాత్రమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని నిర్బంధాలు చేసినా , అబద్దాల మీద కట్టిన మీ రాజకీయ కోటను రాబోయే ఎన్నికల్లో బిఆర్?ఎస్ పార్టీ నేలమట్టం చేస్తుందన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు చట్టానికి గౌరవం ఇచ్చే నాయకుడని విచారణలకు పిలిస్తే ఒక్కసారైనా కాదు, ఎన్నిసార్లైనా హాజరవుతారన్నారు. కానీ కేసుల పేరుతో, కుట్రలతో ప్రజల దృష్టిని మళ్లించాలనుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి అది సాధ్యం కాదన్నారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ముందుగా ఇచ్చిన హామీలను గుర్తు చేసుకోవాలని హితవు పలికారు.కక్ష రాజకీయాలు కాదు, కేసుల రాజకీయాలు కాదు, ప్రజల సమస్యల పరిష్కారమే పాలన లక్ష్యంగా ఉండాలన్నారు. ఎన్నికల ముందు గొప్పగా చెప్పిన 6 గ్యారంటీలను ఇప్పటికైనా అమలు చేసి ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశారు.హరీష్ రావు వెనుక ఒక్కవ్యక్తి కాదౌ యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోట్లాది గొంతుకలు ఉన్నాయన్నారు.నువ్వెన్ని డైవర్షన్ పాలిటిక్స్ చేసినా.. నీ అవినీతిని బయటపెడుతూనే ఉంటాం, నిన్ను నిలదీస్తూనే ఉంటమని. బిఆర్?ఎస్ పార్టీని, దాని నాయకత్వాన్ని భయపెట్టే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు.బిఆరచవతీతీచస్ పార్టీ జెండా గద్దెలు ముట్టుకుంటే భస్మం అయిపోతారన్నారు. ప్రజాతీర్పే మీ రాజకీయాలకు అసలు రిమాండ్ అని అన్నారు .ఈ కార్యక్రమంలో బీఆరచవతీతీచస్ పార్టీ నాయకులుతదితరులు పాల్గొన్నారు..

# పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

కథలాపూర్ తెలంగాణ పత్రిక జనవరి 20





కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించాలనే సంకల్పంతో కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారు ప్రారంభించిన "మోదీ గిఫ్ట్" కార్యక్రమం కథలాపూర్ మండలంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా చింతకుంట, భూషణ్ రావుపేట, సిరికొండ, కథలాపూర్ గ్రామాలకి చెందిన 10వ తరగతి విద్యార్థులకు ముఖ్య అతిథిగా పాల్గొన్న వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ గారు విద్యార్థులకు స్వయంగా సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వికాస్ గారు మాట్లాడుతూ, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని విద్యార్థులు చదువులో వెనకబడకుండా ముందుకు సాగాలన్నదే కేంద్ర మంత్రి బండి సంజయ్ గారి లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పాఠశాలలకు చేరుకునే సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా అమలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాదు, ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి స్పందించే నాయకత్వం బండి సంజయ్ గారిదని డాక్టర్ వికాస్ గారు పేర్కొన్నారు.విద్యే అభివృద్ధికి మూలమని నమ్మే భారతీయ జనతా పార్టీ కరీంనగర్ నియోజకవర్గాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకొని తమ కుటుంబాలకు, సమాజానికి గర్వకారణంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు మద్యం, మత్తు పదార్థాలకు బానిసవకుండా క్రమశిక్షణతో చదువుకోవడంతో పాటు విద్యతోపాటు నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని సూచించారు. మంచి అలవాట్లు అలవరుచుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకొని తమ కుటుంబాలకు, సమాజానికి గర్వకారణంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కంటే సత్యనారాయణ, బద్రి సత్యం, వినోద్ రెడ్డి, గాంధారి శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు నాగం భూమయ్య, ముదాం రవి, చిత్కూరి మల్లయ్య, న్యానవంది శేఖర్, చేట్పల్లి ప్రసాద్, మల్యాల రమేష్, తిరుపతి, రాజేందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కథలాపూర్ మహేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు శివ, కమలాకర్, యువనాయకులు ప్రతాప్, వెంకటేష్, శ్రీకర్, అనిల్ రెడ్డి, వీరేందర్, సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్,రాజయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు .

# రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పరికరాల పంపిణీ...







-వ్యవసాయం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం...

-ఎమ్మెల్యే బిఎలచవతీతీచర్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 20:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల వ్యవసాయ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ- సబ్సిడీ పై పనిముట్లు పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ రైతులకు పనిముట్లు యంత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎలచవతీతీచర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం రైతన్నలను ప్రోత్సహించాలి వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలి అనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ యాంత్రాలు అందజేస్తుంది అని అన్నారు. అలాగే ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ, 500 రూపాయాలు బోనస్ లాంటి పథకాల ద్వారా రైతులకు అండగా నిలిచింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ మార్కండేయ జయంతి

- ఆత్మకూరులో ఘనంగా నిర్వహణ

ఆత్మకూర్, జనవరి 20 : (తెలంగాణ పత్రిక):

పద్మశాలి కుల ఆరాధ్య దైవమైన శ్రీ మార్కండేయ స్వామి జయంతి వేడుకలు నేడు (21వ తేదీ) ఆత్మకూర్ గ్రామం, మండల కేంద్రంలో మార్కండేయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యులతో పాటు పద్మశాలి బాంధవులందరూ పెద్ద సంఖ్యలో హాజరై జయంతి వేడుకలను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. మేడారం జాతర సమయం కారణంగా ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా ఫోన్ ద్వారా సమాచారం అందించలేకపోయినట్లు తెలిపారు. కావున ఫోన్ రాలేదని ఎవరూ అపోహకు లోనుకాకుండా, ఈ ప్రకటనను అధికారిక ఆహ్వానంగా భావించి కార్యక్రమానికి హాజరుకావాలని కమిటీ కోరింది. శ్రీ మార్కండేయ స్వామి ఆశీస్సులతో సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని కమిటీ నిర్వాహకులు కోరారు.

## నెలాఖరులో కామారెడ్డి జిల్లా విద్యార్థులు శ్రీహరికోట కు

కామారెడ్డి, జనవరి 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రోత్సాహం తో జిల్లాలోని పదవ తరగతి చదువుతున్న 50 మంది బాలికలను అక్టోబర్ నెలలో పరీక్ష నిర్వహించి ఎంపిక చేసి నెల్లూరు జిల్ల శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ రీసెర్చ్ సెంటర్ పర్యటన కొరకు ఈనెల 28 తేదీన పంపించబడుతుంది వీరితోపాటు 30 మంది ఉపాధ్యాయులను విద్యార్థులతో పాటు పర్యటనకు పంపించబడుతుంది. ఇట్టి పర్యటనకు అవకాశం కల్పించిన డైరెక్టర్ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ కి జిల్లా విద్యాశాఖ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులకు కావలసిన రవాణా భోజన వసతులు ఉచితంగా కల్పించబడుతున్నాయి. ఈ నెల 29వ తేదీన వైఎస్సార్వో సంస్థలోని లాంచింగ్ పాడు ఇతర విభాగాలను సందర్శించి తిరిగి 30వ తేదీన కామారెడ్డికి చేరుకోవడం జరుగుతుంది. ఈ పర్యటనకు శ్రియం సిద్ధిరాంరెడ్డి జిల్లా సైన్స్ అధికారి బాధ్యత వహిస్తారు.దీనికి సహకరించిన గౌరవ కలెక్టర్ కి కృతజ్ఞతాభివందనములు.

## ఎన్నికల హామీని నెరవేర్చిన చల్లూరు గ్రామ సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి

-కృతజ్ఞతలు తెలిపిన చల్లూరు గ్రామస్తులు..

వీణవంక ప్రతినిధి, జనవరి 20 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం చల్లూరు గ్రామంలో మంగళవారం గ్రామ ప్రజలను తీవ్ర ఇబ్బందులను గురి చేస్తున్న కోతుల పట్టించి, గ్రామ సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేర్చారు.చల్లూరు గ్రామంలో ఎన్నికలలో ఇచ్చిన హామీని గ్రామ సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి నెరవేర్చడంతో , గ్రామస్తులు ఆనందంతో మాట్లాడుతూ.. గ్రామ సర్పంచ్ ఎన్నికల హామీలను భాగంగా కోతుల బెడదను నివారిస్తానని హామీ ఇచ్చి, అతి తక్కువ సమయంలోనే కోతులను పట్టడం సంతోషంగా ఉందని, రాబోవు కాలంలో ప్రజా సమస్యలను, పేదల సమస్యలను తీరుస్తూ, ప్రజల ఆశీర్వాదంతో, చల్లూరు గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలని ఆకాంక్షిస్తున్నారు. చల్లూరు గ్రామ సర్పంచ్ కు, పాలకవర్గానికి చల్లూరు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఊరడమ్మ పండగకు మొక్కుముడి కట్టిన సర్పంచ్

కామారెడ్డి, జనవరి 20 ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని ముఖ్య కూడలి వద్ద మంగళవారం స్థానిక నూతన సర్పంచ్ ఐరన్ నరసయ్య ఆధ్వర్యంలో ఊరడమ్మ పండగకు మొక్కు ముడి కట్టి మూడు దున్నపోతులను గ్రామంలోవదిలిపెట్టారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని అన్ని కులాల సంఘాల నాయకులు ప్రతినిధులు పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాలిపటం ఏగరవేస్తూ భవనంపై నుండి పడి బాలుడు మృతి

భిక్కనూరు, జనవరి 20 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన అవుసుల ప్రకాష్ టైలర్ పని చేస్తూ,తల్లి గురుకుల పాఠశాలలో కాంట్రాక్టర్ లెక్చరర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు, ప్రస్తుతం వారు సిద్దిపేటలో నివాసం ఉంటున్నారు, వారి చిన్న కుమారుడు అవుసుల కార్తీక్ (12) రెండు అంతస్తుల భవనం పైన సంక్రాంతి పండగ సందర్భంగా గాలిపటం ఎగురవేస్తూ భవనం పై నుండి కిందపడినట్లు చెప్పారు, తీవ్ర గాయాలైన బాలుని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు, మంగళవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు, వారి అంత్యక్రియలు స్వగ్రామం పెద్దమల్లారెడ్డిలో మంగళవారం సాయంత్రం చేయటానికి అన్ని ఏర్పాట్లు చేశారు అని గ్రామస్తులు తెలిపారు.

## అనుమతులు లేకుండా రిసార్ట్ నిర్మాణం

## -ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి





యాచారం జనవరి 20 (తెలంగాణ పత్రిక):-

పల్లెల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి.హెచవతీతీచండీఏ నుంచి గానీ గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణం చేపడుతున్నారు.ఈ క్రమంలో నిర్మాణదారుల నుంచి ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన రుసుము భారీ మొత్తంలో గండి కొడుతున్నారు.ఇలా రంగారెడ్డి జిల్లా,యాచారం మండలంలోని గున్ గల్ గ్రామంలో ఓ రిసార్ట్ ను ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించడం విమర్శలకు తావిస్తోంది.గున్ గల్ గ్రామం అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ గా మారింది.ఎలాంటి అనుమతి లేకుండా పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణం చేపడుతున్న అధికార యంత్రాంగం పట్టనట్లు వ్యవహరిస్తోంది.గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 21 లో దాదాపు 1 ఎకర 8 గుంటల విస్తీర్ణంలో భారీ నిర్మాణం కొనసాగుతోంది.ఇక్కడ అక్రమంగా మినీ రిసార్ట్ కం ఫార్మ్ హౌస్ పేరిట నిర్మాణాలు జరుగుతున్నాయి.ఓ మినీ ఫంక్షన్ హాల్ తో పాటు స్విమ్మింగ్ పూల్ ను కూడా అక్రమ నిర్మాణ దారులకు ఏర్పాటు చేస్తున్నారు.ఈ నిర్మాణానికి హెచవతీతీచండీఏ తో పాటు గ్రామ పంచాయతీ నుంచి కూడా ఎలాంటి అనుమతులు తీసుకోలేదని అధికార యంత్రాంగం చెబుతోంది.ఇప్పటికైనా అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఈ అక్రమ నిర్మాణంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## కథలాపూర్ ఎస్ ఐ గా బాధ్యతలు స్వీకరించిన రవికిరణ్

కథలాపూర్ తెలంగాణ పత్రిక జనవరి 20




కథలాపూర్ పోలీస్ స్టేషన్లో ఎసచవతీతీచగా రవికిరణ్ మంగళవారం బాధ్యతలను స్వీకరించారు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ ఐ నవీన్ కుమార్ బదిలీపై ఇబ్రహీంపట్నం వెళ్లగా జగిత్యాల టౌన్ లో ఎసచవతీతీచగా ఉన్నటువంటి రవి కిరణ్ ఇక్కడకు బదిలీపై వచ్చారు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు స్టేషన్ సిబ్బంది నూతన ఎస్ ఐ కి స్వాగతం పలికారు

## నాణ్యమైన దర్యాప్తుతో బాధితులకు న్యాయం అందించాలి

-నేర నియంత్రణలో నిర్లక్ష్యానికి తావు లేదు
-ప్రతి మారుమూల గ్రామానికి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలి
-మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలి.
-జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు





మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 20 జనవరి

నెలవారీ నేర సమీక్ష సమావేశంలో భాగంగా మంగళవారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారు అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, అండర్ ఇన్వెస్టిగేషన్?లో ఉన్న గ్రేవ్, నాన్-గ్రేవ్, మిస్సింగ్ కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుతో త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని సూచించారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత సంఖ్యలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యాచార, పోక్సో కేసుల్లో దర్యాప్తును మరింత వేగవంతం చేసి, నిర్ణిత గడువులో దోషులను న్యాయస్థానం ముందు హాజరు పరచాలని తెలిపారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించి, ఎఫ్.ఎస్.ఎల్ పెండింగ్ రిపోర్టులను త్వరగా పొంది కేసులను ఫైనల్ చేయాలని సూచించారు. నెంబర్ పెండింగ్ కేసుల్లో సంబంధిత మెజిస్ట్రేట్?లతో చర్చించి సీసీ నంబర్లు పొందాలని ఎస్.హెచ్.ఓలకు ఆదేశించారు. ఆన్?లైన్ బెట్టింగ్ యాప్స్, ఆన్?లైన్ మోసాలపై ప్రజల్లో ముఖ్యంగా విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్?ను మరింత పెంచాలని, ప్రజల్లో భద్రతా భావం కలిగేలా ప్రతి పోలీస్ అధికారి క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. అలాగే రానున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు సమాచారం సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.అదేవిధంగా, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నిర్వహిస్తున్న “అరైవ్ అలైవ్” కార్యక్రమం ప్రతి మారుమూల గ్రామ ప్రజలకు కార్యక్రమ ఉద్దేశ్యం చేరే విధంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజలను రోడ్డు భద్రతపై చైతన్యవంతులను చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి జిల్లా ఎస్పీ గారు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్రబోస్, సీఐలు జానా రెడ్డి, రేణుక రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రంగా కృష్ణ, సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, జిల్లా ఎస్?ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై నిర్వహించిన సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు
-కేజీ వీల్స్ వాహనాలు రోడ్లపైకి వస్తే సీజ్
-ప్రయాణికులకు వీధి కుక్కల బెడద లేకుండా చర్యలు

పెద్దపల్లి ప్రతినిధి జనవరి 20 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ తో కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించి అక్కడ ప్రమాదాల నియంత్రణ కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు పై వాహనాల వేగాన్ని తగ్గించేందుకు అవసరమైన మేర స్ప్రింక్లర్స్ , స్పీడ్ బ్రేకర్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. రోడ్డు పై పశువులు విడిచిపెట్టే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ 10 వేల రూపాయల జరిమానా విధించాలని, పశువులను గోశాలలకు తరలించాలన్నారు. జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రధాన రోడ్లపై మధ్యలో ఆర్టీసీ బస్సులు ఆపకుండా సంబంధిత బస్ స్టాప్ ల వద్ద మాత్రమే ఆపేలా చూడాలన్నారు. హెచ్.కే.ఆర్ సిబ్బంది మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ పెద్దపల్లి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన మేర రోడ్డు విస్తరణ కు చర్యలు తీసుకోవాలన్నారు. డివైడర్ లను పరిశీలించి అక్కడ ప్రమాదాల జర్గకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రోడ్ల పై కేజీ వీల్స్ తో ప్రయాణించే ట్రాక్టర్లు, ఇతర వాహనాల పై ట్రాఫిక్ పోలీస్ అధికారులు అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ భారీ జరిమానాలు విధించాలని, జరిమానా విధించిన తర్వాత కూడా కేజీ వీల్స్ వాడుతున్న వాహనాలను సీజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కేజీ వీల్స్ వాడుతున్న వాహనాలకు జారీ చేసిన జరిమానాలను పూర్తి స్థాయిలో వసూలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. గత సంవత్సరం జరిగిన ప్రమాదాల పై రిపోర్ట్ ఆధారంగా పట్టణ



ప్రాంతాలలో రోడ్డు స్ట్రిప్స్ , రేడియం స్టిక్కరింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. టౌన్ లో ట్రాఫిక్ నియంత్రణ కోసం యూ టర్న్ ల పై సమీక్షించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. హిట్ అండ్ కేసుల బాధితులకు నష్టపరిహారం అందించేందుకు ప్రతిపాదనలు త్వరగా పంపాలని కలెక్టర్ పోలీస్ అధికారులకు సూచించారు. రహదారి పక్కన ఉన్న పిచ్చి మొక్కల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లారీలు, ట్రాక్టర్ లు, భారీ వాహనాలు, కార్లకు ముందు వెనుక తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.హెల్మెట్ ధరించకపోవడం, ట్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.రోడ్డుపై ప్రమాదాలు సంభవించినప్పుడు 108 వాహనాలు త్వరగా వచ్చే విధంగా అవసరమైన మ్యాపింగ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల అంబులెన్స్ గత 6 నెలల కాలంలో ఎన్ని ప్రమాదాల కేసులు అటెండ్ అయ్యారు, ఏ ఆసుపత్రికి తరలించారు వంటి అంశాల పై రిపోర్ట్ అందించాలని ట్రాఫిక్ నిబంధనలో ఉల్లంఘన కేసుల నమోదు పెరగాలని, జరిమానాలు విధించడంతోపాటు వాటిని కలక్ట్ చేయడంపై కూడా శ్రద్ధ పెట్టాలని అన్నారు. డ్రంక్ ఒ డ్రైవ్ చెకింగ్ పెంచాలని అన్నారు. రోడ్డుకు సమీపంలో ఉన్న వైన్ షాప్ తరలింపు అవకాశాలు పరిశీలించాలని జిల్లాలో ఎక్కడ కూడా వీధి కుక్కల బెడద ప్రయాణికులకు ఇబ్బందులు కల్గించవద్దని, పట్టణాలలో మాత్రమే కాకుండా గ్రామాలలో కూడా వీధి కుక్కల సమస్య పరిష్కారం పై దృష్టి సారించాలనిరోడ్డుపై ప్రమాదం జరిగినప్పుడు ఆయుష్మాన్, ఆరోగ్యశ్రీ పథకాలు అమలయ్యే ఆసుపత్రిలో వైద్య ఖర్చుల నిమిత్తం లక్షా 50 వేల వరకు నేరుగా చెల్లించవచ్చని, ఎవరు కూడా ఆసుపత్రిలో వైద్యం నిరాకరించడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా రవాణా అధికారి రంగారావు, ఈఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, రమేష్, మనోహర్ ట్రాఫిక్ సిఐ, ఎసచవతీతీచ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత







-జిల్లాలో.మహిళా పెట్రోల్ బంక్ కోసం స్థల సేకరణ జరుగుతుంది
-రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకు లింకేజీ ద్వారా 23 వేల కోట్ల రుణాలు ఇచ్చాం
-నర్సాపూర్ మున్సిపాలిటీకి 157 మహిళా సంఘాలకు ,66,93,541 రూపాయల వడ్డీలేని రుణాల వడ్డీ డబ్బులు పంపిణీ
-ఇందిరమ్మ చీరలతో మహిళలకు మరింత గౌరవం
-మెదక్ జిల్లా వ్యాప్తంగా 3,09,46,721 వడ్డీ లేని రుణాలకు వడ్డీ పంపిణీ చేయడం జరిగిందన్నారు.
-కార్మిక ,గనుల శాఖ,జిల్లా ఇంచార్జి మంత్రి, వివేక్ వెంకటస్వామి

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 20 జనవరి

ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగామెప్మా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని స్థానిక రైతు వేదికలో లో ఏర్పాటు చేసారు ఈ కార్యక్రమానికి జిల్లా మంత్రి వివేక్ వెంకటస్వామి, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి కలెక్టర్ రాహుల్ రాజ్ లు ముఖ్య అతిధులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..కోటి మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రభుత్వం వివిధ అభివృద్ధి పథకాలను అమలు చేస్తు ఆర్థిక భద్రత కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో భాగం గా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల 157 సంఘాలకు గాను 66,93,541 వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుదన్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 3,09,46,721 వడ్డీ లేని రుణాలకు వడ్డీ పంపిణీ చేయడం జరిగిందన్నారు.జిల్లాలో మహిళా పెట్రోల్ బంక్ కోసం స్థల సేకరణ జరుగుతుందనీ, రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకు లింకేజీ ద్వారా 23 వేల కోట్ల రుణాలు ఇచ్చాం అన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీకి 66,93,541 రూపాయల వడ్డీలేని రుణాల వడ్డీ డబ్బులు పంపిణీ చేశారు. ఇందిరమ్మ చీరలతో మహిళలకు మరింత గౌరవం కల్పిస్తూ,మాజీ ప్రధాని ఇందిరాగాంధీ మహిళా శక్తి ,మహిళలకు దారి చూపిన దిశాలి అని కొనియాడారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు వడ్డీలేని రుణాలు, బ్యాంకు అనుసంధానం, స్వయం ఉపాధి యూనిట్లు, ఇన్సూరెన్స్, ఉచిత బస్ ప్రయాణం, వనిత టీ స్టాల్, సోలార్ ప్లాంట్ , పెట్రోల్ బంక్ ఏర్పాటుకి సహకారం అందిస్తుందన్నారు.నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డిమాట్లాడుతూ. .మహిళలకు 20 లక్షలవరకు వడ్డీ లేని రుణాలు అందించాలన్నారు. ఇందిరమ్మ చీరలు ప్రతి ఒక మహిళకు అందించాలన్నారు. స్వయం సహాయక మహిళా భవనం కోసం,వివిధ కమ్యూనిటీ హాల్ కోసం, మైనార్టీ శ్మశానవాటిక నిర్మాణశీ కోసం ,ఆడిటోరియం నిర్మాంకోసం, ఇండోర్ స్టేడియం నిర్మాణం కోసం రెండు కోట్ల డెబ్బై లక్షల రూపాయలు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం స్థలం అప్పగిస్తే నిర్మాణాలు చేయొచ్చని తెలిపారు.శాసనసభ్యుల కోటలో ఇంకా రావాల్సిన 1400 ఇందిరమ్మ ఇండ్లు పెండింగ్లో ఉన్నాయని వాటిని కేటాయించాలని విన్నవించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు,ఆర్డీ ఓ మహిపాల్ రెడ్డి ,గ్రంధాలయాల చైర్మన్ సుహాసిని రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రామ్ చరణ్ రెడ్డి , మెప్మ పీడి హనుమంత్ రెడ్డి ,పట్టణ స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

## ఆయిల్పామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 20, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా రైతుల కోసం అప్పారావుపేట ఆయిల్?పామ్ ఫ్యాక్టరీ, తోటల సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఫ్యాక్టరీని సందర్శించి, ఆయిల్?పామ్ ప్రాసెసింగ్ విధానం, నాణ్యత ప్రమాణాలు, చెల్లింపుల విధానం వంటి అంశాలపై అవగాహన పొందారు.తర్వాత, రైతు ఏలేటి కిషోర్, ఆయిల్?పామ్ తోటలో అంతర పంటలుగా కోకోవ, వక్క, సరిహద్దుల్లో కొబ్బరి, దాల్చిన చెక్క సాగు చేస్తున్న విధానాన్ని చూపించారు. మల్చ్ క్రాపింగ్, ద్వారా అదనపు ఆదాయం పొందే మార్గాలను రైతులకు వివరించారు. ఈ సందర్శన రైతుల్లో ఆయిల్?పామ్, సాగుపై నమ్మకాన్ని పెంచింది. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ గోవర్ధన్, ప్రియునిక్ ఇండియా అసిస్టెంట్ మేనేజర్ ప్రేమ్ సాయి రెడ్డి, క్లస్టర్ ఆఫీసర్ శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 20, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వర్ధవెల్లి గ్రామ పి.డబ్ల్యూ.డి రోడ్డు నుండి రామన్నపేట వయా రాజన్నపేట, రెడ్డిపురం, దుబ్బపల్లె వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ రాజ్ శాఖ సిఆరెచవతీతీచర్ నిధుల నుండి మూడు కోట్ల రూపాయల నిధులతో నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభివృద్ధిని మాటలతో కాకుండా ఆచరణలో చూపించే నాయకుడని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఆయన నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని ప్రజలు చెబుతున్నారు. కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు